# జనం రిపోర్టర్
తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 113 ఎడిటర్ : మార్పు సాయి కుమార్ పేజిలు : 8, వెల రూ. 5, గురువారం - 01 - ఆగస్టు - 2024

Publisher from Srikakulam: circulated at vijayanagaram Visakhapatnam East Godavari West Godavari Krishna gunturu Prakasam Kurnool Nellore Chittoor Kadapa ananthapuram Hyderabad



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు


సంప్రదించండి: 9398 15 6948




### కొడితే ఇలాంటి జాబ్ కొట్టాలి..
## బీటెక్ పాసైతే చాలు..
### ఏడాదికి రూ. 5 లక్షల జీతం

విజయవాడ :బీటెక్ గ్రాడ్యుయేట్స్ అంతా ఐటీ సెక్టార్‌లో సెట్ అయ్యేందుకు ఇంట్రెస్ట్ చూపిస్తుంటారు. సాఫ్ట్ వేర్ జాబ్ చేయాలని కలలుకంటుంటారు. లక్షల ప్యాకేజీలతో కూడిన సాఫ్ట్ వేర్ జాబ్స్ ను సాధించేందుకు తెగ ప్రయత్నిస్తుంటారు.

2లో



## రైతుల పాసు పుస్తకాలపై రాజముద్ర

అమరావతి : రైతులకు ఇచ్చే పట్టాదారు పాసు పుస్తకాలపై రాజముద్ర మాత్రమే ఉండాలని, గత ప్రభుత్వంలో మాదిరిగా వ్యక్తులు ఫొటోలు, పార్టీ రంగులు ఉండకూడదని సీఎం చంద్రబాబు సూచించారు.రెవెన్యూ శాఖ పనితీరుపై ఆయన సోమవారం మధ్యాహ్నం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సిసోడియా, సీసీఎల్ఏ జయలక్ష్మి తదితరులు హాజరయ్యారు. రెవెన్యూ శాఖలో ప్రస్తుత పరిస్థితులపై సీఎం చర్చించారు. గత ఐదేళ్ల పాలనలో తీసుకు వచ్చిన చట్టాలు,

# వైసీపీ మూర్ఖత్వాన్ని మ్యూజియంలో పెట్టాలి

### చంద్రబాబు ఏజెంట్ : ఎక్స్ లో
### షర్మిల వర్సెస్ వైసీపీ



విజయవాడ : ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, వైసీపీ మధ్య ట్వీట్ల వార్ కొనసాగుతోంది. అసెంబ్లీకి వెళ్లనప్పుడు వైఎస్ జగన్ కు ఎమ్మెల్యే పదవి ఎందుకని షర్మిల ప్రశ్నించారు. షర్మిల చంద్రబాబు ఏజెంట్ అంటూ వైసీపీ కౌంటర్ ఇచ్చింది. దీనిపై మళ్లీ స్పందించిన షర్మిల ట్విట్టర్ వేదికగా వైసీపీ ఫైర్ అయ్యారు.మాజీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని అసెంబ్లీకి వచ్చి చంద్రబాబును నిలదీయండి అంటే మీకు నేను చంద్రబాబుకు కొమ్ము కాసినట్లు ఉందా? అని షర్మిల ప్రశ్నించారు. అయితే మీ మూర్కత్వాన్ని మిమ్మల్ని మిగతా..2లో

# ఆంధ్రకు 20వేల కోట్లు!...

- కేంద్ర పద్దులో ఏపీకి వచ్చేది 20 వేల కోట్లు!
- మెజార్టీ వాటా దక్కించుకోనున్న ఏపీ, బిహార్
- బిహార్‌కు 5-10 వేల కోట్లు..
- ఏపీ, బిహార్ కు ప్రత్యేక కేటాయింపులు
- రాజకీయ బడ్జెట్ అని విమర్శలు



అమరావతి : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో ఏపీ, బిహార్ కు కాస్త కేటాయింపులు ఎక్కువగానే చేశారు. బడ్జెట్ ప్రసంగంలో చెప్పిన హామీలకు వాస్తవ రూపంలో ఎంత వస్తుందనే లెక్కలు బయటకు వస్తున్నాయి. కేంద్ర ఆర్థికశాఖ వర్గాలు చెప్పిన అంచనాల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌కు 15వేల కోట్ల నుంచి 20వేల కోట్ల వరకూ వచ్చే అవకాశం ఉంది. బిహార్‌కు 5 నుంచి 10వేల కోట్ల సాయం అందనుంది. ఈ రెండు రాష్ట్రాలకు ఇచ్చిన ప్రత్యేక కేటాయింపుల వల్ల ఈసారి కేంద్ర ఖజానాపై 25వేల నుంచి 30వేల కోట్ల రూపాయల భారం పడనుందని ఆర్థిక శాఖ చెబుతోంది. 'రాష్ట్రాల అభ్యర్థనలపై అందించే ప్రత్యేక సాయం' పద్దు కింద ఏపీ, బిహార్‌కు సాయం అందించే అవకాశం ఉంది. ఈ పద్దుకు ఈసారి బడ్జెట్‌లో 20 వేల కోట్లు కేటాయించారు. ఎన్నికలకు ముందు ప్రవేశ పెట్టిన మధ్యంతర బడ్జెట్‌లో ఈ హెడ్ కింద కేటాయింపులు 4వేల కోట్లు మాత్రమే. ఏవైనా రాష్ట్రాలు ప్రత్యేక అవసరాలు ఉంటే వారి కోరిక మేరకు ఈ పద్దు నుంచి కేటాయింపులు చేస్తుంది కేంద్రం. ఎన్నికల తర్వాత ఈ పద్దుకు కేటాయింపులు ఏకంగా 5 రెట్లు పెరగడం చూస్తుంటే.. ఈ ఖాతా ద్వారానే ఈ రెండు రాష్ట్రాలకూ సాయం అందించన్నారని అర్థం అవుతోంది. 2023-24 బడ్జెట్ లో రాష్ట్రాలకు సాయం కింద పద్దులో రూ.2,271 కోట్లు ప్రతిపాదించగా.. చివరికి రూ.13,000 కోట్లు సాయం అందించింది కేంద్రం. మిగతా..2లో

> కేంద్రం ఆంధ్రప్రదేశ్, బిహార్ రాష్ట్రాలకు ఇవ్వనున్న ప్రత్యేక ప్యాకేజీతో ప్రభుత్వంపై ఎంతమేర బారం పడనుందంటే రూ.20000 కోట్ల నుంచి రూ.30000 కోట్లు అని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.ఎన్నికల తర్వాత ఈ పద్దుకు కేటాయింపులు ఏకంగా 5 రెట్లు పెరగడం చూస్తుంటే.. ఈ ఖాతా ద్వారానే ఈ రెండు రాష్ట్రాలకూ సాయం అందించన్నారని అర్థం అవుతోంది.

## ఏపీలో మరో మూడు నెలలు ఆ బ్రాండ్‌లే అమ్మకం


### కొత్త మద్యం పాలసీ వచ్చేది అప్పుడే




అమరావతి : ఆంధ్రప్రదేశ్ కొత్త మద్యం పాలసీ అమల్లోకి రావడానికి మరికొన్ని నెలలు సమయం పట్టనుంది. ప్రస్తుత మద్యం పాలసీ గడువు 2024 అక్టోబర్ వరకు ఉండటంతో న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా అప్పటి వరకు పాత విధానాన్నే కొనసాగించాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది.ఆంధ్రప్రదేశ్‌లో గత ఐదేళ్లుగా మద్యం వ్యాపారాన్ని నేరుగా ప్రభుత్వమే నిర్వహిస్తోంది. వైసీపీ హయంలో మద్యం విక్రయాల్లో మిగతా..2లో

## పేదలకు ఇళ్ల స్థలాలపై చంద్రబాబు కీలక నిర్ణయం

### గుడ్ న్యూస్! ఎంత స్థలం ఇవ్వాలో...



అమరావతి : ఏపీలో పేదలు, అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు ఇచ్చే విషయంలో సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. కొత్త లబ్ధిదారులకు గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు స్థలం కేటాయించాలని నిర్ణయించారు. ఈ విషయాన్ని గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. గృహ నిర్మాణ శాఖపై సోమవారం నాడు సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఆ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి కూడా పాల్గొన్నారు.గత ప్రభుత్వం ఇళ్ల పట్టాల కోసం భూసేకరణ జరిపి లే అవుట్లు వేయని స్థలాల్లోనూ మిగతా..2లో

# సమస్యలు వింటూ... పరిష్కారం దిశగా...


### బాధితుల నుంచి స్వయంగా వినతులు
### స్వీకరించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



మంగళగిరి : సమస్యలు తెలుసుకునేందుకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరోసారి ప్రజల మధ్యకు వచ్చారు. సమస్యలు చెప్పుకొనేందుకు మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయానికి వచ్చిన బాధితులను స్వయంగా కలిసి వారి బాధలు విన్నారు. సోమవారం సాయంత్రం కేంద్ర కార్యాలయం ముందు వినతి పత్రాలు ఇచ్చేందుకు పెద్ద సంఖ్యలో వచ్చారు. వైసీపీ నాయకుల కబ్జాలు, గత ప్రభుత్వంలో అన్యాయానికి గురైన ఒప్పంద ఉద్యోగులు, వివిధ వర్గాల ప్రజలు తమకు న్యాయం చేయాలంటూ మిగతా..2లో

### సాధ్యమయ్యేనా..
# సామీ..?

### ఎప్పుడూ లేనంత ఆందోళన ఉందా?
### నాలుగోసారి ముఖ్యమంత్రి చంద్రబాబు...



విజయవాడ : నాలుగోసారి ముఖ్యమంత్రి అయిన నారా చంద్రబాబుకు ఈసారి పరిపాలన అంత సులువుగా సాధ్యమయ్యేటట్లు కనిపించడం లేదు. విభజన ఆంధ్రప్రదేశ్ ను ఈ దఫా గట్టును పడేయటం చంద్రబాబుకు కత్తిమీద సామే అవతున్నట్లు కనపడుతుంది. ఆయన నోటి నుంచి వెలువడే మాటలను బట్టి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడం అంత సులువైన పని కాదు. సూపర్ సిక్స్ ను అమలు చేయాలంటే సాధ్యమయ్యే పని కాదని ఆయన ఏపీ అప్పుల చరిత్రను చూసిన తర్వాత నిజం తెలిసి ఉండవచ్చు. కానీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పర్చకపోతే రాజకీయంగా ఇబ్బందులు తప్పవు. అందుకే ఆయన తన అనుభవాన్నంతా ఉపయోగించి దీని నుంచి బయట పడేస్తారని సహచర మంత్రులతో పాటు పార్టీ ఎమ్మెల్యేలు కోరుకుంటున్నారు.సూపర్ సిక్స్ తో పాటు ఎన్నికల్లో వివిధ రకాలుగా ఇచ్చిన హామీలను అమలు చేయాలంటే ఏడాదికి లక్షన్నర కోట్ల రూపాయలు కావాల్సి ఉంటుంది. ఇంత పెద్ద మొత్తంలో ఇప్పటికిప్పుడు మిగతా..2లో

# జగన్‌పై దాడి కేసును త్వరగా విచారించి న్యాయం చేయాలి



### ప్రభుత్వానికి నాగబాబు షాకింగ్ రిక్వెస్ట్

మంగళగిరి :వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్‌పై దాడి కేసును త్వరగా విచారించి న్యాయం చేయాలని కోరారు. దాడి జరిగి ఐదేళ్లు గడుస్తున్నా.. ఆయనకు ఇంతవరకు న్యాయం జరుగలేదని జనసేన నేత నాగబాబు అన్నారు. ఏపీలోని కూటమి ప్రభుత్వం ఎదుట జనసేన నేత నాగబాబు ఆసక్తికర డిమాండ్ పెట్టారు. ఈ మేరకు సోషల్ మీడియా(ఎక్స్) వేదికగా పోస్టు పెట్టారు.దాడి చేసిన నిందితుడికి సరైన శిక్ష విధించాలని కోరారు. కాగా, వైఎస్ జగన్‌పై 2019 ఎన్నికలకు ముందు విశాఖపట్నం ఎయిర్‌పోర్టులో జరిగిన దాడి ఘటనను ప్రస్తావించారు.' మిగతా..2లో

# ఆగస్ట్ పదిహేను పండుగ

### ఇంచార్జి మంత్రులు వస్తున్నారా ?

### ఆగస్టు 15 వేల జిల్లా ఇంచార్జి మంత్రులే జెండా వందనం


### కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత జిల్లా అభివృద్ధి మండలి సమావేశాలు ఇంకా ఎక్కడా జరగలేదు

### జిల్లా ఇంచార్జి మంత్రులు అత్యంత ముఖ్య పాత్ర పోషిస్తారు

### మొత్తం పరిస్థితులను ఒక కొలిక్కి తేవాలన్నా కూడా అనుభవం అవసరం




2లో



అమరావతి : తొందరలో ఆగస్ట్ పదిహేను పండుగ జరగనుంది. ఈ నేపధ్యంలో టీడీపీ కూటమి ప్రభుత్వం ఇంచార్జి మంత్రు లను వివిధ జిల్లాలకు నియమిస్తుందా అంటే చేయవచ్చు అని అంటున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత జిల్లా అభివృద్ధి మండలి సమావేశాలు ఇంకా ఎక్కడా జరగలేదు.

## కొడితే ఇలాంటి జాబ్ కొట్టాలి.. బీటెక్ పాసైతే చాలు..

మొదటి పేజి తరువాయి

అయితే ప్రస్తుతం ఐటీ రంగంలో లేఆఫ్స్ కొనసాగుతుండడంతో ఐటీ జాబ్స్ సాధించడం గగనమైపోయింది. ఐటీ సంస్థలు ఉన్నపలంగా ఉద్యోగాలు తీసేస్తున్నాయి. ఇలాంటి తరుణంలో బీటెక్ ఉత్తీర్ణులైన వారికి కేంద్ర ప్రభుత్వ సంస్థ గుడ్ న్యూస్ అందించింది. సెంటర్ ఫర్ డెవలప్ మెంట్ అడ్వాన్స్ కంప్యూటింగ్ సంస్థ పలు ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ను రిలీజ్ చేసింది.సీడాక్ దేశవ్యాప్తంగా ఉన్న సెంటర్లలో ప్రాజెక్ట్ స్టాఫ్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ రిలీజ్ చేసింది. ఈ రిక్రూట్ మెంట్ ద్వారా మొత్తం 857 పోస్టులను భర్తీ చేయనున్నది. ఒప్పంద ప్రాతిపదికన ఈ ఉద్యోగాలను భర్తీ చేయనున్నారు. బీఈ/బీటెక్ (లేదా) ఎంఈ/ఎంటెక్ (లేదా) పీజీ డిగ్రీ (సైన్స్/కంప్యూటర్ అప్లికేసన్). సీనియర్ ప్రాజెక్ట్ ఇంజినీర్ పోస్టులకు పీహెచ్‌డీ డిగ్రీ ఉండాలి. అర్హత, ఆసక్తి ఉన్నవారు ఆగస్ట్ 16 వరకు అప్లై చేసుకోవచ్చు. పూర్తి సమాచారం కోసం ఈ లింక్ పై క్లిక్ చేయండి.

ముఖ్యమైన సమాచారం:ప్రాజెక్ట్ స్టాఫ్ పోస్టులు: 857,సెంటర్ల వారీగా ఖాళీలు: సీడాక్-హైదరాబాద్ : 56 పోస్టులు,సీడ్యాక్-బెంగళూరు : 83,పోస్టులు,సీడ్యాక్-ఢిల్లీ : 24 పోస్టులు,సీడ్యాక్-చెన్నై : 135 పోస్టులు,సీడ్యాక్-ముంబయి : 18 పోస్టులు,సీడ్యాక్-మొహాలి : 11 పోస్టులు

సీడ్యాక్-నోయిడా : 170 పోస్టులు,సీడ్యాక్-పుణే : 230 పోస్టులు,సీడ్యాక్-పాట్నా: 19 పోస్టులు,సీడ్యాక్-తిరువనంతపురం : 91 పోస్టులు,సీడ్యాక్-సిల్చార్ : 20 పోస్టులు,అర్హతలు:బీఈ/బీటెక్ (లేదా) ఎంఈ/ఎంటెక్ (లేదా) పీజీ డిగ్రీ (సైన్స్/కంప్యూటర్ అప్లికేసన్). సీనియర్ ప్రాజెక్ట్ ఇంజినీర్ పోస్టులకు పీహెచ్‌డీ డిగ్రీ ఉండాలి. దీంతోపాటు సంబంధిత రంగంలో పని అనుభవం ఉండాలి.

వయోపరిమితి:30 - 40 సంవత్సరాల మధ్య ఉండాలి.దరఖాస్తు విధానం:ఆన్‌లైన్ ఎంపిక విధానం:విద్యార్హతలు, అనుభవం ఆధారంగా ఎంపిక చేస్తారు.దరఖాస్తు ప్రారంభ తేదీ:20-07-2024,దరఖాస్తుకు చివరితేది:16-08-2024.

## రైతుల పాసు పుస్తకాలపై రాజముద్ర

మొదటి పేజి తరువాయి

అవి దుర్వినియోగం అయిన తీరుపై, తీసుకోవలసిన చర్యలపై పలు అంశాలు చర్చకు వచ్చాయి. మదనపల్లి వంటి ఘటనలు పునరావృతం కాకుండా తీసుకోవలసిన చర్యలను వివరించారు. పట్టాదారు పాసు పుస్తకాల అంశం ఈ సందర్భంగా చర్చకు వచ్చింది. అధికారులు తాము సూచించిన పట్టాదారు పుస్తకాల నమూనాను సీఎం దృష్టికి తీసుకువెళ్లారు. దానిపై సీఎం కొన్ని సూచనలు చేసినట్లు సమాచారం. పాసు పుస్తకం చూడగానే రైతుల్లో భరోసా కలగాలని సీఎం ఈ సందర్భంగా అన్నారు. భూ ఆక్రమణలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉండాలి అన్నారు.వచ్చే నెల ఐదో తేదీన సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు. ఉదయం 11 గంటకు జరిగే ఈ సమావేశానికి మంత్రులు, అధికారులు హాజరుకానున్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత భారీగా ఐఏఎస్, ఐపీఎస్‌లను బదిలీ చేసింది. బదిలీల తర్వాత జరిగే ఈ తొలి సమావేశంలో అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేయనున్నారు.

## ఏపీలో మరో మూడు నెలలు ఆ బ్రాండ్‌లే అమ్మకం

మొదటి పేజి తరువాయి

వైసీపీ హయంలో మద్యం విక్రయాల్లో అక్రమాలు జరిగాయని టీడీపీ ఆరోపిస్తోంది. మద్యం పాలసీలో అక్రమాల మాటటుంచితే గత ఐదేళ్లలో ప్రభుత్వం అమ్మిన బ్రాండ్లను మాత్రమే జనం కొనాల్సి వచ్చేది. ఊరుపేరు లేని బ్రాండ్లతో పాటు దేశంలో ఎక్కడా లేని మద్యం బ్రాండ్లు ఏపీలో మాత్రమే విక్రయించేవారు.నాసిరకం మద్యం, డిస్టిలరీల్లో తయారై నేరుగా దుకాణాలకు చేరిపోయే మద్యంపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చినా వైసీపీ ప్రభుత్వం వాటిని ఖాతరు చేయలేదు. సంపూర్ణ మద్య నిషేధం అంటూ అధికారంలోకి వచ్చిన ఆ పార్టీ ఐదేళ్లలో మద్యంపై వచ్చే ఆదాయాన్ని రెట్టింపు చేసింది. మద్యం ధరల్ని గణనీయంగా పెంచేసి విక్రయాలు జరిపారు. 2019మే నాటి ఉన్న ధరలతో పోలిస్తే 2024నాటికి అవి దాదాపు రెట్టింపు అయ్యాయి.తాము అధికారంలోకి వస్తే నాణ్యమైన మద్యం అందిస్తామని, ధరలు కూడా తగ్గిస్తామని, టీడీపీ, జనసేనలు ఎన్నికల ప్రచారంలో ప్రకటించాయి. ఏపీ మద్యం విక్రయాలపై విచారణ జరిపిస్తామని బీజేపీ ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఎన్డీఏ కూటమివ అధికారంలోకి వచ్చిన వెంటనే మద్యం ధరలు తగ్గుతాయని, అన్ని పాపులర్ బ్రాండ్లు అందుబాటులోకి వస్తాయని జనం భావించారు. ఎన్నికల సమయంలో వైసీపీ "జే " బ్రాండ్లను తొలగిస్తామని విస్తృతంగా ప్రచారం చేశారు.ప్రస్తుత మద్యం పాలసీ గడువు అక్టోబర్ వరకు ఉండటంతో ఇదే పాలసీ మరో మూడు నెలలు కొనసాగే అవకాశం ఉంది. ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన లిక్కర్ పాలసీని కొనసాగిస్తున్నారు. దీంతో గత ఐదేళ్లలో విక్రయాలు జరిపిన మద్యం బ్రాండ్లే ఇంకా ప్రభుత్వ మద్యం దుకాణాల్లో అమ్మకాలు చేస్తున్నారు. కొత్త మద్యం పాలసీ రూపకల్పనలో ఎక్సైజ్ శాఖ తలమునకలై ఉన్నట్టు తెలుస్తోంది.

## పేదలకు ఇళ్ల స్థలాలపై చంద్రబాబు కీలక నిర్ణయం

మొదటి పేజి తరువాయి

పేదలకు 3 సెంట్ల ఇళ్ల స్థలం ఇవ్వాలని చంద్రబాబు నిర్ణయించారు. దీంతో చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తున్నట్లు అయింది. ఇంకా శాఖ అధికారులకు చంద్రబాబు కీలక ఆదేశాలు, సూచనలు ఇచ్చారు. వచ్చే 100 రోజుల్లో 1.25 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తామని అన్నారు. వచ్చే ఏడాదిలో 8.25 లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్టాలని నిర్దేశించారు.వైసీపీ సర్కారు తాము నిర్మించిన ఎన్టీఆర్ ఇళ్ల లబ్ధిదారులను పక్కన పెట్టేసిందని చెప్పారు. ఇళ్లు పూర్తయినా పేమెంట్లు చెల్లించని బాధిత లబ్ధిదారులకు వెంటనే చెల్లింపులు చేయాలని చంద్రబాబు ఆదేశించినట్లుగా మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు. మధ్య తరగతి ప్రజలకు ఎంఐజీ లేఅవుట్లను ఏర్పాటు చేస్తామని నిర్ణయించినట్లు తెలిపారు.


## సాధ్యమయ్యేనా..సామీ..?

మొదటి పేజి తరువాయి

ఆదాయం రూపంలో వచ్చే అవకాశం కనిపించడం లేదు. మరో వైపు కేంద్ర ప్రభుత్వం చంద్రబాబు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. కానీ అక్కడ ఉన్నది మోదీ. అంత తేలిగ్గా మింగుడు పడదు. అర్థం కాదు. ఆ విషయం చంద్రబాబుకు కూడా తెలుసు. అలాగని కేంద్రంతో కయ్యానికి కూడా ఆయన సిద్ధంగా లేరు. ఎందుకంటే ఇప్పటికి గెలిచిన 1999, 2014, 2024 ఎన్నికల్లో బీజేపీతో పొత్తుతోనే గెలుపు సాధ్యమయిందని ఆయన మరవరు. మరవకపోవచ్చు. ఇప్పటికిప్పుడు బీజేపీపై కాలు దువ్వి సాధించిందేమీ లేదన్నది కూడా ఆయనకు తెలియంది కాదు. అందుకే ఆచి తూచి అడుగులు వేయడమే మంచిదన్న భావనలో ఉన్నారు. కేంద్రాన్ని నొప్పించకుండా ఒప్పించడమే చంద్రబాబు ముందున్న లక్ష్యం. చంద్రబాబుకు ప్రధానంగా ఈసారి రాజధాని అమారావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడం ప్రథమ కర్తవ్యం. ఆ రెండు పూర్తయితే చరిత్రలో చంద్రబాబు పేరు చిరస్థాయిలో మిగిలిపోతుంది. అందుకే ఆయన ఫోకస్ అంతా ఆ రెండింటిపైనా ఉంటుంది. అందులో ఎవరూ తప్పుపట్టడానికి కూడా లేదు. ఎందుకంటే నాలుగోసారి ముఖ్యమంత్రి అయిన ఆయన మదిలో కీర్తి కాంక్ష కాస్తంత ఎక్కువగానే ఉంటుంది. ఇప్పటికీ సైబరాబాద్ నిర్మాణం గురించి తాను చెప్పుకోగలుగుతున్నారంటే అది నాటి తన ముందు చూపు అని జనం కూడా గుర్తించగలుతున్నారు. అయితే ఈ రెండు ప్రాజెక్టులు పూర్తి కావాలంటే అంత ఈజీ కాదు. ఎందుకంటే వేల కోట్ల రూపాయలు అవసరమవతాయి. దానికి సంబంధించి ఆయన ఆందోళనలో అర్థముంది. సంక్షేమ పథకాలను అమలు చేయడంతో పాటు ఐదేళ్లు పార్టీ క్యాడర్ పడిన ఆర్థిక కష్టాల నుంచి బయటపడేయాల్సిన బాధ్యత కూడా ఆయనపై ఉంది. ఎందుకంటే మొన్నటి ఎన్నికల్లో తెగించి పోరాడిన కార్యకర్తలను ఈసారి పక్కన పెట్టకూడదన్నది ఆయన నిర్ణయం. అందుకే కార్యకర్తలు, నేతల అవసరాల కోసం ఆయన ప్రత్యేకంగా దృష్టి పెట్టాలి. ఇక నియోజకవర్గాల్లో గత ఐదేళ్లుగా అభివృద్ధి లేక సమస్యలు తిష్టవేశాయి. వాటిని కూడా పరిష్కరించాల్సిన బాధ్యత ఉంది. అందులోనూ ఈసారి కూటమి తరుపు 164 మంది ఎమ్మెల్యేలు విజయం సాధించి వచ్చారు. వీరిందరు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో ప్రధాన సమస్యల్లో కొన్నింటినైనా పరిష్కరించగలిగితేనే గత పాలనకు, తన పాలనకు మధ్య తేడా చూపించగలుగుతారు. కానీ ఇప్పుడున్న ఏపీ ఆర్థిక పరిస్థితిని చూసిన వారికి ఎవరికైనా ఇది సాధ్యమేనా? అన్న అనుమానం సహజంగా కలుగుతుంది. అందుకే చంద్రబాబు తన అనుభవాన్ని రంగరించి ఏపీని ఎలా అభివృద్ధి పథం వైపు పరుగులు పెట్టిస్తారన్నది మాత్రం చూడాల్సిందే?

## సమస్యలు వింటూ... పరిష్కారం దిశగా...

మొదటి పేజి తరువాయి



పవన్ కళ్యాణ్‌కి వినతి పత్రాలు సమర్పించారు. సమస్యల సత్వర పరిష్కారానికి సంబంధిత విభాగాల అధికారులతో మాట్లాడుతానని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు.బాధితులు చెప్పిన కొన్ని సమస్యలు ఇవి... కాంట్రాక్ట్ విధానంలో పనిచేస్తున్న స్టాఫ్ నర్సులను తమను రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం కల్పించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఐదుగురు స్టాఫ్ నర్సులను నియమించేలా చూడాలని కోరారు. కాంట్రాక్ట్ నర్సింగ్ ఉద్యోగులకు బీమా కల్పించడంతో పాటు పరస్పర అంగీకార బదిలీలు అమలు చేయాలి అని విజ్ఞప్తి చేశారు. వైసీపీ నాయకులు తన తండ్రికి చెందిన ఎకరన్నర భూమిని కబ్జా చేయడంతో పాటు సగానికి పైగా అమ్మేసి సొమ్ము చేసుకున్నారని శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలం భావరాజుపాలెంకు చెందిన శ్రీమతి కృష్ణవేణి అనే మహిళ పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకొచ్చారు. తమ భూమి తమకు వచ్చేలా న్యాయం చేయాలని కోరారు.తమ కుమారుడిని తన స్నేహితులే హత్య చేసి రోడ్డు మీద పడేశారని అయితే పోలీసులు దానిని అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసి క్లోజ్ చేశారని చోడవరానికి చెందిన శ్రీమతి సోమాదుల కృప అనే మహిళ తెలిపారు. దీనిపై సమగ్ర విచారణ జరిపేలా పోలీసులను ఆదేశించాలని పవన్ కళ్యాణ్‌ని కోరింది. విజయవాడ రాజరాజేశ్వరిపేటకు చెందిన పలువురు మహిళలు తమకు సొంత ఇల్లు లేదని, రేషన్ కార్డు లేదని, ఒంటరి మహిళ పెన్షన్ రావడం లేదని పవన్ కళ్యాణ్ విన్నవించుకున్నారు.అంతకు ముందు విజయవాడలోని క్యాంపు కార్యాలయం దగ్గరా ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఏలూరు జిల్లా ద్వారకా తిరుమలకు చెందిన శ్రీమతి నిమ్మగడ్డ అనురాధ అనే మహిళ స్థానిక పంచాయతీలోని అవకతవకలపై ఆర్టీఐ ద్వారా సేకరించిన సమాచారాన్ని అందించారు. సీనియర్ సిటిజన్స్ తమ సమస్యలను వివరించారు.

# ఆంధ్రకు 20వేల కోట్లు!..

మొదటి పేజి తరువాయి

ఓటాన్ అకౌంట్ బడ్జెట్ లో కేవలం 4 వేలు పేర్కొనగా, పూర్తి స్థాయి బడ్జెట్ లో మాత్రం ఆ ప్రత్యేక సాయం పద్దను రూ.20,000 కోట్లకు కేంద్రం నిర్ణయం తీసుకుందని తెలుస్తోంది. కిందటి వారం నిర్మలా సీతారామన్ బడ్జెట్ పద్దులో ఎక్కువగా వినిపించిన రాష్ట్రాల పేర్లు ఆంధ్ర, బిహార్. ఇంతకు మందు చాలా ఏళ్లుగా ఆంధ్రప్రదేశ్ అనే పేరే బడ్జెట్‌లో వినిపించేది కాదు. ఈసారి పలుమార్లు నిర్మల ఈ పేరును ప్రస్తావించారు. అమరావతికి ప్రత్యక ఆర్థిక తోడ్పాటు కింద 15వేల కోట్ల సమీకరణ, ఏపీలో వెనుకపడిన జిల్లాల ప్రత్యేక ప్యాకేజీ, పోలవరం ప్రాజెక్టుకు అయ్యే ఖర్చుపై పూర్తి బాధ్యత తీసుకోవడం, వైజాగ్ -చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్లోని కొప్పర్తి నోట్‌కు మౌలిక సదుపాయాలు కల్పించడం, హైదరాబాద్- బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్‌లోని ఓర్వకల్లుకు రోడ్లు, తాగునీరు వంటి సౌకర్యాలకు నిధులు కేటాయింపు వంటివి ప్రస్తావించారు. అలాగే బిహార్‌కు 27వేల కోట్ల విలువైన కూడా హైవేలు, విమానాశ్రయాలు మౌలిక వసతుల కల్పనా ప్రాజెక్టులు ప్రకటించారు. ఎన్డీఏ 3.0 ప్రభుత్వానికి ఇప్పుడు ఊపిరి ఇస్తున్న పార్టీలు టీడీపీ, జనతాదళ్ యునైటెడ్ లే. మైనార్టీలో ఉన్న ఈ బీజేపీ ప్రభుత్వానికి ఈ రెండు పార్టీలకు చెందిన 28 మంది ఎంపీల మద్దతు దన్నుగా నిలబడుతోంది. కాబట్టి రాజకీయ పరమైన కారణాలతో ఈ రెండు రాష్ట్రాలకు కేటాయింపులు చేశారని విమర్శలు వచ్చాయి. తెలుగుదేశం ప్రభుత్వం మాత్రం తమకు ప్రత్యేక సాయం ఏమీ అందించడం లేదని చెబుతోంది. ఏపీ పునర్విభజన చట్టంలో ఇచ్చిన హామీ మేరకే సాయం అందిస్తున్నారని ఏపీ సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. విభజన వల్ల నష్టపోయిన రాష్ట్రానికి సాయం అవసరం అంటున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం విడుదల చేసిన శ్వేతపత్రంలో ఈ ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి అదనంగా రూ.19,107 కోట్లు అవసరం అని పేర్కొన్నారు. పోలవరం, వెనుకబడిన జిల్లాల సాయం వంటివన్నీ చట్టంలోనే ఉన్నాయని.. రాజధానికి కేంద్రం సాయం చేస్తామని పదేళ్ల కిందటే చెప్పిందని టీడీపీ నేతలు గుర్తు చేస్తున్నారు.

## వైసీపీ మూర్ఖత్వాన్ని మ్యూజియంలో పెట్టాలి

మొదటి పేజి తరువాయి

మ్యూజియంలో పెట్టాలంటూ వైసీపీపై ఘాటుగా స్పందించారు. అద్దంలో చూసుకోమని చెప్పింది అందుకే.. మీకు చంద్రబాబు పిచ్చి పట్టుకుందంటూ సెటైర్లు వేశారు. అద్దంలో మీకు ఇప్పుడు కూడా చంద్రబాబే కనపడబడుతున్నాడంటూ ఎద్దేవా చేశారు."సోషల్ మీడియాలో నన్ను కించపర్చేంత ద్వేషం మీకు ఉంది. మాకు ద్వేషం లేదు. కానీ తప్పును తప్పు అని చెప్పే ధైర్యం ఉంది. ఒక ప్రతిపక్షం మరో ప్రతిపక్షాన్ని ప్రశ్నించకూడదని ఎక్కడైనా ఉందా? తప్పు చేస్తే ఏ పార్టీనైనా ప్రశ్నించే అధికారం మాకు ఉంది. అది అధికార పార్టీనా.. లేక ప్రతిపక్షమా అన్నది ముఖ్యం కాదు. జగన్ మోహన్ రెడ్డి అసెంబ్లీకి వెళ్లకపోవడం తప్పు. కాబట్టే తప్పు అన్నాం. చట్ట సభను గౌరవించకపోవడం తప్పు. కాబట్టే రాజీనామా చేయమన్నాం. వైఎస్సార్ విగ్రహాలు కూల్చేస్తే నేనే స్వయంగా అక్కడికి వచ్చి ధర్నా చేస్తానని అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలను హెచ్చరించింది నేనే. అసలు మీరు అధికారంలోకి వచ్చాక ఎన్టీఆర్ విగ్రహాలు కూల్చకుండా ఉంటే ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చేది కాదు. మీరు అధికారంలో ఉన్నప్పుడు ఎన్టీఆర్ యూనివర్సిటీ పేరు మార్చకపోయి ఉంటే ఈరోజు వైఎస్సార్ కి ఇంత అవమానం జరిగి ఉండేది కాదు. అసలు వైసీపీలో వైఎస్సార్, విజయమ్మను అవమానించినవారే కదా పెద్దవాళ్లు" అని వైఎస్ షర్మిల కామెంట్ చేసారు.వైఎస్సార్‌సిపీలో వైఎస్సార్‌ని ఎప్పుడో వెళ్లగొట్టారు కదా.. ఇప్పుడు ఉన్నది కేవలం వై -వైవీ సుబ్బారెడ్డి,ఎస్- సాయిరెడ్డి,ఆర్- రామకృష్ణారెడ్డి మాత్రమే ఉన్నారు. వైఎస్సార్ లాగా అసెంబ్లీలో పోరాడటం మీకు చేత కాదులే.. మీకు మీడియా పాయింటే ఎక్కువ. మీరు మాట్లాడుతున్న పక్క రాష్ట్రం తెలంగాణలో, కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ చేసినందుకు గర్వపడుతున్నాం. మరి మీరు రైతులను నిలువునా మోసం చేసింది నిజం కాదా ? 3 వేల కోట్లతో ప్రతి ఏడాది ధరల స్థిరీకరణ నిధి అన్నారు. 4 వేల కోట్లతో ప్రతి ఏడాది పంట నష్ట పరిహారం అన్నారు. ఇక వైఎస్సార్ జలయజ్ఞం పథకానికి తూట్లు పొడిచారు. మద్యపాన నిషేధం అని దగా చేశారు. మీ కంటే మోసగాళ్లు.. విశ్వసనీయత కోల్పోయిన వాళ్లు ఉంటారా..? మీ వ్యక్తిగత ప్రయోజనాల కోసం శరీరంలో అణువుణువునా పిరికితనం పెట్టుకున్న బీజేపీతో అక్రమ సంబంధం పెట్టుకున్నారు. రాష్ట్ర ప్రయోజనాలను, వైఎస్సార్ వ్యతిరేకించిన బీజేపీకి, తాకట్టుపెట్టారు" అని షర్మిల ఘాటుగా స్పందించారు.షర్మిల వ్యాఖ్యలకు వైసీపీ కౌంటర్ ఇచ్చింది. చంద్రబాబు ఏజెంటుగా రాజకీయాలు చేసేవారికీ, ప్రజల తరపున ప్రతి క్షణం ఆలోచించి వారికోసం పనిచేసేవారికీ మధ్య తేడా ఉంటుందని వైసీపీ విమర్శించారు. ఈ మేరకు ఎక్స్ లో ట్వీట్ చేసింది. షర్మిల మాటలు చూస్తే జగన్ మీద ద్వేషమే కనిపిస్తోంది తప్ప, ప్రజా సమస్యలు ఎక్కడా కనిపించడం లేదన్నారు. ప్రతిపక్షంలో ఉండి, మరో ప్రతిపక్షాన్ని తిడుతున్నారంటే%ఔ% మీ అజెండా చంద్రబాబుకు మద్దతు పలకడం, జగన్ తిట్టడం అని స్పష్టమవుతుందంది. వైయస్ఆర్ విగ్రహాలను కాల్చేస్తుంటే.. ఎప్పుడైనా నోరు విప్పారా?రాష్ట్రంలో టీడీపీ హత్యలు, దాడులు, ఆస్తుల విధ్వంసాలు చేస్తుంటే కనీసం ఒక్క మాటైనా మాట్లాడారా? అని ప్రశ్నించింది. పావురాల గుట్టలో పావురమైపోయాడని వైయస్ఆర్ మరణాన్ని అవహేళనచేసిన వారితో షర్మిల కలిసి నడవడంలేదా? తెలంగాణలో పుట్టా.. తెలంగాణలోనే ఉంటా అంటూ మాటలు చెప్పి.. అక్కడ నుంచి పారిపోయి ఇక్కడకు రాలేదా? అని ఎద్దేవా చేసింది."మీకన్నా.. పిరికివాళ్లు, మీకన్నా స్థిరత్వం లేనివాళ్లు, మీకన్నా.. అహంకారులు, మీకన్నా స్వార్థపరులు ఎవరైనా ఉంటారా? ఇంతకీ మీరు పోస్టుచేసిన ట్వీట్ చంద్రబాబు దగ్గరనుంచి వచ్చిందా? లేక పక్క రాష్ట్రంలో ఉన్న ఆయన ఏజెంటు దగ్గర నుంచి వచ్చిందా?" అని వైసీపీ కౌంటర్లు వేసింది.

## జగన్‌పై దాడి కేసును త్వరగా విచారించి న్యాయం చేయాలి

మొదటి పేజి తరువాయి

'2019కి ముందు అప్పటి ఎమ్మెల్యేగా ఉండి తదనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా మారి ప్రస్తుతం పులివెందుల ఎమ్మెల్యేగా మిగిలినటువంటి జగన్ మోహన్ రెడ్డికి కూటమి ప్రభుత్వం న్యాయం చేయాలి. ఎందుకంటే 2019లో శ్రీను అనే వ్యక్తి ఆయన మీద కోడికత్తితో దాడి చేసాడు. ఐదేళ్లు అయినా కూడా ఆ కేస్ ఇంకా కొలిక్కి రాలేదు. అప్పుడంటే జగన్ మోహన్ రెడ్డి బిజీ షెడ్యూల్ వల్ల ఆయనకి కుదర్లేదు. ఇపుడు ఆయన ఖాళీగానే ఉన్నారు. కాబట్టి కూటమి ప్రభుత్వం ఆయనకి న్యాయం చెయ్యాల్సిన అవసరం అత్యవసరంగా ఉంది. కాబట్టి అతని మీద హత్యాయత్నం చేసిన నేరస్థుడికి సరైన శిక్ష విధించాలి. కాబట్టి ఆయన కేస్ ని తక్షణమే విచారించి అమాయకుడు అయినటువంటి జగన్ మోహన్ రెడ్డికి న్యాయం చెయ్యవలసిందిగా కూటమి ప్రభుత్వాన్ని, సీఎంను, డిప్యూటీ సీఎంను, హెూం మంత్రిని కోరుకుంటున్నాను" అని సెటైరికల్ ట్వీట్ పెట్టారు.


## దేశం మొత్తం చక్రవ్యూహంలో చిక్కుకుంది



న్యూఢిల్లీ : ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో ప్రసంగిస్తూ.. మరోసారి బీజేపీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. దేశంలో భయానక వాతావరణం నెలకొందని రాహుల్ గాంధీ అన్నారు. మహాభారతం ద్వారా రాహుల్ గాంధీ బీజేపీని టార్గెట్ చేశారు. చక్రవ్యూహాన్ని ప్రస్తావిస్తూ రాహుల్ గాంధీ ప్రధాని మోడీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. మహాభారతంలా చక్రవ్యూహంలో దేశంలోని ఆరు వర్గాలు చిక్కుకున్నాయని రాహుల్ గాంధీ అన్నారు. దేశం మొత్తం చక్రవ్యూహంలో చిక్కుకుపోయిందని సంచలన వ్యాఖ్యలు చేశారు.ఈరోజు మంత్రులు, రైతులు, ఓటర్లు, కార్మికులు అందరూ భయపడుతున్నారన్నారు. "నేను దాని గురించి చాలా ఆలోచించాను. నేను సమాధానం కోసం ప్రతిపాదిస్తున్నాను. వేల సంవత్సరాల క్రితం, హర్యానాలోని కురుక్షేత్రలో చక్రవ్యూహంలో యువకుడైన అభిమన్యుడిని ట్రాప్ చేసి చంపారు. చక్రవ్యూహం లోపల భయం, హింస కారణంగానే చక్రవ్యూహంలో చిక్కుకుని చంపబడ్డాడు. చక్రవ్యూహం గురించి నేను కొంత పరిశోధన చేశాను. దాని రెండవ నామపద్మ వ్యూహం కమలం ఆకారంలో ఉందని తెలుసుకున్నాను. 21వ శతాబ్దంలో కొత్త చక్రవ్యూహం సిద్ధమైంది. ఇది కమలం ఆకారంలో కూడా ఉంది. ప్రధాని ఆ కమలం చిహ్నాన్ని ఛాతీపై ధరించారు. అని రాహుల్ సంచలన వ్యాఖ్యలు చేశారు.కాగా, దేశంలోని మొత్తం ఆస్తిని సొంతం చేసుకునే హక్కు ఎవరికీ లేదని రాహుల్ గాంధీ అన్నారు. ఆర్థిక శక్తి, సంస్థలు, ఏజెన్సీలు, సీబీఐ, ఈడీ, ఆదాయపు పన్ను, మూడో రాజకీయ కార్యనిర్వాహక వ్యవస్థ ఈ చిట్టడవికి గుండెకాయ అని అన్నారు. ఈ చక్రవ్యూహాన్ని ఈ బడ్జెట్ నిర్వీర్యం చేస్తుందనేదే నా ఆశ అన్నారు. రైతుకు, కూలీలకు అండగా ఉంటానని తెలిపారు.

## ఏపీ అంటే కేంద్రానికి ఎందుకింత నిర్లక్ష్యం?

అమరావతి: గత మూడు వారాలుగా ఉమ్మడి గోదావరి జిల్లాలు, ఏజెన్సీ ప్రాంతాలు, కోస్తా ప్రాంతాల్లో వర్షాలు, వరదలు సంభవించి రైతులు ఆర్తనాదాలు పెడుతుంటే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. పల్లెలు, పంటలు నీటమునిగి... చూస్తేనే కన్నీళ్లు తెప్పిస్తున్నాయని పేర్కొన్నారు. రైతులు, ప్రజలు అల్లకల్లోలంలో కొట్టుకుని పోతున్నారు... మూలిగే నక్కపై తాటిపండు పడినట్టు మళ్లీ కోనసీమ ప్రాంతం వరదనీటిలో చిక్కుకుంది... మీ నీతి ఆయోగ్ సమావేశం ఇంకా ముగియలేదా ముఖ్యమంత్రి గారూ? అని షర్మిల ప్రశ్నించారు. ఇప్పుడు చేస్తున్న సాయం మీద స్పష్టత ఏదీ? అని నిలదీశారు. "బీహార్ లో వరదలు వస్తే బీజేపీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు సాయం చేసింది. మరి ఏపీకి ఎందుకు ఇవ్వదు? ఏపీ అంటే కేంద్రానికి ఎందుకింత నిర్లక్ష్య ధోరణి? ఏపీకి చెందిన 25 మంది ఎంపీలు కూడా బీజేపీకే మద్దతు ఇస్తున్నారు కదా... అలాంటప్పుడు ఢిల్లీలో మీ భాగస్వాముల మీద ఒత్తిడి తెచ్చి వరద సాయం, మరిన్ని నిధులు, విపత్తు దళాలు ఎందుకు తీసుకురాలేకపోతున్నారు? ఇప్పటికైనా ప్రాథమిక అంచనా, మధ్యంతర అంచనా జరిపించారా, లేదా? నష్ట పరిహారం మీద ఇంతవరకు స్పష్టత లేదు. ఇవన్నీ వదిలేసి పునరావాస కేంద్రాల గురించి మాత్రమే మాట్లాడుతూ, కనీసం ఎప్పుడు పర్యటిస్తారో కూడా చెప్పకపోవడం ప్రజలను కలచివేస్తోంది. రెండు లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. ప్రతి రైతు ఎకరానికి రూ.15,000 ఖర్చు చేశాడు. దీంతోపాటే ఆస్తి నష్టం కూడా జరిగింది. మొత్తం నష్టం అంతా కలిపి సుమారు రూ.800 కోట్లు ఉంటుందని అంచనా. ఇంత భారీ ఎత్తున పంట నాశనం అయితే ఆదుకోవాల్సింది ప్రభుత్వమే కదా. కాంగ్రెస్ నాయకులం మెడ లోతు నీళ్లలో మునిగి రైతన్న కష్టాలు మీకు వివరించాం. మా నిబద్ధతతో మీకు పావు వంతు ఉన్నా మీ ప్రభుత్వం నిర్లక్ష్యం చూపించదు. వెంటనే వరద పీడిత ప్రాంతాల్లో సీఎం, డిప్యూటీ సీఎం పర్యటించి రైతులను ఆదుకునే కార్యాచరణ అమలులోకి తీసుకురావాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది" అంటూ షర్మిల పేర్కొన్నారు.



# భోజనం పెట్టిన ఇంటికి నిప్పు పెట్టే రకం

హైదరాబాద్: మంత్రి పదవులు ఇస్తే చంద్రబాబు, వైఎస్ రాజశేఖరరెడ్డిలకు ఊడిగం చేసింది మీరే కదా? అని బీఆర్ఎస్ నాయకులను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కానీ తాను మాత్రం టీడీపీలో ఉండి కూడా తెలంగాణకు జరిగిన అన్యాయంపై మాట్లాడానని చెప్పారు. గత ప్రభుత్వం తనను జైలుకు పంపినా భయపడలేదని... నిలబడి కొట్లాడానన్నారు. వాళ్లు అబద్దాలు మానకపోతే తాను నిజాలు చెప్పడం ఆపేది లేదన్నారు. అసెంబ్లీలో విద్యుత్ అంశంపై వాడివేడిగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... విద్యుత్ అంశంలో కమిషన్‌ను రద్దుచేయాలని బీఆర్ఎస్ సుప్రీంకోర్టుకు వెళ్లిందని, కానీ విచారణను ఎదుర్కోవాల్సిందేనని న్యాయస్థానం చెప్పిందన్నారు. కమిషన్‌ను రద్దు చేయడం కుదరదని తేల్చి చెప్పిందన్నారు. చైర్మన్ ప్రెస్ మీట్ నిర్వహించారనే అభ్యంతరంపై కోర్టు తమను అడిగిందన్నారు. చైర్మన్‌ను మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సుముఖంగా ఉందా? అని సుప్రీంకోర్టు తమను అడిగిందన్నారు. చైర్మన్‌ను మార్చేందుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని చెప్పామన్నారు. కమిషన్‌ను రద్దు చేయాలన్న వారి విజ్ఞప్తిని కోర్టు తిరస్కరించిందన్నారు. భద్రాద్రి పవర్ ప్లాంట్‌ను రెండేళ్లలో పూర్తి చేస్తామని ఒప్పందం చేసుకున్నప్పటికీ ఏడేళ్లు పడుతోందని విమర్శించారు. యాదాద్రి పవర్ ప్రాజెక్టును 2021లో పూర్తి చేస్తామని ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. కానీ అది ఇప్పటికీ పూర్తి కాలేదని విమర్శించారు. ఈ ప్రాజెక్టు పూర్తి కావడానికి మరో రెండేళ్లు పడుతుందన్నారు. యాదాద్రి, భద్రాద్రి పవర్ ప్రాజెక్టుల్లో అవినీతిని తేల్చడానికే తాము కమిషన్‌ను వేశామన్నారు.

తెలంగాణ సాధించినట్లు కేసీఆర్ గొప్పలు చెప్పుకుంటున్నారు... ఆ రికార్డ్స్ తీయండి

తెలంగాణ సాధించానని కేసీఆర్ గొప్పలు చెప్పుకుంటున్నారని... కానీ ఆయన కనీసం పార్లమెంట్‌లో నోరు కూడా తెరవలేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. సోమవారం అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ... పార్లమెంట్‌లో కేసీఆర్ కనీసం నోరు తెరవకపోయినప్పటికీ తానే తెలంగాణ తెచ్చానని చెప్పడం విడ్డూరమన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసన సభలో తాను తెలంగాణ గురించి ఎంత మాట్లాడానో... అదే సమయంలో పార్లమెంట్‌లో కేసీఆర్ ఎంత మాట్లాడారో రికార్డ్స్ తీయాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేశారు. తెలంగాణపై కేసీఆర్ కనీసం నోరు తెరిచారా? అని ప్రశ్నించారు. ఎవరో త్యాగం చేస్తే... ఆ త్యాగాల పునాదుల మీద... ఆత్మబలిదానాలు చేసుకున్న శవాల మీద అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ వారు ఈరోజు తమను తప్పుపట్టడం విడ్డూరంగా ఉందన్నారు. ఉమ్మడి ఏపీలో హైదరాబాద్ నగరానికి పెట్టుబడులు తీసుకురావాలని, ఈ పెట్టుబడుల ద్వారా నాటి ఉమ్మడి రాష్ట్రానికి ఆదాయం పెరగాలని 24 గంటల విద్యుత్ ఇవ్వాలని చంద్రబాబు హయాంలో నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ఆ తర్వాత వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎం అయ్యాక హైదరాబాద్ నగరానికి, ఐటీ కంపెనీలకు ఒక్క క్షణం కోత లేకుండా విద్యుత్ ఇచ్చారన్నారు. బీఆర్ఎస్ నేతల ఆక్రోశం, ఆవేదన చూస్తుంటే వారు ఆల్రెడీ చర్లపల్లి జైల్లో ఉన్నట్లుగా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు.


తెలంగాణ అసెంబ్లీలో చంద్రబాబు పేరును ప్రస్తావించిన రేవంత్ రెడ్డి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఏపీ సీఎం చంద్రబాబు పేరును ప్రత్యక్షంగా, పరోక్షంగా రెండుమూడుసార్లు ప్రస్తావించారు. విద్యుత్ కమిషన్ అంశంపై సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... గురువులకు పంగనామం పెట్టే లక్షణం బీఆర్ఎస్ నాయకులదని విమర్శించారు. మనం దాహంతో ఉన్నప్పుడు గ్లాస్ మంచినీరు ఇచ్చిన వారిని కూడా గుర్తు చేసుకోవడం మన తెలంగాణ వారి లక్షణమన్నారు. ఇరవై సంవత్సరాలు కలిసి పని చేసిన సహచరులను అగౌరవపరచడం సరికాదన్నారు. బీఆర్ఎస్ వారికి తిన్నింటి వాసాలు లెక్కపెట్టడం అలవాటేనని ఎద్దేవా చేశారు. తనకు మాత్రం అలాంటి గుణం లేదన్నారు. తాను మిత్రులు, సహచరులను బాగా చూస్తానని, పెద్దవారిని గౌరవిస్తానని, ఇది తనకు తన పెద్దలు నేర్పిన సంస్కారం అన్నారు. భోజనం పెట్టిన ఇల్లు, అవకాశం ఇచ్చిన వారి... ఇంటి వాసాలు లెక్కపెట్టడం, ఆ ఇంటికి నిప్పు పెట్టడం బీఆర్ఎస్‌కు అలవాటు అని ధ్వజమెత్తారు. అది వారి డీఎన్ఏలోనే ఉందన్నారు. కేసీఆర్ సత్యహరిశ్చంద్రుడికి ప్రతిరూపం అన్నట్లుగా మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి మాట్లాడుతున్నారని, కానీ ఆయన విచారణ కమిషన్ ముందుకు వచ్చి వాదనలు వినిపిస్తే వారి నిజాయతీ బయటపడుతుందని తెలంగాణ ముఖ్యమంత్రి అన్నారు. సోమవారం అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ... విద్యుత్ అంశంలో న్యాయ విచారణ కోరిందే బీఆర్ఎస్ సభ్యులని అన్నారు. ఇప్పుడు వద్దని అంటోంది కూడా వాళ్లేనని విమర్శించారు. జగదీశ్ రెడ్డి చర్లపల్లి జైల్లో ఉన్నట్లుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఛత్తీస్‌గఢ్ విద్యుత్ కొనుగోలు, యాదాద్రి పవర్ ప్లాంట్‌పై న్యాయ విచారణ జరుగుతోందన్నారు. కేసీఆర్ విచారణ కమిషన్ ముందు హాజరు కావాలని డిమాండ్ చేశారు. విచారణ కమిషన్ కొత్త చైర్మన్‌ను సాయంత్రం నియమిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. 24 గంటల విద్యుత్ ఇవ్వాలని చంద్రబాబు హయాంలోనే నిర్ణయం తీసుకున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. యూపీఏ ప్రభుత్వం నిర్ణయాల వల్ల హైదరాబాద్‌కు ఆదాయం పెరిగిందన్నారు.

# ఆగస్ట్ పదిహేను పండుగ

మొదటి పేజి తరువాయి

ఈ నేపథ్యంలో టీడీపీ కూటమి ప్రభుత్వం ఇంచార్జి మంత్రు లను వివిధ జిల్లాలకు నియమిస్తుందా అంటే చేయవచ్చు అని అంటున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత జిల్లా అభివృద్ధి మండలి సమావేశాలు ఇంకా ఎక్కడా జరగలేదు. వాటికి జిల్లా ఇంచార్జి మంత్రులే అధ్యక్షత వహిస్తారు. అవి జిల్లా స్థాయిలో అత్యంత కీలకమైన సమావేశాలుగా ఉంటాయి. ఆ సమావేశాలలో తీసుకునే నిర్ణయాలే పవర్ ఫుల్ గా ఉంటాయి. వాటినే ప్రభుత్వం కూడా పరిగణనలోకి తీసుకుంటుంది. అలా జిల్లా ఇంచార్జి మంత్రులు అత్యంత ముఖ్య పాత్ర పోషిస్తారు. దాంతో పాటుగా జిల్లా అభివృద్ధి ప్రభుత్వం పార్టీల మధ్య కో ఆర్డినేషన్ వంటి వాటిలో కూడా ఇంచార్జి మంత్రుల పాత్ర ఎంతో ముఖ్యంగా ఉంటుంది. టీడీపీ కూటమి ఇంచార్జి మంత్రుల నియామకం తొందరలోనే చేపట్టాల్సిన పరిస్థితి ఉందని అంటున్నారు. కొన్ని జిల్లాలలో మంత్రులు కొత్తవారుగా ఉన్నారు. ఆయా జిల్లాల భారాన్ని వారు మోయలేని పరిస్థితి ఉందని అంటున్నారు. అంతే కాదు మొత్తం పరిస్థితులను ఒక కొలిక్కి తేవాలన్నా కూడా అనుభవం అవసరం అని అంటున్నారు. కీలకమైన



ఉత్తరాంధ్రాలో విశాఖకు ఒకే ఒక మంత్రి ఉన్నారు. దాంతో విశాఖకు ఇంచార్జి మంత్రి ఉండాలని అంటున్నారు. విజయనగరం జిల్లాలో ఇద్దరు మంత్రులు ఉన్నా కొత్తవారే కావడంతో పాటు కూటమిలోనూ టీడీపీలోనూ అంతా ఒక్కటిగా ఉంచేలా ఇంచార్జి మంత్రి ఉంటే బాగుంటుందని అంటున్నారు. కూటమిలో ఉన్న మూడు పార్టీల మధ్య కో ఆర్డినేషన్ కూడా అవసరం అని అంటున్నారు. ఇక నామినేటెడ్ పదవుల విషయంలోనూ అర్హులను ఎంపిక చేయడంతో పాటు కూటమి భాగస్వాముల మధ్య పొరపొచ్చాలు లేకుండా అంతా కలసి కూర్చుని ఒక మాట మీదకు రావాలన్నా జిల్లా బాధ్యుడిగా ఒకరిని నియమించాల్సి ఉందని అంటున్నారు. ఇక ఆగస్టు 15 వేల జిల్లా ఇంచార్జి మంత్రులే జెండా వందనం చేస్తారు. ఆ సంప్రదాయం ఉంటూ వచ్చింది. దాంతో ఈసారి దాని కంటే ముందే ఇంచార్జి మంత్రుల నియామకం జరుగుతుందా అన్న చర్చ మొదలైంది. మొత్తం 26 జిల్లాలు ఏపీలో ఉన్నాయి. మంత్రులు చూస్తే 24 మంది ఉన్నారు. దాంతో వీరిలో ఎవరికి ఇంచార్జి మంత్రి పదవులు ఇస్తారు అన్న చర్చ కూడా సాగుతోంది. ఈ విషయంలో తెలుగుదేశం నుంచి చూస్తే 20 మంది మంత్రులు ఉన్నారు. జనసేన నుంచి ముగ్గురు ఉన్నారు. బీజేపీ నుంచి ఒకరు ఉన్నారు. పవన్ కళ్యాణ్ చంద్రబాబు కాకుండా మిగిలిన వారిని ఇంచార్జి మంత్రులుగా నియమించే ప్రతిపాదన అయితే ఉండొచ్చు అని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

# నేతన్నల పై కాంగ్రెస్ కు కనికరం లేదు

## విద్యారంగంలో శేషవర్మరాజు అభినందనీయులు



బాపట్ల జూలై 31 జనం రిపోర్టర్ : విద్యారంగంలో వి . శేషవర్మరాజు సేవలు అభినందనీయమని కర్లపాలెం మండల విద్యాశాఖ అధికారి టి యు మనోరంజని అన్నారు. ఎంపీపీ ఎస్ ప్యారలి లో ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు గా పని చేస్తూ ఈ రోజు విరమణ చేస్తున్న సందర్భంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి టు ఎన్ విజయ శ్రీ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల పనితీరును ప్రతిబింబిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాలు యూటీఎఫ్, ఎస్ టి యు, స్థానిక పాఠశాల యాజమాన్యం, వివిధ పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొని ఆయన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి, మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, సంఘ నాయకులు , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ కె.శ్రీనివాసరావు ని ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి .

-సుదీర్ఘ కాలం పాటు పోలీస్ శాఖకు విశేష సేవలు అందించడం అభినందనీయం

-పదవీ విరమణ పొందిన పోలీస్ సిబ్బందికి వారి కుటుంబానికి పోలీస్ శాఖ అండగా ఉంటుంది

-జిల్లా ఎస్పీ శ్రీ తుషార్ డూడి



బాపట్ల జూలై 31 జనం రిపోర్టర్ : పదవీ విరమణ పొందిన పోలీస్ సిబ్బందికి, వారి కుటుంబానికి పోలీస్ శాఖ అండగా ఉంటుందని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. సుమారు 34 సంవత్సరాల పాటు పోలీస్ శాఖకు విశేష సేవలు అందించి పదవి విరమణ పొందిన ఏఎస్ఐ కే.శ్రీనివాసరావుని జూలై 31న బుధవారం జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయం నందు ఎస్పీ దుశ్యాలువాతో సత్కరించి, పూలమాలతో ఘనంగా సన్మానించినారు. గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణానికి చెందిన కె.శ్రీనివాసరావు 1990లో సివిల్ కానిస్టేబుల్ గా పోలీస్ శాఖ లోకి ప్రవేశించి ఉమ్మడి గుంటూరు జిల్లాలో, ప్రస్తుత బాపట్ల జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ లలో నిబద్ధతతో, అంకితభావంతో విధులు నిర్వహించినారు. కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్, ఏఎస్ఐ గా పదోన్నతులు పొందినారు. 34 సంవత్సరాల పాటు పోలీస్ శాఖకు విశేష సేవలు అందించి ఈరోజు పదవి విరమణ పొందినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో సివిల్ కానిస్టేబుల్ గా ప్రవేశించి సుమారు 34 సంవత్సరాల పాటు వివిధ పోలీస్ స్టేషన్ లలో అంకితభావంతో విధులు నిర్వహించి ఏఎస్ఐ గా పదవీ విరమణ పొందడం అభినందనీయమన్నారు. కుటుంబ పరిస్థితులు, వారి సంతానం గురించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. పదవీ విరమణ తరువాత శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని సూచించారు. ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారిస్తూ ఆహ్లాదకరంగా గడపాలని కాంక్షించారు. పదవీ విరమణ పొందినప్పటికీ జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడు మీకు అండగా ఉంటుందని, ఎటువంటి సమస్యలు ఉన్న నేరుగా వచ్చి తెలపవచ్చునని ఎస్పీ భరోసా ఇచ్చారు. ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు వెల్ఫేయిర్ ఆర్.ఐ డి.శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## రేపల్లె తహసీల్దార్ ఎం శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరణ



రేపల్లె జూలై 31 జనం రిపోర్టర్ : రేపల్లె తాసిల్దార్ ఎం శ్రీనివాసరావు బుధవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను నగరం తాసిల్దార్ పనిచేస్తూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎఫ్ఎసి తాసిల్దార్ ఎక్కడికి పోతున్నారు ప్రజల సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే నిబంధనల ప్రకారం వాటిని పరిశీలిస్తామన్నారు మండలంలో ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వారిపై చర్యలు తప్పన్నారు. తాసిల్దార్ ను మండల రెవెన్యూ సిబ్బంది కార్యాలయ సిబ్బంది అభినందించారు

## బాధితు కుటుంబాలకు ఆర్థిక సాయం



రేపల్లె జూలై 31 జనం రిపోర్టర్ : ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడి స్వర్గస్తులైన మరియు గాయపడిన నగరం మండలం గట్టువారిపాలెం గ్రామానికి సంబంధించిన మంగళవారం బాధిత కుటుంబాల వారిని పరామర్శించి ఆయా కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ఆర్థిక సాయం అందించారు మరియు వారికి అన్ని విధాలుగా అండగా ఉంటానని డాక్టర్ ఈవూరు గణేష్ వైఎస్ఆర్సీపీ రేపల్లె నియోజకవర్గ సమ్వయకర్త చెప్పారు, ఈ కార్యక్రమంలో కేసన వెంకటరామయ్య, పాలెం చిట్టి బాబు పెద్దబ్బాయి, గడ్డం రాజాబాబు, బెల్లంకొండ పోలేరు వెంకట్రామయ్య, మేక పిచ్చయ్య, ఏమి శెట్టి శ్రీనివాసరావు, గడ్డం సాంబశివరావు, వీర్లాల ఆంధ్రయ, అచ్చుల వెంకటేశ్వరరావు, గండు శ్రీను, కొంటెపి శ్రీను, పాలింకి వెంకటేశ్వర్లు మొదలగు వారు పాల్గొన్నారు.

## పెన్షన్ దారులకు పెద్దన్నగా ముఖ్యమంత్రి చంద్రబాబు

-పెన్షన్ల పంపిణీలో పార్టీ నాయకులు భాగస్వామ్యం కావాలి

-ఉదయం నుంచే పెన్షన్లు పంపిణీ చేయాలి

-అధికారులకు, పార్టీ నాయకులకు బాపట్ల ఎమ్మెల్యే పిలుపు



బాపట్ల జూలై 31 జనం రిపోర్టర్ : తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతినెల 1వ తేదీన ఇంటి వద్దకు పింఛన్లు అందించేందుకు శ్రీకారం చుట్టారని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. ప్రభుత్వ అధికారులు,పార్టీల నాయకులు ఇంటింటికి తిరిగి పెన్షన్లు పంపిణీ చేయనున్నట్లు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు తెలిపారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నారా చంద్రబాబు నాయుడు గారు ప్రజల కోసం అహర్నిశలు పాటుపడుతున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఇంటింటికి పింఛన్ అందించడంలో ఎటువంటి జాప్యం లేకుండా ఆదేశాలు ఇవ్వటం పార్టీ క్యాడర్ అధికారులు సమన్వయంతో పనిచేయటం పింఛన్ దారులకు నేరుగా అందించడం జరుగుతుందన్నారు. బాపట్ల నియోజకవర్గంలో గురువారం ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల లోపు అధికార యంత్రాంగంతో పాటు వార్డులలో వార్డు ప్రెసిడెంట్లు, పంచాయతీలలో పంచాయతీ ప్రెసిడెంట్లు ఇంటింటికి తిరిగి పెన్షన్లను లబ్ధిదారులకు అందజేయాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పింఛన్ నగదు పెంచి లబ్ధిదారులకు అందిస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కి దక్కుతుందన్నారు. నియోజకవర్గంలో వార్డు ప్రెసిడెంట్లు, పంచాయతీ ప్రెసిడెంట్లు ఉదయం 6 గంటల నుండే పెన్షన్ లు పంపిణీ చేసి ఆ చిత్రాలను పార్టీ కార్యాలయకు, సోషల్ మీడియాలో పోస్టు చేయాలని ఆయన పార్టీ నేతలకు ఆదేశాలు ఇచ్చారు.

## హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం - ట్రాఫిక్ ఎస్సై సుధాకర్



బాపట్ల జూలై 31 జనం రిపోర్టర్ : బాపట్ల పాత బస్టాండ్ వద్ద ట్రాఫిక్ ఎస్సై సుధాకర్ ద్విచక్ర వాహనదారుల వాహన పత్రాలు పరిశీలించి లైసెన్స్ మరియు హెల్మెట్ లేని వారికీ అపరాధ రుసుము విధించారు. అనంతరం వాహనదారులకు వాహన పత్రాలు అన్ని ఉండాలని హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయరాదని ద్విచక్ర వాహన దారులకు సూచించారు.

-గర్షకుర్తి పవర్ లూమ్స్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి...

-బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...




చొప్పదండి, జూలై 31 జనం రిపోర్టర్ : పవర్ లూమ్స్ నేత కార్మికుల కు పని కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని , నేతన్నల కు ఉపాధి లేక , ఆకలిటితో అలమటిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చేస్తుందని , గ ర్షకుర్తి పవర్ లూమ్స్ కార్మికులు ఉపాధి కోసం ఆందోళన లు చేస్తున్న వారి సమస్యలు ప్రభుత్వం తమకు పట్టదు అన్నట్లుగా వ్యవహరిస్తుందని, నేతన్నలపై కాంగ్రెస్ కు కనికరం లేదని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. ఉపాధి కోసం గత కొన్ని రోజులుగా గంగాధర మండలం గ ర్షకుర్తి గ్రామ పవర్ లూమ్స్ కార్మికులు చేస్తున్న రిలే నిరాహార దీక్ష కు బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణా రెడ్డి, స్థానిక బిజెపి బిజెపి శ్రేణులు బుధవారం రోజున కార్మికుల కు సంఘీభావాన్ని, మద్దతు తెలియజేశారు . ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగడి కృష్ణా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెల్లల కాలం గడిచిన నేత కార్మికులకు ఉపాధి అవకాశాలు చూపెట్టలేక పోతునందుకు సిగ్గుపడలన్నారు. ముఖ్యంగా గర్షకుర్తి పవర్ లూమ్ వస్త్ర పరిశ్రమలను నమ్ముకొని ఎంతో మంది నేత కార్మికులు, కుటుంబా లు జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. గతంలో బతుకమ్మ చిరెలతో వస్త్ర పరిశ్రమ లకు ఆర్డర్ లు ఉండేవని, ప్రస్తుతం అలాంటి ఎ ఒక్క ఆర్డర్ లేకపోవడం తో ఉపాధి లేకకార్మికులు అల్లాడి పోతున్నాన్నారు. వస్త్ర పరిశ్రమకు, కార్మికుల భవిష్యత్తు కోసం కాంగ్రెసు నేటి కి ఏ లాంటి చర్యలూ తీసుకోలేదన్నారు. గత ఐదు రోజులుగా నేత కార్మికులు ఇక్కడి ప్రాంతంలో ఆందోళన చేస్తుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడంపై ఆయన మండిపడ్డారు. నేతన్నల బతుకులకు భరోసా కల్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన లేదా అని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు . నేతన్నలకు ఉపాధి చూపెట్టకపోతే జీవితాలు గడవలేని పరిస్థితి ఉందన్నారు. ఉపాధి లేక ఆకలితో అలమటించి ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు గతంలో ఇక్కడ జరిగాయని, మళ్లీ అలాంటి పరిస్థితి ఇక్కడ పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గ ర్షకుర్తి వస్త్ర పరిశ్రమకు ఆర్డర్స్ ఇవ్వాలని, నేత కార్మికులకు ఉపాధి చూపెట్టాలని, ఇక్కడి ప్రాంతంలో నేత కార్మికులకు భరోసా కల్పించి ఆదుకోవడానికి తక్షణం చర్యలు చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. గర్షకుర్తి పవర్లూమ్ కార్మికుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు బిజెపి అండగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి అధ్యక్షుడు కొత్తపెల్లి వాసాల రమేష్ , చొప్పదండి అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రావణ్ కుమార్, మండల ఆధ్యక్షులు కోల అశోక్, జిల్లా జనరల్ సెక్రెటరీ వెంకట్ రమణారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుల శ్రీపతి చంద్రశేఖర్, మాజీ సర్పంచి కమటం రాయ మల్లు, చేనేత సెల్ జిల్లా కో కన్వీనర్ శ్రీపతి రాజేంద్రప్రసాద్,సోషల్ మీడియా జిల్లా కో కన్వీనర్ ఆకుల మనోహర్ పటేల్, మండల ఉపాధ్యక్షులు వోడ్నాల రాజు, మండల కార్యదర్శి దాసరి ఆంజనేయులు, తాళ్ల రాజశేఖర్ దళిత మోర్చా మండల అధ్యక్షులు, బిజెపి సీనియర్ నాయకులు చిందం ఆంజనేయులు, పరశురాములు, సదాల భాస్కర్ దాసరి రాజు, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నామన శివన్నారాయణ జన్మదిన సందర్బంగా బాపట్ల ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో రోగులకు పండ్లు అందజేశారు



బాపట్ల జూలై 31 జనం రిపోర్టర్ : పుట్టినరోజు సందర్భంగా ఏరియా హాస్పిటల్ లో గర్భిణీ స్త్రీలకు, రోగులకు పండ్లు అందజేసిన జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నామన శివన్నారాయణ నామన శివన్నారాయణ జన్మదిన సందర్భంగా బాపట్ల ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో రోగులకు పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుజాత, అరుమాళ్ళ సుజిత్,కరీముల్లా, రాజేంద్ర, ప్రసాద్ మోహన్ రత్తయ్య, మాధురి,శ్యామ్, శరాబ్, ఏసోబు తదితర జనసేన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమం

సరుబుజ్జిలి మండల అధ్యక్షులు పైడి.మురళి మోహన్ ఆధ్వర్యంలో



ఆమదాలవలస జూలై 31 జనం రిపోర్టర్ : జనసేన అధినేత కొణిదెల. పవన్ కళ్యాణ్ ఆదేశాల ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా మహా యజ్ఞం జరుగుతుంది. క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమాన్ని సరుబుజ్జిలి మండల అధ్యక్షులు పైడి. మురళి మోహన్ ఆధ్వర్యంలో చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సామాన్య ప్రజల నుండి అపూర్వ స్పందన లభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్చార్జ్ పేడాడ. రామ్మోహన్ రావు విచ్చేసి ఈ సభ్యత్వం తీసుకోవడం వలన కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. సుమారుగా ఈ కార్యక్రమంలో ప్రజలు కొత్తగా సభ్యత్వాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉప అధ్యక్షులు తులగాపు ధనుంజేయరావు, సంఘంశెట్టి తేజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సతివాడ రామకృష్ణ, మురల మిన్నరావ్, కార్య కార్యదర్శి బొంగు అన్నంనాయుడు,మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సువ్వారి గాంధీ జన్మదిన వేడుకలు



ఆమదాలవలస జూలై 31 జనం రిపోర్టర్ : ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా పోటి చేసిన సువ్వారి గాంధీ జన్మదిన వేడుకలను అభిమానులు శ్రేయోభిలాషులు మధ్య ఘనంగా నిర్వహించారు. బుధవారం పట్టణంలోని బొడ్డేపల్లి పేట లో నున్న ఆయన కార్యాలయంలో అభిమానులు ఏర్పాటు చేసిన కేకును సువ్వారి గాంధీ కట్ చేసి అందరికి పంచి పెట్టారు. జన్మదిన వేడుకలకు హాజరైన అభిమానులు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సువ్వారి గాంధీ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు అభిమానులు శ్రేయోభిలాషుల కు నిరంతరం అందుబాటులో ఉండి వారి కష్ట సుఖాల్లో తోడుగా ఉంటానని అన్నారు. సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజా సేవలో ముందుకు సాగాలని ఆయన అభిమానులు ఆకాంక్షించారు.నియోజకవర్గం లోని నాలుగు మండలాల నుండి పెద్ద ఎత్తున అభిమానులు శ్రేయోభిలాషులు హాజరై ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సువ్వారి సత్యనారాయణ, సువ్వారి అనీల్, పేడాడ వైకుంఠ రావు, బొడ్డేపల్లి గోవిందరావు,పేడాడ పూర్ణారావు బొడ్డేపల్లి మన్మథ, ఎండ అప్పలనాయుడు, శ్రీను, కృష్ణ, మోహన్, ప్రశాంత్, ఆదినారాయణ, రాధా, శివ, విజయ్,నేతాజీ, అప్పన్న మాస్టారు, రాజశేఖర్, శ్రీను,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కేశవరం పార్టీ కార్యాలయం సందర్శించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



కాకినాడ జిల్లా ,జగ్గంపేట, జూలై 31 జనం రిపోర్టర్ : జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ తూర్పుగోదావరి జిల్లా మండపేట నియోజకవర్గం కేశవరం గ్రామంలో గండేపల్లి మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు కుంచే రామకృష్ణ మనవరాలు దయానా మొదటి పుట్టినరోజు వేడుకలకు హాజరై చిరంజీవి దయానాకు ఆశీస్సులు అందించారు. అనంతరం కేశవరం టిడిపి కార్యాలయంలో జ్యోతుల నెహ్రూ ను కేశవరం గ్రామ టిడిపి అధ్యక్షులు కర్రి తాతారావు, టిడిపి నాయకులు ఉండమట్ల సురేష్, ఉండమట్ల శ్రీను ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించి సరస్వతి దేవి ప్రతిమను జ్ఞాపికగా అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, క్లస్టర్ ఇంచార్జి బొల్లం రెడ్డి రామకృష్ణ, కంటిపూడి సత్యనారాయణ, కంటిపూడి రామారావు, దేవన వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులైన రైతులైన చొక్కాకుల బంధ జోలికి వస్తే తాటాతీస్తా కబ్జాదారులు దౌర్జన్యం బెదిరింపులు ఫోన్ కాల్స్..!

-అధికార యంత్రాంగం చర్యలు చేపట్టాలి తొలగిస్తే

-సాగు నీరు డ్రైనేజ్ సమస్య రైతులకు ఎంతో మేలు



శ్రీకాకుళం రూరల్ జూలై 31 జనం రిపోర్టర్ : మండలం ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఆరో వార్డు సప్త పుర కె.మన్నయ్య పేట గ్రామంలో 295-291 డ్రైనేజ్ మురికి నీరు గ్రామ కంఠం మరియు జీరాయితి కి రాకుండా ఎదురుగా పది అడుగుల దూరంలో ఉన్న 290 సర్వేనెంబర్ చొక్కాకుల బంధ ప్రభుత్వ స్థలం ఐదు ఎకరాల అరవై సెంటు లు వాటికి తరలించాలని మున్సిపల్ ఆఫీస్ కి సచివాలయానికి ఫిర్యాదు చేశాం. అలాగే రైతులందరూ సకాలంలో సాగునీరు అందడం లేదని ఐదు ఎకరాల అరవై సెంట్లు చొక్కాకుల బంధ కబ్జా కోరల్లో చిక్కి శూల్యమైంది దాన్ని తొలగించాలని జిల్లా యంత్రాంగం పలు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు గత కొద్ది రోజుల కిందట ఆర్డీవో ఎమ్మార్వో సచివాలయం సిబ్బంది స్థలాన్ని పరిశీలించారు. ప్రభుత్వ స్థలం కబ్జా గురి కావడంతో ఆగ్రం వ్యక్తం చేస్తూ కబ్జాదారులపై మండిపడ్డారు. వెంటనే వీఆర్వో కి ఎవరెవరు కబ్జా చేశారు వారి పేర్లు నమోదు చేసి నివేదిక అందజేయాలని ఆదేశిస్తూ అందులో భాగంగా డ్రైనేజ్ మురికి నీరు బంధకే తొలగించాలని కమిషనర్ కు ఆదేశిస్తామన్నారు. ఆదేశాల మేరకు సర్వేరు వీఆర్వో వీఆర్ఏ చొక్కాకుల బంధకుచేరుకుని గ్రామంలో ఉన్నటువంటి రైతులకు కబ్జాదారులు పేర్లు అడిగి తెలుసుకున్నారు.అలాగే అటు మున్సిపాలిటీకి ఇటు రెవెన్యూకు సమాన్య పూర్వలేకపోవడం వల్లే సమస్యలు పరిష్కారం అవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ ఆరోపించారు.అలాగే కబ్జాదారులు అధికారులకు దురుసుగా మాట్లాడే వారేట. అధికారులు వెళ్లిన వెంటనే ఆక్రమణదారులు చేసిన తప్పు తెలిసి కూడా గ్రామంలో ఉన్నటువంటి రైతుల మీద గ్రామస్తులు మీద పలు కుటుంబాలు దౌర్జన్యం దిగుతూ అడ్డదిడ్డంగా వాదించడం మద్యం మత్తులో గొడవలాగడం ఫోన్ కాల్స్ తో బెదిరింపులు చేస్తున్నారు. అలాంటి వారిపై జిల్లా యంత్రాంగం స్పందించి పోలీసు యంత్రాంగం చొరవతో ప్రభుత్వ స్థలం తొలగించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. అలాగే పలు కుటుంబాల కబ్జాదారులపై కఠినంగా చట్టపరమైన చర్యలు చేపట్టాలని కోరుతూ. దౌర్జన్యంతో ఎప్పుడు ఏం జరుగుతుందో రైతులు గ్రామస్తులు భయభ్రాంతులకు గురి అవు తున్నారని తెలియజేస్తూ దానికి ప్రభుత్వ అధికారులే బాధ్యత వహించాలని రైతులతో పాటు గ్రామస్తులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## అనాధలకు వికలాంగులకు దుస్తులు పంపిణీ



జూలై 31 జనం రిపోర్టర్ : ఆమదాలవలస పట్టణం లో సామాజిక కార్యక్రమాలతో ఆనందం కలుగుతుందని కృత్విక్ ఫౌండేషన్ ఫౌండర్ చిగురుపల్లి చిన్నుఅనిఅన్నారు దుంపల.జగదీశ్ స్వప్న దంపతులు సహాయం తోకృత్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుమారు 10 మంది అనాధ పిల్లలకు వికలాంగులకు బట్టలు(వస్త్రాలు ) పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు ముందు మరెన్నో విస్తృత కార్యక్రమాలు చేపట్టేటట్లు చేస్తానని తెలిపారు. ఈ కార్య క్రమంలో.పైడి. మురళి మోహన్, రాము, సాయి,రామారావు,శేఖర్, హరీష్, పాల్గొన్నారు

## ఎజెండాలోని 36 అంశాలు కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదం

-ఇటీవల మృతి చెందిన 15వ వార్డు కౌన్సిలర్ చిక్కాల అన్నమ్మ మృతికి కౌన్సిల్ సంతాపం

-పట్టణంలో కుక్కల బెడదను తొలగించాలి



రేపల్లె జూలై 31 జనం రిపోర్టర్ : స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాల్లో బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ కట్టమంగ అధ్యక్షతన జరిగింది అని సాధారణ అత్యవసర సమావేశాలకు సంబంధించి ఎజెండాలలోని 36 అంశాలను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించినట్లు మున్సిపల్ వైస్ చైర్మన్ జి ప్రశాంత్ కుమార్ తెలియజేశారు . తొలుత ఇటీవల ఇటీవల 15వ వార్డు కౌన్సిలర్ చిక్కాల అన్నమ్మ మృతి చెందడంతో ఆమె మృతికి కౌన్సిల్ సభ్యులు ఒక్క నిమిషం మౌనం పాటించి సానుభూతిని తెలియజేశారు అదే విధంగా కేరళ రాష్ట్రంలో వరదలకు చనిపోయిన మృతులకు సంతాపం తెలిపారు. 11వ వార్డు కౌన్సిలర్ మాట్లాడుతూ పట్టణంలో కుక్కల బెడద అధికంగా ఉందని పట్టణ ప్రజలు తమ పిల్లలను పాఠశాలలకు పంపేందుకు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే కుక్కల బెడదను తొలగించాలని కోరారు. మూడో వార్డు కౌన్సిలర్ చదలవాడ శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ వార్డులు డ్రైనేజీ సమస్య సిసి రోడ్డు సమస్య మంచినీటి సమస్య అధికంగా ఉందని వాటిని పరిష్కరించాలని అనేకమార్లు విన్నవించినప్పటికీ పట్టించుకోకపోవడం దారుణం అన్నారు వచ్చే కౌన్సిల్ కన్నా ఈ సమస్యలు పరిష్కారం చేయాలని ఆయన డిమాండ్ చేశారు స్పందించిన మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ తాను స్వయంగా వచ్చి సమస్యను చూసి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ కట్టమంగ ఎజెండాను రికార్డు చేశారు

## నిజాంపట్నం పోలీస్ స్టేషన్ పరిశీలించిన బాపట్ల ఎస్పీ తుషార్ డుండి



రేపల్లె జూలై 31 జనం రిపోర్టర్ : మండల కేంద్రమైన నిజాంపట్నం పోలీస్ స్టేషన్ ని బుధవారం జిల్లా ఎస్పీ తుషార్ దూడి సందర్శించారు. ఎస్పీ రాకతో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగానిసత్యప్రసాద్ సోదరుడు శివప్రసాద్ ఎస్పిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం శాలువాతో సత్కరించిశుభాకాంక్షలు తెలిపారు. ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపిన వారిలో టిడిపి నాయకులు పంతానిమురళీధర్ రావు,తాత ఏడుకొండలు, బొమ్మిడి రామకృష్ణ కేశన రామకృష్ణ, నాయుడు నరసింహుమూర్తి, నాయకులు ఉన్నారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ లా అండ్ ఆర్డర్ ను నిబంధనల ప్రకారం అమలు చేస్తామని ఎటువంటి అక్రమాలు జరిగిన చర్యలు తప్పని తెలియజేశారు

## మిషన్ 100 రోజులు అవగాహన కార్యక్రమం లో 7వ వారం జూలై 29 నుండి ఆగస్టు 2 వరకు .



కాకినాడ జిల్లా, జూలై 31 జనం రిపోర్టర్ : జగ్గంపేట, మిషన్ శక్తి 100 రోజుల అవగాహన కార్యక్రమం లో 7 వ వారం అనగా జూలై 29 నుండి ఆగస్టు 02 వరకు కమ్యూనిటీ పార్టిసిపేషన్ వీక్ (గ్రామము లో ఉన్న సంఘ సభ్యులు భాగస్వామ్యం)మహిళలు చట్టాలను మహిళలకు ,బాలికలకు,గ్రామము లో ఉన్న వారికి తెలియ జేయుటకు బుధవారం జగ్గంపేట లోనివెలుగు ఆఫీస్ లో పూర్ణిమ. మీషన్ శక్తి పై అవగాహన కల్పించారు 2021-2022 నుండి 2025 -2026 వరకు 15 ఫైనాన్స్ మిషన్ శక్తి ప్రారంభిం చబడినది ఇది మహిళా అభివృద్ధి మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ అద్వెర్యం లో పనిచేస్తుంది మహిళా సాధికారత కలిగిన సమాజాన్నిసృష్టించడమే మిషన్ శక్తి యొక్క విజన్. మహిళ జీవితంలో అన్ని రంగాల్లో విజయం సాధించడానికి వారికి సమాన అవకాశాలు ఉన్నాయి మిషన్ శక్తి మహిళలకు అవసరమైన నైపుణ్యాలను, వనరులు సమకూర్చడం కొరకు మద్దతు అందించడం , సామాజికంగా మరియు ఆర్థికంగా అట్టడుగున ఉన్న సమూహాలు భద్రతా మరియు రక్షణ కు అవసరమయ్యే మహిళలు మరియు బాలికలు అందరికి వారి సమగ్ర అభివృద్ధి ని ప్రోత్సహించడానికి తాత్కాలిక మరియు దీర్ఘకాలిక సేవలు మరియు సమాచారాన్ని అందించడం మిషన్ శక్తి లక్ష్యం రెండు విభాగాలు ఉన్నాయి 1.సంబల్: మహిళ భద్రతా మరియు భద్రత కోసం ఈ విభాగం లోకి భేటీ బచావో భేటీ పడావో నారీ అదాలత్ వస్తాయిజి 2.సామర్థ్య: మహిళల సాధికారత ఉజ్వల,స్వధర్ హెూమ్,వర్కింగ్ విమెన్ హాస్టల్ మహిళల రక్షణ, భద్రత మరియు సాధికారత ఈ మిషన్ యొక్క ముఖ్య ఉద్దేశం హింస మరియు బెదిరింపులు లేని వాతావరణం ఆర్థికంగా శక్తి మంతులనుచేయడం, నైపుణ్యాభివృద్ధి, సామర్థ్యం పెంపుదల,ఆర్థిక అక్షరాస్యత ,సూక్ష్మ రుణాలు ఇవ్వడం మొదలైన వాటిని ప్రోత్సహించడం ద్వారా మహిళలపై సంరక్షణ భారాన్ని తగ్గిచడం మహిళా కార్మిక శక్తి భాగస్వామ్యన్నీ పెంచవచ్చు. పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను తరిమివేయాలని. ఆపదలో ఉన్న మహిళలు, గృహహింసకు గురైన బాధిత మహిళలు, లైంగిక వేధింపులు, లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడం మొదలైన సామాజిక రుగ్మతలు పై ,చట్టపరమైన రక్షణ గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలియజేసారు, జగదీశ్వరి, . మండల సిబ్బంది మెడికల్ డిపార్ట్మెంట్ వారు . ప్రసన్న సూపర్వేసెర్ సునీతా మహిళలు, బాలికలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చిర్రి బాలరాజు నిరుపేద కుటుంబం కి 5000 రూపాయలు ఆర్థిక సహాయం జనసైనికులు చేతుల మీదుగా అందజేత



టి. నరసాపురం జూలై 31 జనం రిపోర్టర్ : ఏలూరు జిల్లా టి .నరసాపురం మండలం బొర్రంపాలెం గ్రామం ఒక నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు జనసైనికుల చేతులమీదుగా కుటుంబానికి అందజేత బొర్రంపాలెం గ్రామం లో జరిగినఆకస్మిక తనికీ లో గుర్తించిన బాధితురాలికి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అండగా నిలిచారు మండల అధ్యక్షుడు అడపా నాగరాజు ఆధ్వర్యంలో బొర్రంపాలెం గ్రామ జనసైనికులు చేతుల మీదుగా 5000 రూపాయల ఆర్థికసహయం మరియు 25కేజీల్ బియ్యం అందించారు ఆమె బాలరాజు కి కృతజ్ఞతలు చెప్పారు అది మన చిర్రిబాలరాజు ఔదార్యం ఆయనమంచి మనసుకు నిదర్శనం ఇది ఆయన్ని విమర్శించేవారు ఆయనకాలి గోటికి కూడా సరిపోరు అది గమనించాలి ఈ కార్యక్రమంలో బొర్రంపాలెం గ్రామ అధ్యక్షుడు కంపసాటి రమేష్ , ఇమామ్ కొండూరి ఆంజనేయులు పొట్టేళ్ల మురళీ కృష్ణ పాలగొన్నారు! ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు జై జనసేన జై చిర్రి బాలరాజు

## కలెక్టర్ ని కూడా వదలని సైబర్ నేరగాళ్లు?



వరంగల్ జిల్లా జూలై 31 జనం రిపోర్టర్ : దేశంలో సైబర్ నేరగాళ్ల దోపిడి హద్దు అదుపు లేకుండా పోతుంది. దీనిలో భాగంగా వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా పేరుతో సైబర్ నేరగాళ్లు ఫేస్‌బుక్‌లో నకిలీ ఖాతా సృష్టించారు. ఈ ఖాతాను ఉపయోగిం చుకుని పలువురి నుంచి డబ్బు వసూలు చేసేందుకు సైబర్ నేరగాళ్లు యత్నిస్తు న్నారు. కలెక్టర్ సత్య శారదా మీటింగ్ లో ఉన్నారని అర్జెంట్ గా డబ్బులు కావాలంటూ o94784977145 శ్రీలంక నంబర్ నుంచి మెసేజ్ పంపిన సైబర్ నేరగాడు డబ్బులు ఫోన్‌పే చేసి, స్క్రీన్‌షాట్ షేర్ చేయాలని కోరాడు. పలువురికి మేసేజ్‌లు పంపించారు. దీన్ని గమనించిన కలెక్టర్ సత్య శారదా తక్షణమే పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన అసలు ఫేస్‌బుక్ అకౌంట్ ద్వారా అందరిని అప్రమత్తం చేశారు. తన పేరుతో ఎవరు డబ్బులు అడిగినా ఇవ్వొద్దని కలెక్టర్ సూచించారు. పై నంబర్ మోసపూరితమైనది, దయచేసి జవాబు ఇవ్వ కండని కలెక్టర్ సూచించారు. వీలైనంత త్వరగా బ్లాక్ చేయమని కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ప్రతి ఒక్కరినీ కోరారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు సైబర్ కేటుగాళ్ల ఆటకట్టించేందుకు సిద్ధమయ్యారు.

## మొక్కజొన్న మరియు వరి పంటలను పరిశీలించిన వ్యవసాయ పరిశోధనా స్థానం పెద్దాపురం శాస్త్రవేత్తలు






కాకినాడ జిల్లా, జగ్గంపేట, జూలై 31 జనం రిపోర్టర్ : ఈరోజు కాట్రావులపల్లి మరియు గుర్రప్పాలెం గ్రామాలలో మొక్కజొన్న మరియు వరి పంటను స్థానిక వ్యవసాయ అధికారి రెడ్ల శ్రీరామ్ ఏరువాక కేంద్రం మరియు వ్యవసాయ పరిశోధన స్థానం, పెద్దాపురం శాస్త్రవేత్తలు డాక్టర్ ఏ సీతారామ శర్మ మరియు డాక్టర్ ఎం రామభద్రరాజు పరిశీలించడం జరిగింది. మొక్కజొన్న పంట వివిధ దశల్లో గమనించడం జరిగింది. మొక్కజొన్న పంటలో ముఖ్యంగా కత్తెర పురుగును గమనించడం జరిగింది ఈ కత్తెర పురుగు నివారణకు ఎమామెక్టిన్ బెంజిఎట్ 80 గ్రాములు లేదా స్పైనిటరామ్ 100 మిల్లీలు ఎకరానికి పిచికారి చేసుకోవాలని శాస్త్రవేత్తలు సూచించారు. అలాగే వరి పంటలో ఆకు ముడత పురుగును గమనించడం జరిగింది. దీని నివారణకు ఎకరానికి 8 కేజీలు చొప్పున కార్టాప్ హైడ్రోక్లోరైడ్ గుళికలను లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ పొడిమందును ఒక లీటర్ నీటికి రెండు మిల్లీలు చొప్పున లేదా క్లోరి ఫైర్ పాస్ 2 మిల్లీలు ఒక లీటర్ నీటికి కలుపుకొని పిచికారి చేసుకోవాలని సూచించారు.

## కందుల గోవిందు చౌదరిని పరామర్శించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



కాకినాడ జిల్లా, గండేపల్లి, జూలై 31 జనం రిపోర్టర్ : గండేపల్లి మండలం జడ్ రాగంపేట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కందుల గోవింద్ చౌదరి ఇటీవలే ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించుకుని హాస్పటల్ నుంచి డిశ్చార్జ్ అయ్యి ఇంటి వద్ద విశ్రాంతి తీసు కుంటున్నారు. విషయం తెలుసుకున్న జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ బుధవారం ఆయన పరామర్శించి యోగక్షేమాలు ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎస్వీఎస్ అప్పలరాజు, కందుల చిట్టిబాబు, పోతుల మోహనరావు, కందుల బాబ్జి, పాలచర్ల సత్యనారాయణ, కంటిపూడి సత్యనారాయణ, కంటిపూడి రామారావు, కంటే సురేంద్ర,, ఉండవల్లి వరప్రసాద్, కందుల విజయ్, కందుల వినయ్, కంటే రాజు, కందుల చౌదరి, కురుకూరి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు ఎమ్మెల్యే చిర్రి బాలరాజును కలిసి వరద బాధితులకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు



జీలుగుమిల్లి జూలై 31 జనం రిపోర్టర్ : ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం భరింకలపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం దగ్గర పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు కలిసి వినతి పత్రం అందజేశారు అనంతరం వరద బాధితులకు తమ వంతుగా పదివేల రూపాయలు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు గ్రామపంచాయతీ లో కంప్యూటర్ కలిసి.. మినిమమ్ టైం స్కేల్ అమలు వినతి పత్రం సమర్పించడం జరిగింది. అలాగే గ్రామపంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల తరుపున.. మొన్న జరిగిన వేలేరుపాడు మండలం పెద్ద వాగు ముంపు వరద బాధితులకు తమ వంతు 10,000 /- రూపాయల ఆర్థిక సహాయం ఎమ్మెల్యే కి అందించారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సమస్యను అధికారులు దృష్టికి తీసుకెళ్తానని ఆయన హామీ ఇచ్చారు

## పాడి గేదెలకు.. బాణాలు దెబ్బ



వి.ఆర్.పురం, జూలై 31 జనం రిపోర్టర్ : పాడి గేదెలకు బాణాలు వేస్తే పాడి రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని , పశువుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని మండల యాదవ సంఘం అధ్యక్షుడు మోడం నరేష్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని గొల్లగూడెం గ్రామానికిచెందిన మోడెం భద్రరావు సంభందించిన మూడు పాడి పశువు లకు గుర్తు తెలియని వ్యక్తులు బాణాలు వేశారని పాడి గేదెలు తీవ్ర గాయాలయ్యాయని అన్నారు. విషయం తెలిసిందే తడవుగా వెంటనే పశు వైద్య అధికారి వారిని సంప్రదించగా వారి సిబ్బంది తో ఘటన స్థలానికి చేరుకొని గాయాలపాలైన పాడి పశువులకు వైద్యం అందించారు. అనంతరం రైతు మోడెం నరేష్ మాట్లాడుతూ రైతు పాడి పశు వులను తన ఇంట్లో మనిషిలా చూస్తామని అలాంటి పాడి పశువులు పట్ల ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు. వెంటనే స్పందించి వచ్చిన వెటర్నరీ ఆసుపత్రి సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో గ్రామస్తులు, కట్టిబొయిన వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి అనుమానస్పద మృతి



ఏలేశ్వరం, జూలై 31 జనం రిపోర్టర్ : ఏలేశ్వరం మండలంలోని సి రాయవరం గ్రామంలో నీటి కుంటలో అనుమానాస్పద మృతదేహం లభ్యమయింది. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో ప్రత్తిపాడు సిఐ కే శేఖర్ బాబు, అన్నవరం ఎస్ ఐ ఎం కిషోర్ సంఘటన స్థలానికి చేరుకుని వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ మేరకు వారు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సి.రాయవరం గ్రామానికి చెందిన మార్కండేయ పురంలో నివాసముంటున్న మృతుడు గజ్జి అప్పన్న (60)గా గుర్తించామన్నారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు. కృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రతిపాడు ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మృతునికి భార్య గజ్జి అనంతలక్ష్మి,ఒక కుమార్తె, ఒక కుమారుడు జగదీష్ ఉన్నారన్నారు.మృతుడి నుదుటిపై మెడపై గాయాలతో నీటి గుంటలో పడి ఉండడం స్థానికులు చూసి పోలీసువారికి సమాచారం తెలిపారు అన్నారు. సంబంధిత కుటుంబీకులను వివరాలు అడగగా వారు అనుమానాస్పద మృతిగా చెప్పడ మైనదని దానికనుగుణంగా పోలీసు వారి విచారణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## వాళ్లు సమస్యల పరిష్కారానికి హామీ

### ఎమ్మెల్యే వరపుల సత్య ప్రభ రాజా



ఏలేశ్వరం, మండలంలోని జూలై 31 జనం రిపోర్టర్ : తిరుమాలి గ్రామంలో ఉన్న పలు సమస్యలను ప్రత్తిపాడు నియోజ కవర్గం శాసనస భ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజాకు ఆ గ్రామం యూత్ లీడర్ కోరుకొండ నూకరాజు వివరించారు. ఈ సందర్భంగా నూకరాజు మాట్లాడుతూ గ్రామంలో ప్రధానంగా రహదారి నిర్మాణానికి తగు చర్యలు తీసుకోవాలని శాసన సభ్యురాలు సత్యప్రభ రాజా ను కోరినట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా గ్రామంలో డ్రైనేజ్ వ్యవస్థ, రైతులకు సాగునీరు ఎద్దడి లేకుండా చేయాలని. తదితర సమస్యలను ఆమె దృష్టికి తీసుకువచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ సమస్యలపై తొందరలోనే పరిష్కరిస్తానని శాసన సభ్యురాలు హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట ఎంపీటీసీ పసల సూరిబాబు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

## సర్పంచ్ సెక్రటరీ ఆధ్వర్యంలో అల్లం చర్ల కొత్తగూడెం పంచాయతీ లో డ్రైనేజీ క్లీనింగ్ పనులు ప్రారంభం



టి. నరసాపురం జూలై 31 జనం రిపోర్టర్ : ఏలూరు జిల్లా టీ నర్సాపురం మండలం అల్లంచర్ల పంచాయతీ కొత్తగూడెం గ్రామంలో డ్రైనేజీ క్లీనింగ్ పనులు ప్రారంభించారు గ్రామం మొత్తం బ్లీచింగ్ పౌడర్ తో దోమల నివారణ చర్యలు చేపట్టారు గ్రామం అంతట పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకుంటున్నారు అలాగే మంచినీటి సమస్య లేకుండా వర్షాకాలం కారణంగా దోమల నివారణ చర్యలు తీసుకుంటున్నారు అలాగే జ్వరాలు రాకుండా మురికినీటిని దూరంగా ఉండే విధంగా డ్రైనేజీలు క్లీనింగ్ చేస్తున్నారు, గ్రామం అంత పరిశుభ్రంగా ఉండేవిధంగా ప్రభుత్వ స్కూల్ దగ్గర ఎక్కడ కూడా మురికినీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకుంటున్నారు లాగేసిన త్రాగేసిన కొబ్బరి బొండాలు నీళ్లు నిలవ ఉండే ప్రదేశాలను గుర్తించి శుభ్రం చేస్తున్నారు పంచాయతీ సిబ్బంది దూరంగా పడేస్తున్నారు, గ్రామం మొత్తం శానిటైజేషన్ చేసి ప్రతి ఇంటింటికీ వెళ్లి బ్లీచింగ్ పౌడర్ తో శానిటేషన్ చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ నారిని వెంకటరావు, సెక్రెటరీ రామకృష్ణ, గ్రామ జనసైనికులు కొప్పుల కృష్ణ, చొప్ప శ్రీహరి, పేరా బత్తుల విగ్నేశ్వర రావు, కలిసెట్టి సాయి ప్రదీప్, కొలగాని జోహార్, పెద్దింటి చంటి, గ్రామస్తులు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## రాష్ట్రంలో స్పోర్ట్స్ స్కూల్స్ ను అభివృద్ధి చేయాలి, అసెంబ్లీలో ప్రసంగించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్....

-రాష్ట్రంలో స్పోర్ట్స్ స్కూలు అభివృద్ధి చేయాలి...

-గతంలో కాంగ్రెస్ సర్కారు ఎంకరేజ్ చేసినందుకే గుత్తా జ్వాల సానియా మీర్జా వంటి క్రీడాకారులు తయారయ్యారు....

-రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్



రామగుండం జూలై 31 జనం రిపోర్టర్ : క్రీడాకారులను ప్రోత్సహించాలని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన అసెంబ్లీలో మాట్లాడుతూ. ప్రస్తుతం ఉన్న స్పోర్ట్స్ స్కూల్లో ఇంటర్ వరకే చదివిస్తున్నారని స్కూల్ నుంచి బయటకు వెళ్లగా వారిని పట్టించుకోవడం లేదన్నారు, క్రీడాకారులను మోడల్స్ సాధించడానికి అవసరం ఆర్థిక సహాయం అందించాలని కోరారు. పాఠశాల స్థాయి నుంచి క్రీడాకారులకు గుర్తించాలని, వారు ఎదిగేందుకు ప్రభుత్వం నుంచి సహాయం చేయాలన్నారు. గతంలో కాంగ్రెస్ సర్కార్ అలా ఇంక్రీజ్ చేసినందుకే సోనియా మీర్జా లాంటి క్రీడాకారులు తయారయ్యారని గుర్తు చేశారు. ప్రభుత్వం ప్రవేటు స్కూల్లో స్పోర్ట్స్ పీరియడ్ కచ్చితంగా జరిగేలా చూడాలన్నారు. గ్రౌండ్ లేని స్కూల్ పై, పీటీలు లేని స్కూల్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. రామగుండం నియోజకవర్గంలో క్రీడా ప్రాంగణని ఏర్పాటు చేయాలని సర్కార్ ను కోరారు. కరీంనగర్ లో ఉన్న స్టేడియం ని అంతర్జాతీయ స్థాయి డెవలప్ చేయాలని కోరారు.

## ఇసుక అక్రమ రవాణా నివారణకు పటిష్ట చర్యలు...

-పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరించాలి....

-ఐబి అతిథి గృహం ఆధునీకరణ పనులు నెల రోజులలో పూర్తి చేయాలి....

-మంథనిలో విస్తృతంగా పర్యటించిన జిల్లా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష....



రామగుండం జూలై 31 జనం రిపోర్టర్ : మండలంలో అక్రమ ఇసుక రవాణాకు పట్టిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని మండలంలోని వెంకటాపూర్ ,అడవి సోమనపల్లి గ్రామాలలో ఉన్న ఇసుక రీచ్ లను, మంథని పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని, పురపాలక శాఖ కార్యాలయాన్ని, డిప్యూటీ ఇంజనీర్ పంచాయతీరాజ్ శాఖ కార్యాలయాన్ని, ఐబీ అతిథీ గృహాన్ని పరిశీలించారు.మండలంలోని ఇసుక రీచ్ ల వద్ద కట్టిన ట్రెంచ్ లను కలెక్టర్ పరిశీలించి అక్రమ ఇసుక రవాణా నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పంచాయతీరాజ్ డిప్యూటీ ఇంజనీర్ కార్యాలయం ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మండలంలో పెండింగ్లో ఉన్న ధరణి దరఖాస్తులను పరిష్కరించాలని, తహసిల్దార్ కార్యాలయం ఆధునికరణ కు ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ సూచించారు. ఐబి అతిథి గృహంలో రిన్నోవేషన్ పనులను పరిశీలించిన కలెక్టర్ పెండింగ్ పనులు నెల రోజుల వ్యవధిలో పూర్తి చేయాలని సంబంధిత ఏజెన్సీలను ఆదేశించారు. మంథని పట్టణంలోని పురపాలక కార్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్ తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ క్రింద ప్రతిపాదించిన అభివృద్ధి పనులపై రివ్యూ నిర్వహించారు. మంత్రి సూచనల మేరకు మంథని పట్టణంలో నూతన పురపాలక కార్యాలయం, వెజ్ ,నాన్ వెజ్ మార్కెట్, డంపింగ్ యార్డ్ నిర్మాణానికి సంబంధించి అనుమతులు డి.టి.సి.పి (డైరెక్టర్ టౌన్ ప్లానింగ్ కంట్రీ ప్లానింగ్) నుంచి త్వరితగతిన సాధించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ చైర్ పర్సన్ రమా దేవి, మంథని రెవెన్యూ డివిజన్ అధికారి వి.హనుమాన్ నాయక్, తహసిల్దార్ రాజయ్య, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్వామి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేత హర్షం వ్యక్తం చేసిన జనసేన మండల అధ్యక్షుడు గుణపర్తి చిన్ని



పోలవరం జూలై 31 జనం రిపోర్టర్ : ఏలూరు జిల్లా పోలవరం మండలం స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో చదువుతున్న ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉచిత పుస్తకాలు పంపిణీకి కార్యక్రమం ప్రిన్సిపాల్ కే ,సజిని ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జనసేన పోలవరం మండల అధ్యక్షులు గునపర్తి చిన్ని, సీనియర్ నాయకులు కొణతాల ప్రసాద్ చేతులు మీదుగా విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు.. ప్రభుత్వ విధివిధానాలు బడుగు బలహీన నిరుపేద విద్యార్థులకు ఎంతో ప్రోత్సాహంగా ఉన్నాయని కాలేజీలో చదివే ఒక్కో విద్యార్థికి పాఠ్యపుస్తకాలతో 6 వైట్, రూల్ నోట్స్ చొప్పున ఇవ్వడం జరుగుతుందని పోలవరం లో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదువుతున్న 110 మంది విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్నామని ప్రిన్సిపాల్ కే సజిని తెలిపారు. ఈ సందర్భంగా జనసేన మండల అధ్యక్షులు గునపర్తి చిన్ని మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇంటర్ విద్యార్థులకు కూడా ఉచితంగా బుక్స్ అందజేస్తామని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ఇంటర్ విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేస్తున్నారన్నారు. ఇంటర్మీడియట్ బుక్స్ బయట కొనుగోలు చేయాలంటే ఎంతో ఖర్చవుతోందని ప్రభుత్వ కాలేజీల్లో చదివేవారికి అది భారం కాకూడదని విద్యార్థులు ఆర్థిక భారం లేకుండా ప్రభుత్వం ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేస్తున్నాయన్నారు.. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పోలవరం మండల ఉపాధ్యక్షులు తెలగం శెట్టి రాంప్రసాద్,వనిమిరెడ్డి సీతయ్య ,బండి బాబి ,వుడతా గణేష్, పల్లపు శ్యామేలు, సిహెచ్ ప్రసాద్, వరాడి సత్తిబాబు, అశోక్, జి మని, లోవిశెట్టి వీరబాబు ,నాగేంద్ర, చెంచాని ప్రసాద్, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు..

## వరద బాధిత కుటుంబాలకు "కోటి రూపాయలు పంపిణీ"

- మండల వ్యాప్తంగా కోటి రూపాయలు పంపిణీ జరిగింది

- ప్రత్యేక ఆర్థిక సహాయ" సొమ్ము ఒక్కో కుటుంబానికి రూ.3000/-



వి.ఆర్.పురం, జూలై 31 జనం రిపోర్టర్ : నోడల్ అధికారి రంపచోడవరం సబ్ కలెక్టర్ ఎస్ ప్రశాంత్ కుమార్ ఆదేశాల మేరకు వరదభాదిత కుటుంబాలకు ప్రభుత్వం ద్వార ప్రత్యేక్య ఆర్థిక మూడువేల రూపాయలు అందించడం జరిగిందని మండల తహసిల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ అన్నారు . మండలం లోని పెదమట్ట పల్లి(915) చిన్నమట్టపల్లి(1216) ములకనపల్లి(655) కుందులూరు(503) పంచాయతీలు హేబిటేషన్స్ లలో కార్డుఉన్నవారు, కార్డులు లేని 3,289 కుటుంబాల వారికి "ప్రభుత్వ ప్రత్యేక ఆర్థిక సహాయ" సొమ్ము ఒక్కో కుటుంబానికి రూ.3000/- చొప్పున 1,00,00,000/- (కోటి రూపాయలను) వరద బాధితులకు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.మండల పరిధిలోని వడ్డిగూడెం, విఆర్ పురం, ధర్మ తాళ్ల గూడెం లలో 1939 కుటుంబాల వారికి రైస్ పంపిణీ జరుగుచున్నదని అన్నారు. దీంతో పాటుగా వరద ఉచిత బియ్యం ఒక్కో కుటుంబానికి 25 కేజీల చొప్పున మండలంలోని మిగిలి ఉన్న గ్రామాలకు రేపు గురువారం ఉచిత వరద బియ్యం పంపిణీ మొదలవుతుందని అన్నారు. ఇప్పటికే పామాయిల్, కందిపప్పు, కూరగాయలు రావలసి ఉన్నదని అవికూడా రాగానే పంపిణీ చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమం లో పెదమట్ట పల్లి సర్పంచ్ పిట్ట రామారావు, వైస్ ఎంపిపి కారం లక్ష్మి, వెటర్నరీ డాక్టరు రాజేశ్వరి,సచివాలయం సిబ్బంది , ఫ్లడ్ కమిటీల సమక్షంలో పంపిణీ చేయుట జరిగినదని అన్నారు.

# నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ)లో గోలివాడ ప్రసన్న కుమార్ చేరిక....




రామగుండం **జూలై 31 జనం రిపోర్టర్ :** రామగుండం నియోజకవర్గ మాజీ బీఎస్పీ పార్టీ ఇంచార్జ్, కాంగ్రెస్ సేవాదళ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ అధ్యక్షులు గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర, హైదరాబాద్ లోని ఎన్సీపీ పార్టీ కార్యాలయంలో నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఎన్సీపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్ సమక్షంలో, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సునీల్ జాదవ్ గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్రకు ఎన్సీపీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మేకల శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ. "గోలివాడ ప్రసన్న కుమార్ లాంటి నాయకుడు ఎన్సీపీ పార్టీ లో చేరడం పార్టీకి స్థానికంగా బలం చేకూరుతుందని, ప్రజా సేవ చేయాలని ఆలోచన కల్గిన యువ నాయకులకు నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ ఆహ్వానం పలుకుతుందని, పార్టీలో చేరే నాయకులకు సముచిత గౌరవం లభిస్తుందని అన్నారు. ఈ ఈ సందర్భంగా గోలువాడ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ ఈ బాధ్యతను నాకు అప్పగించినందుకు పార్టీకి ఎల్లవేళలా కృషి చేస్తానని అలాగే నాకు సహకరించిన, పెద్దలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని అన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా ఆటో జేఏసి నాయకులను ,కార్యకర్తలను అరెస్టు చేసిన పోలీసులు....

-అరెస్టు చేసిన ఆటో నాయకులను కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలి.....

-ఉధృతంగా మారిన ఆటో యూనియన్ల జెఏసి....




రామగుండం **జూలై 31 జనం రిపోర్టర్ :** అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం మంగళవారం అర్ధరాత్రి నుండే రాష్ట్ర వ్యాప్తంగా ఆటో జేఏసి నాయకులను, కార్యకర్తలను అరెస్టు చేసిన పోలీసులు అరెస్టు చేసిన ఆటో నాయకులను కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలి, తెలంగాణ రాష్ట్రఆటో యూనియన్ల జెఏసి అధ్యక్షులు మంద రవికుమార్. వందలాది మంది ఆటో డ్రైవర్లు ఒక్కసారిగా అసెంబ్లీ ముందు ప్రత్యక్షమై, నిరసన కార్యక్రమం తెలియచేస్తుండగా వెంటనే పోలీసులు నాయకులను, కార్యకర్తను చదరగొట్టి ముఖ్యమైన నాయకులను అరెస్టు చేసి, హైదారాబాద్ గోషామహల్ శైనయత్ గంజ్ పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగినది.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్ మాట్లాడుతూ. అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని రేపు ఎల్లుండి గురువారం,శుక్రవారం జరిగే రెండు రోజుల అసెంబ్లీ సమావేశాల్లో ఆటో కార్మికుల కోసం ప్రత్యేక బడ్జెట్ వేయి కోట్ల రూపాయలను కేటాయించాలని ,అలాగే ఆత్మహత్య చేసుకున్న ఆటో డ్రైవర్ కుటుంబాలకు 25 లక్షల రూపాయలు చెల్లించాలని, 8000 ఉన్న ఇన్సూరెన్స్ ను వెయ్యి రూపాయలకు తగ్గించాలని, ప్రత్యేక ఆటో కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి దార మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాతంగి శివరాజ్, రాష్ట్ర కార్యదర్శి వేల్పుల నరేష్, పెద్దపల్లి జిల్లా ఇంచార్జీ కాసిపేట రాజయ్య, రామగుండం కార్పోరేషన్ ఇంచార్జీ ఆంబాల శంకర్, డ్రైవర్స్ యండి ముక్తర్, కాసు శ్రీనివాస్,గట్ల వీరస్వామి, తిరుపతి, భద్రయ్య, చారి,మహేందర్, ప్రసాద్, జితెందర్ తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రభాషిణి- రాఘవేందర్ రెడ్డి పదవీ విరమణ సన్మాన సభ





హసన్ పర్తి మండలం **జూలై 31 జనం రిపోర్టర్ :** మండల కేంద్రంలోని ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యా యురాలుగా పనిచేస్తూ గత 35 సంవత్స రములుగా విద్యారంగానికి విశిష్ట సేవలు అందించి ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులను ఉత్తమ భావిభారత పౌరులుగా తీర్చిదిద్ది ,హనుమకొండ జిల్లా లో ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డులు పొంది బుధవారం పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దామెర మండల విద్యాశాధికారి రమాదేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఈఓ రమాదేవి మాట్లాడుతూ మాదాటి ప్రభాషిణి విద్యార్థులకు చేసిన సేవలను కొనియాడారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,బంధుమిత్రులు పదవీ విరమణ చేస్తున్న మాదాడి ప్రభాషిణి దంపతులను ఘనంగా పుష్పగుచ్ఛాలు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# నైపుణ్యం గల ఉద్యోగి కి ఉద్యోగ విరమణ తో విరామం కాదు



హసన్ పర్తి మండలం **జూలై 31 జనం రిపోర్టర్ :** నైపుణ్యం గల ఉద్యోగికి ఉద్యోగ విరమణతో విరామం కాదని కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అన్నారు, బుధవారం విశ్వవిద్యాలయ సెనెట్ హాల్ లో బిల్డింగ్ డివిజన్ కు సంబంధించిన ఇంజనీర్ భవాని ప్రసాద్, ఉద్యోగ విరమణ సమావేశం లో ముఖ్య అతిదిగా విచేసి ప్రసంగించారు, రోజు రోజుకు ఉద్యోగుల సంఖ్య తగ్గుతుంది అని వాపోయారు, ఉద్యోగ విరమణ ఉద్యోగుల అంకిత భావం, క్రమశిక్షణ, పట్టుదల నేటి తరం ఉద్యోగులు నేర్చుకోవాలి అన్నారు, అనంతరం విశ్వవిద్యాలయ పక్షానా రిజిస్ట్రార్ ఆచార్య పి. మల్లారెడ్డి, ఫైనాన్సు ఆఫీసర్ తోట రాజయ్య శాలువా, జ్ఞాపిక, పుష్పగుచ్చాలతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు ఆచార్య బి.సురేష్ లాల్, అభివృద్ధి అధికారి ఆచార్య ఎన్.వాసుదేవ రెడ్డి, ఆచార్య టి.మనోహర్ తో పాటు బోధనా, బోధనేతర సిబ్బంది, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు, ప్రజా సంబంధాల అధికారి డాక్టర్ వల్లాల పృథ్వీ రాజు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తింపు సంఘం గా నాలుగు సంవత్సరాలు ఇవ్వాల్సిందే....

-గుర్తింపు పత్రం ఇవ్వకున్నా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటియుసి కృషి చేస్తుంది....

-బొగ్గు ఉత్పత్తి పై ఉన్న శ్రద్ధ రక్షణ పై లేదు....

-ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య....



రామగుండం **జూలై 31 జనం రిపోర్టర్ :** సింగరేణి పరిరక్షణ కోసం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి కట్టుబడి ఉందని, అన్ని యూనియన్ లను కలుపుకొని ఏఐటియుసి పోరాటం చేస్తుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పేర్కొన్నారు. బుధవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్లో జరిగిన ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ. సింగరేణి లో ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా జూలై 1న. హైదరాబాద్ లో జరిగిన సమావేశంలో బిఎంఎస్ మినహా అన్ని యూనియన్ లు హాజరైనాయని, ఇట్టి సమావేశంలో అన్ని యూనియన్ లు కలిసి సింగరేణి సంస్థ రక్షణ కోసం, బొగ్గు గనుల వేలానికి వ్యతిరేకంగా పోరాడుతామని అన్నారని, కాని జూలై 5న. జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద జరిగిన ధర్నా లో ఏఐటియుసి పాల్గొందని, కొన్ని యూనియన్ పాల్గొన్నప్పటికీని, మరికొన్ని యూనియన్ లు పాల్గొన లేదని ఆయన అన్నారు. 1945 కు ముందు సింగరేణి కాలరీస్ ప్రైవేటు లో ఉంటె, ఏఐటియుసి పోరాటం చేసి, ప్రభుత్వ రంగ సంస్థ గా మార్పు చేయించడం జరిగిందని ఆయన అన్నారు. సింగరేణి లో కార్మికుల హక్కుల కోసం పోరాడుతున్న ఏఐటియుసి తోనే సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన అన్నారు. సింగరేణి లో గుర్తింపు సంఘం కాలపరిమితి కొన్ని యూనియన్ లు రెండు సంవత్సరాలు ఉండాలని అంటున్నాయని, గతంలో గెలిచిన సంఘం నాలుగు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల ఉన్న నోరు మెదపని కొన్ని సంఘాలు, ఏఐటియుసి గెలవగానె రెండు సంవత్సరాలు అంటున్నారని ఆయన విమర్శించారు, ఏఐటియుసి పోరాటం వల్లనే సింగరేణి లో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగాయని, ఎన్నికల ముందు నాలుగు సంవత్సరాల కాలపరిమితి ఉండాలని ఒప్పుకొని ఇపుడు రెండు సంవత్సరాల కాలపరిమితి ఉండాలని అనడం సరైంది కాదని, నాలుగు సంవత్సరాల కాలపరిమితి ఉండాలని ఏఐటియుసి డిమాండ్ చేస్తుందని ఆయన అన్నారు. ఎన్నికలు జరిగి ఏడు నెలల గడిచినా గుర్తింపు పత్రం ఇప్పటి వరకు యాజమాన్యం, ప్రభుత్వం ఇవ్వకున్నా కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని ఆయన అన్నారు. అదేవిధంగా సింగరేణి లో ఏఐటియుసి గెలిచిన తరువాత చదువు కున్న కార్మికులకు, ఉద్యోగులకు 1200 పోస్టులు ఖాళీగా ఉంటే భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ లు ఇప్పించడం జరిగిందని, అందులో కొన్ని పరీక్షలు నిర్వహించడం జరిగిందని, ఇంకా కొన్ని పోస్ట్ లకు పార్లమెంటు ఎన్నికల వల్ల ఆలస్యం జరిగిందని, వాటికి పరీక్షలు నిర్వహిస్తారని ఆయన తెలిపారు. కంపెనీ లో గత పది సంవత్సరాలుగా పాత యంత్రాలతో పనులు చేపట్టడం వల్ల ప్రతి సారి బ్రేక్ డౌన్ జరిగి కార్మికులు ఇబ్బందులు పడ్డారని, ఏఐటియుసి కృషి తో యాజమాన్యం తో మాట్లాడి కొత్త ఎస్.డి.ఎల్, ఎల్.హెచ్.డి లను తెప్పించడం జరిగిందని, ఇంకా కొన్ని రావాల్సి ఉందని ఆయన అన్నారు. కార్మికుల కు నాసి రకం బూట్లు ఇవ్వడం వల్ల రెండు నెలలకి ఖరాబు అవుతున్నాయని కార్మికులు అంటే కొత్త బూట్లు నాణ్యమైన వి ఇవ్వాలని జూలై 19న.జరిగిన రక్షణ సమావేశంలో ఏఐటియుసి అడుగగా ఆగస్టు లోపు నాణ్యమైన బూట్లను ఇస్తామని డైరెక్టర్ ఫా ఒప్పుకోవడం జరిగిందని ఆయన అన్నారు. సింగరేణి లో జరుగుతున్న ప్రమాదాలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, కార్మికులను, సూపర్వైజర్ లను కారణం లేకుండా బాధ్యులను చేయరాదని ఆయన అన్నారు. గుర్తింపు పత్రం రాకపోయినా ఏఐటియుసి కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్, బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్, ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ.గౌస్, నాయకులు ఎస్ వెంకట్ రెడ్డి, దొంత సాయన్న, పి.నాగేందర్, గుర్రం ప్రభుదాస్, బలుసు రవి, బండి మల్లేశ్ , వేముల అశోక్, ఆకునూరి శంకరయ్య, పులి రవి, బుడిమె సమ్మయ్య, కుక్కల శ్రీనివాస్, పొన్నం రంజిత్, పోతుగంటి వెంకటేష్, ఆఫీసు కార్యదర్శి తొడుపునూరి రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ కి అందించిన సేవలు అమోఘం...

-కుటుంబ సభ్యులతో కలిసి జీవితం ఆనందంగా గడపాలి...

-అధికారులకు, సిబ్బందికి ఎల్లప్పుడూ అండగా ఉంటాం...

-పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్....



రామగుండం **జూలై 31 జనం రిపోర్టర్ :** పోలీస్ శాఖ నందు సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన ముగ్గురు ఎస్ఐ లను బుదవారం రామగుండం పోలీస్ కమీషనర్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమంలో రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ పాల్గొని పదవీ విరమణ పొందుతున్న ముగ్గురు పోలీసు అధికారులను వారి కుటుంబ సభ్యుల తో కలిసి శాలువా, పూలమాలతో సత్కరించి జ్ఞాపిక అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు. పదవీ విరమణ పొందిన ఎం. రాజేంద్ర ప్రసాద్ సబ్ ఇన్స్పెక్టర్.1981 సంవత్సరంలో పోలీసు డిపార్ట్మెంట్ లోకి కానిస్టేబుల్ గా ఎంపికై అంచలంచలుగా ఎదిగి 43 సంవత్సరముల 14 రోజులు విధులను నిర్వర్తించడం జరిగింది. దత్తు ప్రసాద్ శర్మ సబ్ ఇన్స్పెక్టర్ ,1982 సంవత్సరంలో పోలీసు డిపార్ట్మెంట్ లోకి కానిస్టేబుల్ గా వచ్చి అంచలంచలుగా సర్వీసులోని 41 సంవత్సరముల 11 నెలల, 8 రోజులు విధులను నిర్వర్తించడం జరిగింది. అబ్దుల్ సత్తార్ ఎస్ ఐ, 1983 సంవత్సరంలో పోలీసు డిపార్ట్మెంట్ లోకి కానిస్టేబుల్ గా వచ్చి అంచలంచలుగా సర్వీసులోని 41 సంవత్సరముల 29 రోజులు విధులను నిర్వర్తించడం జరిగింది. ఈ సందర్భంగా సిపి గారు మాట్లాడుతూ. గతంలో పోలీసు వ్యవస్థ అత్యంత క్లిష్ట పరిస్థితుల నందు సంఘవిద్రోహశక్తులతో పోరాడి, కీలకంగా విధులను నిర్వర్తించి ప్రస్తుతం పోలీసు వ్యవస్థ ప్రశాంతంగా ఉండడానికి గల కారణమైన అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. సుదీర్ఘ కాలం పాటు పోలీసు వ్యవస్థను సేవలందించి పదవీ విరమణ పొందుతున్నందుకు ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలను పోలీసులు సక్రమంగా విధులను నిర్వర్తించడానికి కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతగానో ఉంటుందని, వారి తోడ్పాటు వల్లనే విధులను నిర్వర్తించి ఉన్నత స్థానాలకు ఎదగగలరని తెలియజేశారు. పదవీ విరమణ పొందిన తర్వాత వచ్చే ప్రయోజనాలను త్వరగా అందించాలని సిబ్బందికి తెలియజేశారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో తమ శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో, సుఖసం తోషాలతో ఆనందంగా గడపాలని సూచించారు. తమ ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు. ఎటువంటి అవసరం ఉన్న కమీషనరేట్ పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. పదవి విరమణ పొందిన అధికారులను ప్రభుత్వ వాహనంలో ఇంటి వరకు సాగనంపడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి అడ్మిన్ సి.రాజు, గోదావరి ఖని ఏసీపీ రమేష్, పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ మంచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాష్, జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్, టాస్క్ ఫోర్ సి ఏ సి పి మల్లారెడ్డి, సి సి ఎస్ ఏ సి పి వెంకటస్వామి, ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, ఎఆర్ ఎసిపి ప్రతాప్, సురేంద్ర, ఏఓ అశోక్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు దామోదర్, మల్లేషం, శ్రీనివాస్, మధు, వామన మూర్తి, సూపరింటెండెంట్ లు ఇంద్ర సేనా రెడ్డి, సంధ్య, మనోజ్ కుమార్, సిసి పవన్ రాజ్, గౌస్ రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లా కుంట పోచలింగం, స్వామి, పదవి విరమణ అధికారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# అదనపు వైద్యులు అందుబాటులో అన్నారు

– రేఖపల్లి వైద్య అధికారి అనిల్ కుమార్

– మూడు 104 వాహనాలు అదనంగా అందుబాటులో వున్నాయి

– ప్రతి సచివాలయం లో హెల్త్ క్యాంపు లు

– రేకపల్లి లో మూడు చోట్ల హెల్త్ క్యాంపు



వి.ఆర్.పురం **జూలై 31 జనం రిపోర్టర్ :** రంపచోడవరం డివిజన్ నుండి రేఖపల్లి, జీడిగుప్ప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మూడు 104 వాహనాలు ద్వారా ముగ్గురు డాక్టర్ లు ముగ్గురు డిఇవో లు ముగ్గురు డ్రైవర్స్ వచ్చి వరద బాధిత గ్రామాలలో మెడికల్ హెల్త్ క్యాంపు లు ద్వారా ప్రజలు కు సేవలు అందిస్తున్నారని రేఖపల్లీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టరు అనిల్ కుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని అన్ని సచివాలయం లో హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నమని అదనంగా రంపచోడవరం నుండి వచ్చిన వైద్యులు పదిరోజులు పాటు అందుబాటులో ఉంటారని అన్నారు.అన్ని గ్రామాల్లో ఒకే సారి పంతొమ్మిది క్యాంపులు నిర్వహించినట్లు పేర్కొన్నారు. అలాగే ప్రతి వరద గ్రామలో ఈ పది రోజులు పాటు మూడు 104 వారిసేవలు అందిస్తారని అన్నారు. క్లోరిన్ టాబ్లెట్స్ కూడా అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఈ క్యాంపుల్లో బీపీ లు షుగర్ టెస్టులు మలేరియా టెస్టులు చేసి మందులు ఇవ్వడం జరిగిందని అన్నారు. రోజుకు సుమారు నుండి మూడువందల వరకు పెసెంట్లను చూస్తున్నామని, అలాగే ప్రతి గ్రామము లో ప్రజలు కు క్లోరైన్ టాబ్లెట్స్ ఇవ్వటం జరుగుతుంది.ఈ కార్యక్రమం భద్రకాళి, హెచ్ వి పున్నమ్మ, హెల్త్ అసిస్టెంట్స్ శ్రీనివాస్,బజారు సత్యనారాయణ రామారావు ఏ.యన్.యం లు చంద్రమ్మ ,భూబామ్మ, భీమమ్మ, శ్రీవిద్య వెంకట లక్ష్మి, అమ్మాజీ ,ఏం ఎల్ హెచ్ పి లు మంగ, సురేష్ పవన్ పోషమ్మ, అనూష, ఆశలు అనిత, మౌనిక, మంజు, అలివేలు, సుజాత, వెంకమ్మ, కుమారి ,విజయ ,నూతన రాధ, సంధ్య, కన్నమ్మ, సంధ్యరాని తదితరులు పాల్గొన్నారు

# రేషన్ కార్డులు లేని కొత్త కుటుంబాలకు కూడా వరద పరిహారాన్ని ఇవ్వండి

-సిపిఎం విఆర్ పురం మండల కమిటీ డిమాండ్



వి ఆర్ పురం, **జూలై 31 జనం రిపోర్టర్ :** వరదల్లో అన్ని కుటుంబాలు వరద బారిన పడి అవస్థలు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం ఇప్పుడు తక్షణ సహాయం క్రింద 3000, వేల రూపాయలను పంపిణీ చేస్తున్నదని అట్టి పంపిణీ విషయంలో అందరికీ న్యాయం జరిగేలా చూడాలనిఎంపిపి కారం లక్ష్మి సిపిఎం విఆర్ పురం మండల కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. బుధవారం నాడు ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఒక ప్రకటనను విడుదల చేసింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పూనెం సత్యనారాయణ మాట్లాడుతూ ప్రస్తుతం అధికారులు గ్రామాలలో వరద బాధిత కుటుంబాలకు మూడువేల రూపాయలు పంపిణీకి శ్రీకారం చుట్టారని అయితే రేషన్ కార్డుల ప్రాది పదికిన ఇస్తున్నారని వారికి ఇస్తూనే ఇటీవల కొంత కాలంగా పెళ్లిళ్లయి కుటుంబాలుగా ఉన్నటువంటి వారికి కూడా ఈ వరదల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారని వారికి రేషన్ కార్డులు లేవని అందుకని వారిని కూడా వరద బాదిత కుటుంబాలుగా గుర్తించి వారికి ప్రభుత్వం తక్షణ సహాయం 3000వేల రూపాయలను ఇప్పుడే పంపిణీ చేయాలని అన్నారు వారికి వెనకాల ఇ స్తామని చెప్పటం అంటే అది సాధ్యపడదని వారికి కూడా వెంటనే వీరితోపాటు 3000 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించాలని డిమాండ్ చేశారు ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో చిన్నమట్టపల్లి ఎంపీటీసీ పూనెం ప్రదీప్ కుమార్ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సోయం చినబాబు ,నాయకులు పంకు సత్తిబాబు, వడ్లాది రమేష్ ,గుండెపూడి లక్ష్మణరావు తోడంరాజు ఆత్మకూరి కాంతారావు తుర్రంబాబూరావు, కారం సత్తిబాబు, కారం సుందరయ్య ఆసు లక్ష్మయ్య సుబ్బారావుకుక్కునూరు నాగరాజుతదితరులు ఉన్నారు

# ప్రభుత్వ ఆస్పటల్ ఉన్న కుక్కునూరు విలేరుపాడు గర్భిణీ స్త్రీలను వారి క్షేమ సమాచారం అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు





జంగారెడ్డిగూడెం **జూలై 31 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా కుక్కనూరు వేలేరుపాడు మండలాలలో ఉన్నటువంటి వరదలకు గర్భిణీ స్త్రీలను మెరుగైన వైద్యం కోసం జంగారెడ్డిగూడెం ఏరియా హాస్పిటల్ కి తరలించడం జరిగింది. వారి క్షేమ సమాచారం ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు, గత 10 రోజుల క్రితం భారీ వర్షాలు కారణం గా వెల్లేరుపాడు మండలం లో పెద్ద వాగు తెగి కొన్ని గ్రామలు వరద ముంపుకి గురైన సంగతి తెలిసిందే... పోలవరం ఎమ్మెల్యే వెంటనే స్పందించి చేసిన మేలు మర్చిపోకుండా చింతలపూడి నియోజకవర్గం ఎమ్మెల్యే రోషన్ మరియు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు డైలీ వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకుంటూ వారికీ మంచి వైద్యం అందించాలని డాక్టర్లను ఆదేశించిన మనసున్న మన ఎమ్మెల్యేలు. నేడు చింతలపూడి నియోజకవర్గం ఎమ్మెల్యే గవర్నమెంట్ హాస్పిటల్ లో సందర్శించగా.. వారి కోరిక మేరకు పోలవరం ఎమ్మెల్యే తో వీడియో కాల్ మాట్లాడించిన ఎమ్మెల్యే రోషన్ డాక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు

# జైపూర్ పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా సందర్శించిన సిపి....




రామగుండం **జూలై 31 జనం రిపోర్టర్ :** రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ జైపూర్ సబ్ డివిజన్ పరిధిలోని జైపూర్ పోలీస్ స్టేషన్ లను రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఆకస్మికంగా సందర్శించారు. పోలీస్ స్టేషన్ చేరుకున్న సీపీ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను సందర్శించి , పోలీస్ స్టేషన్ రికార్డ్ లను తనిఖీ చేయడం జరిగింది. పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, వారు చేస్తున్న విధులు, పనితీరు, పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పిర్యాదు ల విషయం లో వెంటనే స్పందించి, విచారణ చేపట్టి బాధితులు కు న్యాయం జరిగే విధంగా చూడాలి అన్నారు. బ్లూ క్లోట్స్ సిబ్బంది తో మాట్లాడి డయాల్ 100 కాల్స్ కి స్పందించి, వారు సంఘటన స్థలం కి చేరుకొన్న టైం వివరాలు ట్యాబ్ లో చెక్ చేయడం జరిగింది. నైట్ టైం లో ఫింగర్ ప్రింట్ డివైస్ తో అనుమానితుల ఫింగర్ ప్రింట్స్ తప్పనిసరిగా సేకరించాలని, బ్లూ క్లోట్స్ సిబ్బంది విధులు అడిగి తెలుసుకోవడం జరిగింది. పెట్రో కార్ వాహనంలలో ఫస్ట్ ఎయిడ్ కిట్, డ్రాగన్ లైట్, రోప్స్, కోన్స్, క్రైమ్ ప్రొటాక్ట్ రిబ్బన్, రైట్ గేర్ కిట్( హెల్మెట్, స్టోన్ గార్డ్, లాఠీ, బాడీ ప్రొటెక్టర్) లు తప్పనిసరిగా ఉండాలని సూచించడం జరిగింది. బ్లూ క్లోట్స్, పెట్రో కార్ సిబ్బంది రాత్రి సమయంలో రౌడీ షీటర్స్ కేడి లు, డిసి లు, సస్పెక్ట్ షీట్స్ ల ఇళ్లను, ఇంపార్టెంట్ పాయింట్ బుక్స్ లను తప్పనిసరిగా తనిఖీ చేయాలి, పోలీస్ స్టేషన్ పరిధిలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలు, పిర్యాదులు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని, గంజాయి మత్తు పదార్థాల సరఫరా, విక్రయం, అక్రమ రవాణా, సేవించడం వంటి వాటిపై నిరంతర నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు, శ్రీరాంపూర్ సీఐ మోహన్, జైపూర్ ఎస్ఐ రవి ఉన్నారు.



# ఈఎస్ఐ ఆసుపత్రికి స్థలం కేటాయించాలి...

-లాఠీలు తూటాలు ఉద్యమాన్ని ఆపలేవు...

-బిజెపి రామగుండం నియోజకవర్గం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి....

జూలై 31 జనం రిపోర్టర్ : ఈఎస్ఐ ఆసుపత్రికి వెంటనే స్థలం కేటాయించాలనీ రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై నిరసనలో భాగంగా చేస్తున్న పోరాటంలో భారతీయ జనతా పార్టీ. రామగుండం నియోజకవర్గం ఇన్చార్జి. ఎమ్మెల్యే కాంటెస్టెడ్ అభ్యర్థి కందుల సంధ్యారాణి పోషం లు, మెరుగు హనుమంత గౌడ్ ,గాండ్ల ధర్మపురి ,రామగుండం నియోజకవర్గం మాజీ అసెంబ్లీ కన్వీనర్ ఓబిసి మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు.పిడుగు కృష్ణ, బిజెపి మాజీ జిల్లా కార్యదర్శి జక్కుల నరహరి, గుండెబోయిన భూమయ్య, తడగొండ నరసయ్య, గుర్రం సురేష్, అందే రాజకుమార్, బుంగ మహేష్, పల్లికొండ నర్సింగ్, జూల విజయ్, శివరామకృష్ణ, శివకుమార్, సిల్వర్ అంజి, పంగ రవి, బండారి శ్యామ్, మబ్బు వంశీ, శివ, సాయి చరణ్, నాయకులు లను అదుపులోకి తీసుకున్న పోలీసులు.పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించిన బిజెపి శ్రేణులు...

# కేరళ మృతులకు సంతాపంగా సెయింట్ థామస్ ఈఎం విద్యార్థులు ప్రదర్శన



పొన్నూరు జూలై 31 జనం రిపోర్టర్ : కేరళ రాష్ట్రం వయనాడ్ లో కొండ చరియలు విరిగిపడి వందలాదిమంది మృత్యువాత పడ్డారు. ఈ ఘటనకు సంతాపంగా పొన్నూరు పట్టణంలోని సెయింట్ థామస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు బుధవారం పట్టణంలో ప్లకార్డులు చేత చేత బుని సంతాప ర్యాలీ ప్రదర్శించారు. మృతుల కుటుంబాలకు తమ సానుభూతి తెలిపి యావత్తు దేశ వారికి సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. సెయింట్ థామస్ పాఠశాల యాజమాన్యం, సిబ్బంది ,విద్యార్థులు పాల్గొన్నారు.

# యూనివర్సల్ యోగా సెంటర్ ను ప్రారంభించిన ఎస్సై పందు దొర.

ప్రశాంతమైన మనసుకు యోగాఎంతో ఉపయోగపడుతుంది

: యోగా గురువు గాడిపర్తి సీతారామారావు.



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, జూలై 31 జనం రిపోర్టర్ : చందర్లపాడు రోడ్ లోగల ఫ్లేవర్స్ మల్టీ క్యూసైన్ రెస్టారెంట్ వద్ద యోగ గురువు గాడిపర్తి సీతారామారావు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన యూనివర్సల్ యోగా సెంటర్ ను ఎస్సై పండు దొర బుదవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా యోగా గురువు గాడి పర్తి సీతారామారావు మాట్లాడుతూ యోగా చేయటం వలన మానసికంగా ,శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు.యస్సై.పందు దొర మాట్లాడుతూ ఈ హైటెక్ యుగంలో ప్రతిరోజూ ఉదయం ఒక గంట సేపు యోగా చేయడం వలన ఎంతో ఆరోగ్యంగా ఉంటారని అన్నారు.యోగా క్లాసులు ప్రతి రోజు మొదటి బ్యాచ్ ఉదయం 6.00 గంటల నుండి 7.00 గంటల వరకు రెండవ బ్యాచ్ 7.00 గంటల నుండి 8.00 గంటల వరకు, సాయంత్రం 6:00 నుండి 7:00 వరకు యోగా క్లాసులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.గ్రూపు, పర్సనల్ ,ఆన్లైన్ క్లాసులకు సంప్రదించవలసిన సెల్ నెంబరు 9603022042

# రామగుండం కమీషనరేట్ లో ఘనంగా 75వ. వన మహోత్సవ కార్యక్రమం..

-మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత...

-పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం ఎంతో దోహదపడుతుంది....

-పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్




రామగుండంజూలై 31 జనం రిపోర్టర్ : ప్రతి ఒక్కరు “”ప్రతి ఒక్క మొక్క ఒకటి” అనే నినాదం తో మొక్కలు నాటి సంరక్షించడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని రామగుండము పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వర్తిస్తున్న వన మహోత్సవం కార్యక్రమంలో బాగంగా,బుదవారం రామగుండము పోలీస్ కమీషనరేట్ ఆవరణలో రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ పోలీస్ అధికారులు, విద్యార్థిని విద్యార్థులతో తో కలిసి మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ..జీవరాశి మనుగడ, పర్యావరణ పరిరక్షణ, వాతావరణ సమత్యులతను కాపాడటం లలో మొక్కలు ప్రధాన పాత్ర పోషిస్తాయి. మొక్క చెట్లుగా ఎదిగి అవి కార్బన్ డై ఆక్సైడ్ తీసుకోని మనకు తిరిగి ఆక్సిజన్ అందించి మనల్ని కాపాడేందుకు అంతగా కృషి చేస్తుందని అన్నారు. భూ భాగములో జీవ కోటికి అత్యంత అవసరైమన వాటిలో మొక్కలు ప్రధానమైనవనీ భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలన్న, వర్షాలు కురవాలన్నా, కాలుష్యం నివారణ చేయాలన్న చెట్లు నాటడం ద్వారానే సాధ్యమవుతుందన్నారు. మొక్కలు నాటడం వలన పచ్చదనాన్ని పెంచి వాతావరణ కాలుష్యాన్ని తగ్గించి, పర్యావరణ పరిరక్షణకు ఎంతో దోహదపడుతుందన్నారు. పచ్చదనం లేకుంటే వాతావరణ కాలుష్యం ఏర్పడి ప్రతి ఒక్కరు అనారోగ్యం పాలవుతున్నారని, మొక్కల పెంపకంతో మానవ మనుగడ సాగుతుందని, ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని, మనల్ని మనం కాపాడుకోవడం కోసం , భావితరాలకు సమతుల్య వాతావరణం చక్కటి ఆహ్లాదకరమైన వాతవరణం అందించేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి ఇతరులతో కూడా చెట్లను నాటెల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి అడ్మిన్ సి.రాజు, గోదావరి ఖని ఏసీపీ రమేష్, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ మంచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాష్, జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్, టాస్క్ ఫోర్ సి ఏ సి పి మల్లారెడ్డి, సి సి ఎస్ ఏ సి పి వెంకటస్వామి, ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, ఎఆర్ ఎసిపి ప్రతాప్, సురేంద్ర, ఏఓ అశోక్ కుమార్, కమీషనరేట్ పరిధి సీఐఐ లు, ఎస్ఐ లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు దామోదర్, మల్లేషం, శ్రీనివాస్, మధు, వామన మూర్తి, సూపరింటెండెంట్ లు ఇంద్ర సేనా రెడ్డి, సంధ్య, మనోజ్ కుమార్, సిసి పవన్ రాజ్, గౌస్, అటవీ శాఖ అధికారులు, రామగుండం ప్రభుత్వం పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# ఉస్తేపల్లి, కాసరబాద స్కీములను ప్రారంభించి నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



జనం రిపోర్టర్,ఎన్టీఆర్ జిల్లా,, నందిగామ, జూలై 31 జనం రిపోర్టర్ : గత ఐదేళ్ల నుంచి వైసీపీ పాలనలో ఎత్తిపోతల పథకాలన్నీ పనిచేయకుండా పోయాయి.మళ్లీ టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వీటికి మరమ్మతులు చేసి నీటిని విడుదల చేయడం జరుగుతోంది.లబ్ధిదారులకు ఎన్టీ ఆర్ భరోసా పింఛన్లు 1వ తేదీ ఇంటివద్దే 100 శాతం పంపిణీ చేసేలా అన్నివిధాలా సిద్ధంగా ఉండాలి.ఎన్టీఆర్ జిల్లా,నందిగామ నియోజకవర్గం,చందర్లపాడు మండలంలోని ఉస్తేపల్లి, కాసరబాద పంపింగ్ స్కీం ల నుండి నీటిని విడుదల చేశారు. ముందుగా ఎత్తిపోతల పథకాల వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కు ఇరిగేషన్ అధికారులు, గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం కృష్ణా నీటికి హారతి ఇచ్చి పంపులను ప్రారంభించారు. ముందుగా కృష్ణానదికి పూజలు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఐదేళ్ల నుంచి వైసీపీ పాలనలో ఎత్తిపోతల పథకాలన్నీ పనిచేయకుండా పోయాయని, మళ్లీ టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వీటికి మరమ్మతులు చేసి నీటిని విడుదల చేయడం జరుగుతోందన్నారు. ప్రతీ ఎకరాకు సాగునీరు అందించడమే ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందన్నారు. వానా కాలం సాగుకు రైతులు సిద్ధమయ్యారని, వారికి ఎలాంటి ఇబ్బందులూ కలుగకుండా సరైన సమయంలో నీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు. వేదాద్రి కంచల ఎత్తిపోతల పథకం మరమ్మత్తు పనులను త్వరితగతిన పూర్తి చేసి రైతులకు అంకితం ఇచ్చే విధంగా కార్యాచరణలు రూపొందిస్తామన్నారు. దాములూరు - వైకుంఠపురం పనులను చంద్రబాబు నాయుడు ఆలోచనలో ఉన్నట్లు తెలియజేశారు. 1వతేదీన ఉదయం 5-30 గంటలకు గ్రామస్థాయిలో కూటమి నేతలు, అధికార సిబ్బంది క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండి 6 గంటలకే పెన్షన్ మొత్తాన్ని లబ్ధిదారులకు పంపిణీ చేయాలన్నారు. అంతకుముందు బొబ్బిళ్ళపాడు చెరువు కాలువ పూడిక తీతా పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మండల పార్టీ నేతలు, పెద్ద ఎత్తున రైతన్నలు పాల్గొన్నారు.




# ప్రభుత్వ దవాఖానా సూపరిండెంట్ ని వెంటనే సస్పెండ్ చేయాలి....

- అప్రెంటిషిప్ కోసం వచ్చిన విద్యార్థులను ఆర్థిక దోపిడీ చేస్తున్న వైనం....

-ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం....




రామగుండం జూలై 31 జనం రిపోర్టర్ : గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని ప్రభుత్వ దవాఖానా సూపరిండెంట్ ని సస్పెండ్ చేయాలని, ప్రభుత్వ దవాఖానా ముందు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన తెలుపడం జరిగింది. అనంతరం ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం మాట్లాడుతూ ఎం.ఎల్.టి., పూర్తి చేసి ప్రభుత్వ దవాఖానాలో ఒక సంవత్సరం అప్రెంటిషిప్ చేయడం కోసం వస్తే చెల్లించాల్సిన రుసుము కంటే అదనంగా రెండింతలు వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు.పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందినటువంటి విద్యార్థులు ప్రజలకు సేవ చేయాలనే దృక్పథంతో దూర ప్రాంతాల నుండి అప్రెంటిషిప్ కోసం ప్రభుత్వ దవాఖానాకు వస్తే విద్యార్థులను ఆర్థిక దోపిడీకి గురి చేస్తున్నారని, ప్రైవేట్ కళాశాలలలో ఎమ్.ఎల్.టి పూర్తి చేసి అప్రెంటిషిప్ కోసం విద్యార్థులు వస్తే అధిక రుసుము చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారని, అధిక రుసుము చెల్లించలేక విద్యార్థులు ఇతర దవఖానలకు వెళ్తున్నారని ఆయన అన్నారు.అదనంగా వసూలు చేసిన రుసుమును విద్యార్థులకు వెనక్కి ఇవ్వాలని , నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నటువంటి వారి పై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదే విధంగా ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్నటువంటి వారిపై పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ ,డిఎం అండ్ హెచ్ ఓ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు సంగే రాహుల్, గొడిసెల మనోహర్, ప్రణీత్, గాజుల వినయ్, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చూపిన చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ,జూలై 31 జనం రిపోర్టర్ : ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి షేక్ ఆరిఫ్ కుమార్తె ఫౌజియాకు అవసరమైన చికిత్స కోసం రూ.10 లక్షల ఆర్థిక సాయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందజేశారని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. కాకాని నగర్ కార్యాలయంలో కంచికచర్ల మండలం మోగులూరు కు చెందిన ఫౌజియా తల్లిదండ్రులకు చెక్కు రూపంలో సాయం సౌమ్య అందించారు. అసెంబ్లీ సమావేశాల్లో సీఎం చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, ఫౌజీయా చికిత్సకు (కిడ్నీ సంబంధిత) సాయం కోరగా తక్షణమే స్పందించి రూ.10 లక్షలు ఆర్థిక సాయం సీఎం చంద్రబాబు సాయం అందించారని తెలిపారు. 17 నెలల చిన్నారి ప్రాణాలు కాపాడేందుకు సీఎం చూపిన ఔదార్యానికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఎన్నో కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి ఆర్థిక సహాయ నిధి అందజేసినట్లు ఈ సందర్భంగా గుర్తు చేశారు. మరల తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎంతోమందికి ముఖ్యమంత్రి ఆర్థిక సహాయ నిధి ద్వారా కోట్ల రూపాయలు అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రజా దర్బారులో అర్జీలు నమోదు చేసుకున్న వారికి వైద్య అవసరాల నిమిత్తం సీఎంఆర్ఎఫ్ విధులను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పెద్ద మనసుతో అందజేస్తున్నారని తెలిపారు. ఏది ఏమైనా ఫౌజియా వైద్య సదుపాయం నిమిత్తం సీఎం ఆర్థిక సహాయం అందజేయడంపై ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ, మండల పార్టీ నేతలు పాల్గొన్నారు.

# మక్కాన్ సింగ్ సేవా సమితి ఆధ్వర్యంలో రైతు సోదరీ మణులకు రెయిన్ కోట్లు పంపిణీ...



రామగుండం జూలై 31 జనం రిపోర్టర్ :రామగుండం శాసన సభ్యులు రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు పాలకుర్తి మండలంలో వారి సతీమణి మనాలి ఠాకూర్ పంట పొలాల్లో రైతులతో మమేకమవుతున్న విషయం తెలిసిందే. రైతు సోదరీమణుల విజ్ఞప్తి మేరకు మక్కాన్ సింగ్ సేవా సమితి ఆధ్వర్యంలో రెయిన్ కోట్ల పంపిణీ కు శ్రీకారం చుట్టారు. బుదవారం ఉదయం బసంత్ నగర్, తక్కలపల్లి, గుడి పల్లి, జయ్యారం పంట పొలాల్లో రైతులతో మమేకమయ్యాక, నాట్లు నాటుతున్న రైతు సోదరీ మనులకు కలిసి, రెయిన్ కోట్లు పంపిణీ చేసిన రామగుండం శాసన సభ్యులు రాజ్ ఠాకూర్ సతీమణి మక్కాన్ సింగ్ సేవా సమితి అధ్యక్షురాలు మనాలి ఠాకూర్.

# కృపా గాస్పెల్ చర్చ్ ఆధ్వర్యంలో వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ



ఎటపాక జూలై 31 జనం రిపోర్టర్ : లూరి సీతారామరాజు జిల్లాఎటపాక: కృపా గాస్పెల్ చర్చ్ ఆధ్వర్యంలో ఎటపాక మండలం గన్నవరం, ఎర్రగట్టు గ్రామాల వరద బాధితులకు పాస్టర్ ఉయక పీటర్ సింగయ్య దొర, పాస్టర్ జలకం భీమయ్య, పాస్టర్ ఇర్ప యేసుబాబు చేతుల మీదుగా నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా వారు వరద భదితులని ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి మానవతా దృక్పదం అడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోడి భద్రరాజు, ముర్రం దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# కందుల గోవిందు చౌదరిని పరామర్శించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



కాకినాడ జిల్లా గండేపల్లి మండలం జూలై 31 జనం రిపోర్టర్ : గండేపల్లి మండలం జడ్ రాగంపేట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కందుల గోవింద్ చౌదరి ఇటీవలే ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించుకుని హాస్పటల్ నుంచి డిశ్చార్జ్ అయ్యి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ బుధవారం ఆయన పరామర్శించి యోగక్షేమాలు ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎస్వీఎస్ అప్పలరాజు, కందుల చిట్టిబాబు, పోతుల మోహనరావు, కందుల బాబ్జి, పాలచర్ల సత్యనారాయణ, కంటిపూడి సత్యనారాయణ, కంటిపూడి రామారావు, కంటే సురేంద్ర,, ఉండవల్లి వరప్రసాద్, కందుల విజయ్, కందుల వినయ్, కంటే రాజు, కందుల చౌదరి, కురుకూరి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజులను బిసి-డి నుంచి బీసీఏ వెంటనే మార్చాలి....



రామగుండం జూలై 31 జనం రిపోర్టర్ : బుధవారం తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు,పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బల్ల సత్తయ్య ముదిరాజ్, రామగుండం నియోజకవర్గ ఇంచార్జి, అధ్యక్షులు జిట్టవేన ప్రశాంత్ ముదిరాజ్ ఆదేశాల మేరకు తెలంగాణ ముదిరాజ్ మహాసభ గౌరవ అధ్యక్షులు, కార్పోరేటర్ సాగంటి శంకర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి, 8వ కాలనీ పట్టణ అధ్యక్షులు మేడి సదయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముదిరాజులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని ముదిరాజ్ కులస్తులు అన్నారు, అలాగే ఎంఆర్వో కు వినతిపత్రం అందజేసిన ముదిరాజ్ కులస్తులు.రామగుండం నియోజకవర్గంలోని ముదిరాజ్ కులస్తులు బిసి డి నుండి బిసి ఏ కు మార్చాలని బుధవారం రామగుండం తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ముదిరాజులకు ఇచ్చిన హామీ మేరకు బిసి-డి నుండి బీసీ ఏ వెంటనే మార్చాలని కోరారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా గలిగిన ముదిరాజ్ కులస్తుల లో ఎంతోమంది పేద అణగారిన మత్స్యకారులుగా చేపలు పట్టుకొని అమ్మడం, అలాగే పండ్లు టోటల్ లీజుకు తీసుకొని అమ్ముకోవడం లాంటి ఇబ్బందికర పరిస్థితుల్లో ముదిరాజులు జీవిస్తున్నారని, వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి చోరవతీసుకొని బీసీడీ నుంచి బీసీ ఏ కు మార్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు పిడుగు కృష్ణ ముదిరాజ్, దబ్బెట శంకర్ ముదిరాజ్, గైక్వాడ్ రజిని కాంత్ ముదిరాజ్, దండు రవీందర్, మబ్బు కిష్టయ్య, ముక్కెర మొగిలి,అనవేన భాస్కర్, కలవేన మల్లేష్,సిద్ద సమ్మయ్య, నెల్లి రాజేందర్, బోయిని సుధాకర్, కనుకుంట్ల సతీష్ కుమార్, కేశవేణి బిక్షపతి, బోయిని కుమార్, గుర్రం సురేష్, గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# లింగాపూర్ గ్రామ సమస్యలపై పంచాయతీ కార్యదర్శి కివినతి పత్రం అందజేసిన, సామాజికవేత్త నిమ్మరాజుల రవి...



పెద్దపల్లి జిల్లా అంతర్గాం జూలై 31 జనం రిపోర్టర్ : మండలం లోని లింగాపూర్ గ్రామంలో గ్రామ సమస్యల పైన గ్రామపంచాయతీ కార్యదర్శికి సామాజికవేత్త నిమ్మరాజుల రవి లింగాపూర్ గ్రామ ప్రజల పక్షాన వినతి పత్రం సమర్పించి, గ్రామ నివాసి సామాజికవేత్త నిమ్మరాజుల రవి మాట్లాడుతూ. గత కొద్ది సంవత్సరాలకు పైబడి గ్రామ సమస్యలు ఇప్పటివరకు అభివృద్ధికి నోచుకోలేదని గతంలో గెలిచిన సర్పంచులు కానీ, ఏ ప్రజాప్రతినిధి గాని వాటిపై దృష్టి పెట్టలేక ఆ సమస్యను పరిష్కరించలేదని కొన్ని లోతట్టు ప్రాంతాల్లో వర్షం ప్రభావం వల్ల రోడ్లపైకి నీళ్ళు నిలిచిపోయి, వాటికి ఎటు వెళ్లే దారి లేక అక్కడే ఆగిపోయి మురుగునీరుగా మారి ఇలా మారడం వలన వాటిపైన దోమలు, ఈగలు వాలి ప్రజలు అనారోగ్య లకు గురి కావడం జరుగుతుందని, అనేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, అలాగే గ్రామంలో మిషన్ భగీరథ మంచినీరు కూడా ఎవరికి ఈ రావడం లేదని ,ఇందిరమ్మ కాలనీలో శానిటేషన్, దారి పక్కన ఉన్న రోడ్డు పైకి వచ్చిన తుమ్మ చెట్ల పొదలను తొలగించడం లేదని, కావున తక్షణమే సత్వర పరిష్కారం చూపించాలని లింగాపూర్ గ్రామ ప్రజల పక్షాన గ్రామపంచాయతీ కార్యదర్శి పెనుగొండ రాజ్యలక్ష్మి కి, లింగాపూర్ గ్రామ నివాసి సామాజికవేత్త నిమ్మరాజుల రవి వినతి పత్రం సమర్పించడం జరిగింది.

# పశువులకు దాణా పంపిణీ.



ఎటపాక జూలై 31 జనం రిపోర్టర్ : అల్లూరి సీతారామరాజు జిల్లాఎటపాక మండలం గోదావరి వరద ముంపు గ్రామాల్లో పశువులకు ఆహారంగా దాణాను రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తోంది. దీనిలో భాగంగా బుధవారం ఎటపాక మండలం కృష్ణవరం గ్రామపంచాయతీలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బొల్లా పుల్లయ్య మరియు తెలుగు యువత నాయకులు దానే రాజు చేతుల మీదగా కృష్ణవరం గ్రామ రైతులకు పశువుల దాణా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పరిశిక వీర్రాజు, పరిశిక భద్రయ్య, పొలమంచి చందర్రావు, గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు బియ్యం పంపిణీ




వి ఆర్ పురం, జూలై 31 జనం రిపోర్టర్ : మండల పరిధిలోని వరద బాధితులకు ఒడ్డుగూడెం పంచాయతీలో బుధవారం గోదావరి వరదల ఉచిత బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్ సోడి నరసమ్మ గారి చేతుల మీదుగా ప్రారంబించడం జరిగిందని రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ బొర్రా నరేష్ కుమార్ తెలిపారు. వరదల కారణంగా ఇబ్బందులు పడుతున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రంపచోడవరం ఎమ్మెల్యే కృషి వలన వరద బాధితులకు సకాలంలో ఈ బియ్యం పంపిణీ జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ పొడపటి వినోద్, వైకాపా నాయకులు గౌతమ్ ,టిడిపి నాయకులు బొర్రా నరసింహారావు, బూత్ ఇన్చార్జులు అచీరాజు , ముత్యాల శంకర్రావు తదితరులు పాల్గొన్నారు

# మదనపల్లి ఫైల్స్ ఘటనపై సీఎం చంద్రబాబును కలిసిన సీపీఐ బృందం



రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూ కుంభకోణాలపై సమగ్ర విచారణ చేయాలని సీఎం చంద్రబాబు నాయుడుని సీపీఐ నేతలు కోరారు. ఒక్క కడప జిల్లాలోనే వేలాది ఎకరాల కబ్జాకు గురయ్యాయని సీఎం దృష్టికి తీసుకొచ్చారు. మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫైళ్ల దహనంపై విచారణ చేయాలన్నారు. మూడు రాజధానుల పేరుతోనూ విశాఖపట్నం, విజయనగరం, ప్రకాశం జిల్లాల్లో వేలాది ఎకరాలు అన్యాక్రాంతం చేశారని వివరించారు. పేద, సామాన్య, మధ్యతరగతి వర్గాల ప్రజలను బెదిరించి గత పాలకులు భూములు కాజేశారని ఫిర్యాదు చేశారు. భూములు కోల్పోయిన వారికి న్యాయం చేయాలని, భూ కుంభకోణానికి పాల్పడినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. వెలగపూడి సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడిని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ, రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, నేతలు ముప్పాళ్ల నాగేశ్వరరావు, అక్కినేని వనజ, జల్లి విల్సన్, జే.వి.ఎస్.ఎన్.మూర్తి, ఓబులేసు కలిసి పలు అంశాలపై వినతి పత్రం అందించారు. అమరావతి, పోలవరం నిర్మాణం, విద్యుత్, ఆర్టీసీ ఛార్జీల భారాలు, విభజన హామీల అమలు, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడినందుకు సీపీఐ నేతలు, అనుబంధ సంఘాల నేతలపై గత ప్రభుత్వం కేసులు బనాయించిందని, వాటిని ఎత్తేవేయాలని విజ్ఞప్తి చేశారు. పోలవరం ప్రాజెక్టును సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని, నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. పోలవరంను మొదటి దశ వరకే పరిమితం చేయాలనే నిర్ణయాన్ని గత ప్రభుత్వం సమర్థించడం విచారకరమని, 45.72 మీటర్ల ఎత్తులోనే నిర్మాణం జరగాలని కోరారు. ఎన్నో త్యాగాల ఫలితంగా ఏర్పడిన విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటు పరం కాకుండా చూడాలని కోరారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు సీపీఐ నేత నారాయణ మధ్య కాలేజీ రోజుల అంశం గురించి ఆసక్తికరమైన చర్చ జరిగింది. నాడు చేసిన రాజకీయ పోరాటాలు, విద్యార్థి రాజకీయాలను నెమరువేసుకుని కాసేపు ఉల్లాసంగా గడిపారు.

## గోవాలో మద్యాన్ని నిషేధించాలి.. ఎమ్మెల్యే డిమాండ్..




మద్యపానం, బీచులకు గోవా ఫేమస్. ఈ రాష్ట్రానికి టూరిస్టు వెళ్లేందుకు మద్యం కూడా ఒక కారణం. ఇదిలా ఉంటే గోవాలో మద్యాన్ని నిషేధించాలని బీజేపీ ఎమ్మెల్యే ప్రేమేంద్ర షెడ్ శాసనసభలో డిమాండ్ చేశారు. అయితే, సహచర బీజేపీ ఎమ్మెల్యేలతో పాటు ప్రతిపక్ష ఎమ్మెల్యేలు కూడా ఆయన డిమాండ్‌ని పెద్దగా పట్టించుకోలేదు. మంగళవారం సభలో షెట్ మాట్లాడుతూ.. "విక్‌సిత్ భారత్", "విక్‌సిత్ గోవా" కోసం గోవాలో మద్యపాన నిషేధం విధించాలి. రాష్ట్రంలో మద్యాన్ని ఉత్పత్తి చేసి ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేయవచ్చు, కానీ ఇక్కడ వాటి అమ్మకాలను నిషేధించాలని కోరారు. రాష్ట్రంలో మద్యపానం కారణంగా రోడ్లపై, పారిశ్రామిక యూనిట్లలో ప్రమాదాలు జరిగి ప్రజలు మరణిస్తున్నారని అన్నారు. బీజేపీ మహిళా ఎమ్మెల్యే డెలిలా లోబో మాట్లాడుతూ.. ప్రజలు తమ రెస్టారెంట్ వ్యాపారాలను మూసేయాలని షట్ కోరుకుంటున్నారా అని అన్నారు. పర్యాటకులు ఇక్కడికి రావడానికి మద్యం కూడా ఒక కారణం, ఏం చేస్తాం రెస్టారెంట్లను మూసేస్తామా..? అని అడిగారు. గోవాలో మద్యపాన నిషేధం సాధ్యం కాదని ఆప్ ఎమ్మెల్యే క్రూజ్ సిల్వా అన్నారు. ఇక్కడ జరుగుతున్న ప్రమాదాలకు గోవా ప్రజల ప్రమేయం లేదని, మద్యం విక్రయాలపై అనేక రెస్టారెంట్లు, ఇతర వ్యాపారాలు ఆధారపడి ఉన్నాయని, మద్యం నిషేధం ఉపాధిపై ప్రభావం చూపుతుందని అన్నారు. గోవాలో మద్యపాన నిషేధం కాదని పార్టీలకు అతీతంగా అందరు ఎమ్మెల్యేలు ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## ఏపీకి చంద్రబాబే పెద్ద బ్రాండ్..
## 100 రోజుల్లో కొత్త పారిశ్రామిక విధానం



వాళ్లు ఇష్టముంటే వాళ్లొస్తారు.. పరిశ్రమలు పెట్టాలనుకుంటే పెడతారు అనేది గత ప్రభుత్వ పాలసీ అని.. పారిశ్రామిక వేత్తలకు రెడ్ కార్పెట్ వేయం.. ఛార్టెడ్ ఫ్లైట్ పెట్టేది లేదని గత ప్రభుత్వం చెప్పేసిందని ఏపీ పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ తీవ్రంగా విమర్శించారు. 2014-19 మధ్య కాలంలో జరిగిన పారిశ్రామికాభివృద్ధిని ఆ తర్వాత ప్రభుత్వం అందుకోలేకపోయిందని మంత్రి అన్నారు. గత ప్రభుత్వంలో పరిశ్రమలు పెట్టడానికి ఎవరైనా వస్తే.. వాటాలు అడిగే పరిస్థితి ఉందని ఆరోపించారు. ఏపీకి సరికొత్త పారిశ్రామిక విధానం తీసుకొస్తామని.. 100 రోజుల్లో కొత్త పారిశ్రామిక విధానాన్ని రూపొందిస్తామని మంత్రి పేర్కొన్నారు. బెస్ట్ ఆఫ్ ది బెస్ట్ పాలసీని పరిశ్రమల కోసం తెస్తామని హామీ ఇచ్చారు. ఏపీకి చంద్రబాబే పెద్ద బ్రాండ్ అని.. పారిశ్రామిక వేత్తలకు నమ్మకం కలిగిస్తే చాలు పెట్టుబడులు వస్తాయన్నారు. పరిశ్రమలకు కావాల్సిన అనుమతులకు ఇబ్బందులు లేకుండా చేస్తామన్నారు. మల్లవల్లి పారిశ్రామిక వాడలో భూముల ధరలను గత ప్రభుత్వం అమాంతం పెంచేసిందని.. మల్లవల్లి పారిశ్రామిక వాడలో భూముల ధరలను తగ్గిస్తామన్నారు. కొత్తగా నాలుగు ఇండస్ట్రీటల్ క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నామన్న మంత్రి.. కుప్పం, లేపాక్షి, దొనకొండ, మూలపేట ప్రాంతాల్లో కొత్త ఇండస్ట్రీయల్ క్లస్టర్లు ఏర్పాటు చేయబోతున్నామన్నారు. శ్రీ సిటీ తరహాలో ఇండస్ట్రీయల్ పార్కులను డెవలప్ చేస్తామన్నారు. పీపీపీ మోడల్‌లో ఇండస్ట్రీయల్ క్లస్టర్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. గతంతో పోల్చుకుంటే పారిశ్రామిక వేత్తల ఫ్లో అనేది పెరిగిందన్నారు. హోటళ్లల్లో ఆక్యుపెన్సీ కూడా పెరిగిందన్నారు. బీపీసీఎల్ పెట్టుబడులు పెట్టబోతోందని.. బీపీసీఎల్ రిఫైనరీ పెట్టేందుకు నాలుగు ప్రాంతాలను ఆప్షన్‌గా ఇచ్చామని మంత్రి టీజీ భరత్ చెప్పారు. మూలపేట, కాకినాడ, రామాయపట్నం, బందరు ప్రాంతాల్లో బీపీసీఎల్ రిఫైనరీ పెట్టాలని ప్రతిపాదనలు పెట్టామన్నారు. గత ప్రభుత్వంలో వెళ్లిపోయిన పరిశ్రమలను తిరిగి తెచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు.గత ప్రభుత్వ తీరుతో కియా అనుబంధ పరిశ్రమలు పారిపోయాయని.. కియా అనుబంధ పరిశ్రమలు విస్తరణ ఏమైనా చెప్పట్టాలంటే మేం సహకరిస్తామని ఆయన వ్యాఖ్యానించారు. ఎంఎస్ఎంఈలకు రూ. 500 కోట్లు ప్రోత్సాహకాలు పెండింగులో ఉన్నాయన్నారు. పెండింగులో ఉన్న ఇన్సెంటీవ్స్‌ను కచ్చితంగా ఇస్తామని.. అయితే ఎప్పటిలోగా చేయగలమనేది చూస్తామన్నారు. కరెంట్ ఛార్జీలు పెంచేయడం వల్ల చాలా పరిశ్రమలు భయపడిపోయాయని ఆయన తెలిపారు. గత పదేళ్ల కాలంలో ఎన్ని ఎంఓయూలు చేసుకున్నాం.. ఎన్ని గ్రౌండ్ అయ్యాయి.. ఇంకా గ్రౌండ్ కానివి ఏంటీ..? అనేది విశ్లేషిస్తున్నామని చెప్పుకొచ్చారు. స్థానిక యువతకు నైపుణ్యం పెంచేలా చేస్తామన్నారు. నైపుణ్యం ఉంటే.. స్థానికులకే ఉద్యోగాలు వస్తాయన్నారు. స్థానికంగా నైపుణ్యం ఉన్న ఉద్యోగులు దొరికితే.. కంపెనీలు వాళ్లనే రిక్రూట్ చేసుకుంటాయని మంత్రి టీజీ భరత్ స్పష్టం చేశారు.ు

## ప్రధాని మోడీతో కర్ణాటక డిప్యూటీ సీఎం శివకుమార్ భేటీ



ఢిల్లీలో ప్రధాని మోడీని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే.శివకుమార్ కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై ప్రధానితో చర్చించారు. అనంతరం శివకుమార్ మీడియాతో మాట్లాడారు. కర్ణాటకకు కేంద్ర బడ్జెట్‌లో నిధులు ప్రకటించకపోవడంతో బుధవారం ప్రధాని నరేంద్ర మోడీని కలిసినట్లు తెలిపారు. బెంగళూరు నగరంలో చేపట్టబోయే కొత్త ప్రాజెక్టులకు గ్రాంట్లు అందించాలని ప్రధానిని కోరినట్లు పేర్కొన్నారు. నీటిపారుదల, నీటి రంగాలకు నిధులు కేటాయించలేదన్నారు. అయితే బెంగళూరు ప్రాజెక్టులకు మద్దతు ఇస్తామని ప్రధాని హామీ ఇచ్చారని చెప్పారు. దేశంలో అత్యధిక పన్ను చెల్లింపుదారులలో కర్ణాటక రెండవ స్థానంలో ఉందని.. పన్నుల చెల్లింపులకు బెంగళూరు అత్యధికంగా సహకరిస్తుందని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో మహారాష్ట్ర తరహాలో కర్ణాటక ప్రయోజనాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని మోడీని కోరినట్లు చెప్పారు. సిగ్నల్ రహిత కారిడార్లు, ఫ్లైఓవర్లు కావాలని అడిగినట్లు పేర్కొన్నారు. వాటిని పరిగణలోకి తీసుకుంటానని ప్రధాని హామీ ఇచ్చారని శివకుమార్ తెలిపారు. కర్నాటకకు గతేడాది కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించిన రూ.5,300 కోట్ల మంజూరు అంశాన్ని కేంద్ర కేబినెట్ సమావేశంలో చర్చిస్తామని ప్రధాని హామీ ఇచ్చారని శివకుమార్ పేర్కొన్నారు.

# సెర్ప్ ఉద్యోగుల బదిలీలు చేపట్టండి!




గత పదేళ్ల నుంచి గ్రామీణాభివృద్ధి సంస్థ – (ఐకేపి)లో పనిచేస్తున్న ఉద్యోగులు క్షేత్ర స్థాయిలో స్థానిక ప్రజలతో, అధికారులతో ఎక్కువగా సత్సంబంధాలు ఏర్పడ్డాయి. దశాబ్దం తర్వాత తెలంగాణలో అధికారాన్ని చేజిక్కించుకున్న కాంగ్రెస్ పార్టీకి త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతికూల ఫలితాలు రాకుండా ఉండాలంటే ఉద్యోగుల సాధారణ బదిలీలకు సంబంధించి, 40 శాతానికి మించి ఉద్యోగులను బదిలీలు చేయొద్దనే నిబంధన నుంచి సెర్ప్ ఉద్యోగస్తులకు తప్పనిసరిగా మినహాయింపు ఇచ్చి సర్వీసుతో సంబంధం లేకుండా ఈ సంస్థలో పని చేస్తున్న అన్ని స్థాయిల ఉద్యోగస్తులకు పూర్తి స్థాయిలో బదిలీలు చేపట్టాలి. లేకపోతే అధికార పార్టీ స్థానిక ఎన్నికల్లో నష్టపోయే ప్రమాదముందని జనాభిప్రాయం. దాదాపు ఆరేళ్ల తరువాత తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల సాధారణ బదిలీలకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వడంతో ఏళ్లుగా ఒకేచోట పనిచేస్తున్న ఉద్యోగుల్లో స్థానచలనం కోసం హడావుడి కనిపిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగుల సాధారణ బదిలీలకు అవకాశం కల్పిస్తూ ఈ నెల 3న రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఈ నెల 5వ తేదీ నుంచి బదిలీల ప్రక్రియను ప్రభుత్వ శాఖలు మొదలు పెట్టాయి.

### బదిలీ ప్రక్రియ గందరగోళంగా మారడంతో..

ఇందులో భాగంగా జూలై 5 నుంచి 8వ తేదీ వరకు ఉద్యోగ సంఘాలతో చర్చించి ఖాళీలు, ఖచ్చితంగా బదిలీ చేయాల్సిన ఉద్యోగుల వివరాలను వెల్లడించి 9 నుంచి 12వ తేదీ వరకు ఉద్యోగుల నుంచి ఆప్షన్లు స్వీకరించి, జూలై 13 నుంచి 18వ తేదీ వరకు ఉద్యోగుల బదిలీ దరఖాస్తులను పరిశీలించి 19 , 20 తేదీల్లో ఉద్యోగుల బదిలీల ఉత్తర్వులు జారీ చేస్తామని, 21 నుంచి ఉద్యోగుల సాధారణ బదిలీలపై నిషేధం మళ్లీ అమల్లోకి వస్తుందని రాష్ట్ర ప్రభుత్వం తొలుత చెప్పింది. కానీ పలు శాఖల్లో బదిలీల ప్రక్రియ గందరగోళంగా మారిందని, గైడ్ లైన్స్‌కు అనుగుణంగా ప్రక్రియ జరగడం లేదంటూ వివిధ విభాగాల ఉద్యోగులు ఆందోళనకు దిగారని మరికొందరు ఉద్యోగ సంఘాల నేతలు, ఉద్యోగులు అక్రమంగా బదిలీల నుంచి తప్పించుకుంటున్నట్లు తెలిసింది. దీంతో ఉద్యోగుల సాధారణ బదిలీల ప్రక్రి యను ఈ నెలాఖరు వరకు పొడిగిస్తూ ఆర్థిక శాఖ స్పెషల్ సీఎస్‌గా ఉంటున్న రామకృష్ణ రావు ఉత్తర్వులు జారీ చేసినట్టు వివిధ దినపత్రికలలో ప్రచురితమైన విషయం విదితమే. అందులో భాగంగానే కొన్ని శాఖల్లో బదిలీలు వాయిదా పడ్డాయి. మళ్లీ ఆగస్టు 1వ తేదీ నుంచి ఉద్యోగుల సాధారణ బదిలీలపై నిషేధం అమల్లోకి వస్తుందని సవరించారు.

### స్థానిక ఎన్నికలకు కసరత్తు

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సాధారణ బదిలీలకు సంబంధించి ఉత్తర్వులు జారీచేస్తూ గరిష్టంగా 40 శాతానికి మించి బదిలీలు చేయొద్దని ప్రత్యేక నిబంధనలు విధించడమే కాకుండా ఒకేచోట రెండేళ్ల సర్వీస్ పూర్తిచేసుకున్న ఉద్యోగులు బదిలీ కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది. మరోవైపు ఒకేచోట నాలుగేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న ఉద్యోగి తప్పనిసరి బదిలీల జాబితాలోకి చేరుతారని ప్రభుత్వం పేర్కొన్నప్పటికీ తాజాగా రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సీరియస్‌గా దృష్టిపెట్టడంతో పాటు వీలై నంత త్వరగా ఎన్నికలు నిర్వహించాలని భావిస్తోంది. ఇందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు పంచాయతీ రాజ్ శాఖ ఉన్నత అధికారులతో స్థానిక సంస్థల ఎన్నికలపై సమీక్ష నిర్వహించారు. అయితే తెలంగాణ రాష్ట్రంలో వరుసగా రెండు పర్యాయాలు అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పార్టీని కాదని ప్రజలు అనూహ్యంగా కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని కట్టబెట్టినప్పటికీ త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సెర్ప్ ఉద్యోగుల రూపంలో కాంగ్రెస్ పార్టీకి ప్రతికూల ఫలితాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయనే విషయాన్ని చెప్పక తప్పదు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతకు అధిక ప్రాధాన్యతను ఇస్తూ వివిధ పథకాలను ప్రకటించి వాటి అమలు బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం సెర్ప్ ఉద్యోగులకే అప్పజెప్తున్న విషయం తెలిసిందే. కానీ గత పదేళ్లుగా బదిలీలు లేని సెర్ప్ ఉద్యోగులు అప్పట్లో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పక్షం వహించడమే కాకుండా, ఈ సంస్థలోని ఉద్యోగుల నిర్ణయాలు బీఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా తీసుకునే అవకాశాలు ఉన్నందున ఇది రాజకీయంగా ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి నష్టం కలగవచ్చు.

### సెర్ప్ ఉద్యోగులే కీలకం!

సెర్ప్ ఉద్యోగస్తులు అనునిత్యం క్షేత్రస్థాయిలో మహిళా సంఘాలను సమన్వయం చేస్తూ క్షేత్రస్థాయిలో తెలంగాణ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయడంలో వారు అత్యంత కీలకంగా వ్యవహరించారని భావించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే సెర్ప్ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని బీఆర్ఎస్ (టీఆర్ఎస్) పార్టీ నాడు హామీ ఇచ్చింది. అందుకు అనుగుణంగానే కొంత ఆలస్యం అయినప్పటికీ 2023 ఏప్రిల్‌లో సెర్ప్‌లో పని చేస్తున్న ఎం.ఎస్.సి.సి, సీసీ, ఏపీఎం, డీపీఎం, ఏపీడి స్థాయి ఉద్యోగులకి పే స్కేల్‌నీ ప్రకటించారు. దీంతో ఏళ్ల తరబడి చాలి చాలని జీతాలతో పనిచేస్తున్న తమను గుర్తించారని సెర్ప్ ఉద్యోగస్తులంతా బీఆర్ఎస్ పార్టీపై సానుభూతితో ఉన్నారని తెలుస్తోంది. అందులో భాగంగానే పార్లమెంట్ ఎన్నికల వేళ మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట రామిరెడ్డి తో సెర్ప్ ఉద్యోగులు సమావేశం అయ్యారన్న పక్కా సమాచారం మేరకు కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులు ఆందో ళన చేశారు. ఈ విషయం తెలుసుకున్న ఈసీ, పోలీసు అధికారులు సీసీ కెమెరాలు పరిశీలించి 38 మంది సెర్ప్ ఉద్యోగులను సస్పెండ్ చేసిన ఘటన అందుకు నిదర్శనంగా చెప్పక తప్పదు.

### పూర్తి స్థాయి బదిలీలు చేయాలి!

పదేళ్ల పాటు ప్రధాన ప్రతిపక్షంలో ఉండి దశాబ్ది తర్వాత తెలంగాణలో అధికారాన్ని చేజిక్కించుకున్న కాంగ్రెస్ పార్టీకి త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతికూల ఫలితాలు రాకుండా ఉండాలంటే ఉద్యోగుల సాధారణ బదిలీలకు సంబంధించి 40 శాతానికి మించి ఉద్యోగులను బదిలీలు చేయొద్దనే నిబంధన నుంచి సెర్ప్ ఉద్యోగస్తులకు తప్పనిసరిగా మినహాయింపు ఇచ్చి సర్వీసుతో సంబంధం లేకుండా ఈ సంస్థలో పనిచేస్తున్న అన్ని స్థాయిల ఉద్యోగస్తులందరికి పూర్తిస్థాయిలో బదిలీలు చేపట్టాలి. లేకపోతే అధికార పార్టీ స్థానిక ఎన్నికల్లో నష్టపోయే ప్రమాదముందని గ్రహించాలి.

# పేరులోనే 'సంక్షేమం'!

'కాంగ్రెస్ వస్తుంది.. మార్పు తెస్తుంది' అంటూ ఎన్నికలప్పుడు గొప్పగా ప్రచారం చేశారు. తమది నూటికి నూరు శాతం సంక్షేమ ప్రభుత్వమని ఢంకా బజాయించి మరీ చెప్పుకున్నారు. అధికారంలోకి వచ్చారు. కానీ సంక్షేమ హాస్టళ్ల దుస్థితిలో మాత్రం ఎలాంటి మార్పూ తేలేదు. పేరుకే అవి సంక్షేమ హాస్టళ్లు. లోపలంతా క్షామమే. గత పది రోజులుగా కులవివక్ష పోరాట సంఘం (కేవీపీఎస్) చేపట్టిన హాస్టళ్ల అధ్యయన యాత్రలో బయటపడిన పచ్చినిజం ఇది. రాష్ట్రంలో పాఠశాలలు పునఃప్రారంభించి నెలన్నర పూర్తయింది. హాస్టళ్లలో ఈ విద్యాసంవత్సరానికి గాను ప్రవేశాలు కూడా పూర్తయ్యాయి. కానీ హాస్టళ్లు మాత్రం వసతుల లేమీ, అపరిశుభ్రత ఇతర సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి. నిరుపేద విద్యార్థులకు ఆశ్రయం కల్పించి వారిని ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దడం సంక్షేమ వసతి గృహాల ప్రధాన ఉద్దేశం. కానీ నేడు వసతి గృహాలన్నీ మురుగుకూపాలను తలపిస్తున్నాయి. పర్యవేక్షించే అధికారులు పట్టించుకోక కంపు కొడుతున్నాయి. ఎక్కడచూసినా విరిగిన కిటికీలు, పగిలిన తలుపులు దర్శనమిస్తున్నాయి. ఆవరణమంతా చెత్తాచెదారం, పిచ్చిమొక్క లతో నిండిపోయాయి. ఇక శుభ్రత లేని మరుగుదొడ్లతో ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. విద్యార్థుల ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకునే నాథుడు లేడు. దీనికితోడు నీళ్ల చారు, పురుగుల అన్నం, అర్థాకలితో చదువు, పాములు, తేళ్లు, విషపురుగులతో సహజీవనం. ఇది నేటి సంక్షేమ హాస్టళ్ల దుస్థితి. నిజానికి వేసవి సెలవుల్లో దాదాపు నెలన్నర పాటు వసతి గృహాలన్నీ మూసి ఉన్నాయి. తిరిగి తెరిచేనాటికి వాటిని చక్కదిద్దాల్సిన అధికార యంత్రాంగం ఏమాత్రం పట్టించుకోలేదు. ప్రతి ఏడాది విద్యార్థుల పాలిట ఇదే శాపంగా మారుతున్నది. మరోవైపు హాస్టళ్లలో వంట కోసం టెండర్లు పూర్తికాకపోవడం, మెస్ చార్జీలు సరిపోకపోవడంతో విద్యార్థులకు సరైన ఆహారమందని పరిస్థితి నెలకొంది. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖల పరిధిలో 1750 వసతి గృహాలున్నాయి. అందులో 497 పోస్టు మెట్రిక్, 1,523 ప్రీమెట్రిక్ హాస్టళ్లు. వీటిలో సుమారు రెండున్నర లక్షల మంది విద్యార్థులు వసతి పొందుతున్నారు. ఇటీవల పోస్టుమెట్రిక్ హాస్టళ్లలో చేరికలు పెరుగుతున్నాయి. ప్రస్తుతం వృత్తి విద్యా కోర్సులైన పాలిటెక్నిక్, ఫార్మసీ, ఇంజనీరింగ్ తదితర ప్రవేశాల కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. ఈ ప్రక్రియ పూర్తయ్యే వరకు వీటిలో అడ్మిషన్లు కొనసాగుతాయి. ఇలా వసతి గృహాల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ వసతుల లేమి మాత్రం వారి చదువు లకు ఆటంకంగా మారింది. రాష్ట్రంలో 858 సంక్షేమ హాస్టళ్లు అద్దె భవనాల్లోనే ఉన్నాయి. వాటికి చెల్లించాల్సిన అద్దె బిల్లులు నెలల తరబడి పెండింగ్లో ఉంటున్నాయి. మొత్తంగా సుమారు రూ.12 కోట్ల మేర బకాయిలున్నట్టు అధికార గణాంకాలే చెబుతున్నాయి. కొన్ని హాస్టల్ భవనాలకు ఏడాదికిపైగా బిల్లులు రావడం లేదని అధికారులు అంటున్నారు. నెలల తరబడి అద్దె చెల్లించకపోవడంతో ఖాళీ చేయాలంటూ యజమానులు ఒత్తిడి చేస్తున్నారని హాస్టళ్ల నిర్వాహకులు ఆవేదన చెందుతున్నారు. కొన్ని చోట్ల సంఖ్యకు మించి విద్యార్థులను చేర్చుకుంటున్నారు. దాంతో కనీస వసతులు లేక విద్యార్థులు నానాయాతన అనుభవిస్తున్నారు. 2016నుండి మెస్చార్జీల కోసం కేవలం రూ.1500 మాత్రమే అందిస్తున్నారు. ఆకాశాన్నంటుతున్న ధరలకూ, ప్రభుత్వం ఇస్తున్న మెస్ చార్జీలకు ఏమాత్రం పొంతనలేదు. విద్యార్థులకు అందించాల్సిన ఆహార పదార్థాల్లో నాణ్యతా ప్రమాణాలు ఏమాత్రం ఉండటం లేదు. చాలీచాలని భోజనం, టిఫిన్తో సరిపెట్టుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. అలాగే ప్రభుత్వ వైద్యాధికారులు హాస్టల్ను నెలకోసారి సందర్శించి విద్యార్థుల ఆరోగ్య సమస్యల్ని తెలుసుకోవాలనే జీవో కూడా ఉంది. కానీ ఇది ఎక్కడా అమలవడం లేదు. చాలా హాస్టళ్లలో అమ్మాయిలకు రక్షణే లేదు. ఇక కాస్మోటిక్ ఛార్జీల గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంతమంచిది.




ఎందుకంటే ప్రభుత్వం వీటిని కేవలం మొక్కుబడిగా మాత్రమే చెల్లిస్తోంది. అమ్మాయిలకు నెలకు ఇస్తున్న రూ.75లతో కనీసం కొబ్బరి నూనె కూడా వచ్చే పరిస్థితి లేదు. అవి కూడా నాలుగు నెలలు నుండి పెండింగ్లోనే ఉన్నాయి. ఇలాంటి ఎన్నో సమస్యలతో ఈ హాస్టళ్లు సంక్షేమం కరువై సంక్షోభంతో అల్లాడుతున్నాయి. ఈ సమస్యలన్నీ పరిశీలిస్తే సర్కారు ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల సమస్యలను గాలికొదిలేసిందనేది స్పష్టం. పైగా హాస్టళ్లల్లో సమస్యలు పరిష్కరించాలని పోరాడుతున్న విద్యార్థి సంఘ నాయకులను అన్యాయంగా అరెస్టు చేస్తున్నారు. దేశ భవితకు పునాదిరాళ్ళై విద్యార్థుల సంక్షేమాన్ని విస్మరించడం తగదన్నది జనవాక్కుగా ఉంది. కనుక ఇప్పటికైనా రేవంత్ సర్కారు స్పందించాలి. సంక్షేమ హాస్టళ్లల్లో సమస్యలు పరిష్కరించేందుకు పూనుకోవాలి.

# నిర్లక్ష్యం వీడాలి....




ఐఎఎస్ కావాలన్న కలను నిజం చేసుకునేందుకు దేశ రాజధానిలో శిక్షణ పొందుతున్న ముగ్గురు అభ్యర్థులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరం. వర్షాల కారణంగా సెల్లార్‌లోని లైబ్రరీలోకి భారీగా వరద నీరు రావడంతో, వారు బలయ్యారు. ఇది ముమ్మాటికీ మానవ నిర్లక్ష్య విషాదం! ఐఎఎస్ సహా ఏ ప్రభుత్వ ఉద్యోగం సంపాదించాలన్నా మహా నగరాల్లో లక్షలు ఖర్చు చేసి, కోచింగ్ తీసుకుంటేనే సాధ్యం అనే భావన అభ్యర్థుల్లోనూ, వారి తల్లిదండ్రుల్లోనూ ఉంది. దీన్ని ఆసరాగా తీసుకుని పుట్టగొడుగుల్లా లక్షల సంఖ్యలో కోచింగ్ సెంటర్లు పుట్టుకొస్తున్నాయి. ఢిల్లీలోనే వెయ్యికిపైగా సెంటర్లున్నాయి. అగ్నికీలల్లో హాహాకారాలు చేస్తూ 22 మంది విద్యార్థులు బలైన 2019 నాటి గుజరాత్ సూరత్‌లోని కోచింగ్ సెంటర్ ఘటనను గుర్తుకు తెచ్చేలా నేటి ఘటన ముగ్గురిని జలసమాధి చేసింది. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు పాలకులు మొసలి కన్నీరు కార్చడం, హడావిడి చేయడం ఆ తరువాత మరిచిపోవడం అలవాటుగా మారిపోవడమే ఈ విషాదాలకు కారణం. భారీ వర్షాలు వరదలు వస్తే ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ తదితర మహా నగరాలన్నీ రోజుల తరబడి నీట మునగడం సర్వ సాధారణ విషయంగా మారిపోయింది. ఇటువంటి పరిస్థితుల్లో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్న స్పృహ పాలకులు, అధికారుల్లో ఏ కోశానైనా ఉందా? భవనాల బేస్‌మెంట్లలో వెంటిలేషన్ ఉండదు. లోపలికి రావడం, బయటకు వెళ్లడం ఒక సవాలే. నీరు బయటకు వెళ్లే మార్గమే లేదు. వాహనాల పార్కింగ్, స్టోర్ రూమ్‌లు, విద్యుత్ పరికరాలు, జనరేటర్లు వంటి వాటికే సెల్లార్‌లు వినియోగించాలని నిబంధనలున్నాయి. ఎన్‌ఓసికి భిన్నంగా సెల్లార్‌లో రావూస్ ఐఎఎస్ అకాడమీ లైబ్రరీ ఏర్పాటు చేసింది. నెలకు రూ.5 వేలు ఫీజు చెల్లిస్తేనే లైబ్రరీలోకి అనుమతిస్తారని, బయో మెట్రిక్ డోర్ ఏర్పాటు చేశారని విద్యార్థులు చెబుతున్నారు. అది తెరుచుకోకపోవడం వల్లే తెలుగమ్మాయి తాన్యా సోనిసహా ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఘటన జరిగిన తరువాత ఎనిమిదిమందిని అరెస్టు చేయడం, అధికారులపై చర్య తీసుకోవడం, బుల్డోజర్లతో కొన్ని ఆక్రమణలను తొలగించడం, రావూస్ అకాడమీ సహా 13 కోచింగ్ సెంటర్ల బేస్‌మెంట్ల మూత, సెల్లార్‌లలో నిర్మాణాలకు సీల్ వేయడం చకచకా జరిగిపోయాయి. ఘటనకు ముందే ఇలాంటి ప్రమాదానికి అవకాశముందంటూ ఎందరో ఫిర్యాదులు చేసినా ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (ఎంసిడి) మొద్దు నిద్రపోయింది. గత వారమే ఓ ఐఎఎస్ అభ్యర్థి విద్యుత్‌షాక్‌తో మరణించినా చలనం లేదు. 'ఎన్‌ఓసి లేకుండా బేస్‌మెంట్‌లో తరగతి గది నడుపుతున్నారు సరైన వెంటిలేషన్ కూడా లేదు. పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉంది. విద్యార్థుల ప్రాణాలను పణంగా పెడుతున్నారు.' అంటూ ప్రమాదానికి గురైన సంస్థ విద్యార్థి ఒకరు నెల రోజుల క్రితమే ఎంసిడికి ఫిర్యాదు చేశారు. మధ్యలో రెండుసార్లు రిమైండర్లు పంపి 'సార్.. ఇది అత్యవసర సమస్య.. విద్యార్థుల ప్రాణాలకు భద్రత కల్పించండి' అంటూ మొరపెట్టుకున్నా వినేవారే కరువయ్యారు. నేటికీ ఆ ఫిర్యాదు 'ప్రాసెస్'లోనే ఉంది! కనీస సౌకర్యాలు, భద్రత, వెంటిలేషన్ కూడా లేని నరకంలో ఉన్నామంటూ లక్షలు ఫీజు కట్టిన ఓ విద్యార్థి సిజెఐకి లేఖ రాశారు. కోచింగ్ సెంటర్ల ధనాపేక్ష, అధికార యంత్రాంగం నేరపూరిత నిర్లక్ష్యానికి ఇకనైనా స్వస్తి పలకాలి. ఈ పాపం ఎవరిది? ప్రతిపక్షాలను వేధిస్తూ ఢిల్లీ సిఎంను అరెస్టు చేయించి, బిల్లు ద్వారా రాష్ట్ర ప్రభుత్వ అధికారాలన్నీ లెఫ్టినెంట్ గవర్నర్‌కు కట్టబెట్టిన మోడీ నేతృత్వంలోని ఎన్‌డిఎ సర్కారుది కాదా? 15 ఏళ్లపాటు ఎంసిడిని ఏలి, అక్రమ కట్టడాలను అనుమతించిన బిజెపి పాలక వర్గానిది కాక ఇంకెవరిది! 67 కేంద్రాలకే ఎన్‌ఓసి ఉంటే. ఢిల్లీలో వెయ్యికిపైగా కోచింగ్ సెంటర్లు నడిపేందుకు ఎందుకు అనుమతించారు? ఢిల్లీలో నిజమైన అధికారం చెలాయిస్తున్న కేంద్ర హోం మంత్రి ఈ ఘటనపై సమాధానం చెప్పాలి. విద్య వ్యాపారీకరణ, కేంద్రీకరణకు స్వస్తి చెప్పాలి. బహుళ అంతస్తుల భవన నిర్మాణ దశ నుంచి ప్రభుత్వ వివిధ శాఖలు సమన్వయంతో తనిఖీలు నిర్వహించి, ప్రజల భద్రతకు పూర్తి భరోసానివ్వాలి. నిర్లక్ష్యం వహించిన శాఖలను, సంబంధిత అధికారుల్ని కఠినంగా శిక్షించాలి.

# ఇకపై భరించలేను..

## రిటైర్‌మెంట్ ప్రకటించిన స్టార్ ఇండియా షట్లర్



'ఇంకోసారి నేను దీని జోలికి వెళ్లలేను..' అని అశ్విని పొన్నప్ప తన ఒలింపిక్ కెరీర్ నుంచి రిటైర్‌మెంట్ తీసుకున్న తర్వాత చెబుతోంది. మల్టీ-స్పోర్ట్ ఈవెంట్‌లో ఆస్ట్రేలియాకు చెందిన సెట్యానా మపాసా మరియు ఏంజెలా యుతో జరిగిన గ్రూప్ సి బ్యాడ్మింటన్ మహిళల జట్టు మ్యాచ్‌లో నిరాశపరిచిన తర్వాత స్టార్ ఇండియా షట్లర్ అశ్విని పొన్నప్ప ఒలింపిక్స్ నుండి రిటైర్మెంట్ ప్రకటించింది .మ్యాచ్ అనంతరం పొన్నప్ప మాట్లాడుతూ.. దాన్ని అధిగమించేందుకు ఎంతో మానసిక శక్తి అవసరమని చెప్పింది. భారత షట్లర్ ఇకపై ఇంత ఒత్తిడి భరించలేనని పేర్కొంది. "ఎమోషనల్‌గానూ, మెంటల్‌గానూ చాలా ఇబ్బంది పడతాను, నేను మళ్ళీ దీని జోలికి వెళ్ళలేను. ఇది అంత తేలిక కాదు, మీరు కొంచెం చిన్నవారైతే ఇవన్నీ తీసుకోవచ్చు. ఇంత కాలం ఆడిన నేను ఇక భరించలేను" అని పొన్నప్పపేర్కొంది . మహిళల టీమ్ ఈవెంట్‌లో, భారత మహిళల ద్వయం అశ్విని పొన్నప్ప మరియు తనీషా క్రాస్టో గ్రూప్ సిలో వరుసగా మూడోసారి ఓటమికి గురై నాలుగో స్థానంలో నిలిచి గ్రూప్ దశలోనే నిష్క్రమించారు. మంగళవారం జరిగిన వరుస గేమ్‌లలో 15-21, 10-21తో ఆస్ట్రేలియా ద్వయం సెట్యానా మపాసా, ఏంజెలా యుపై ఓటమిని చవిచూశారు. ఆస్ట్రేలియన్ జట్టుతో జరిగిన ఔటింగ్‌లో భారత మహిళల ద్వయం పోరాడింది. ఇదిలావుండగా, పారిస్ ఒలింపిక్స్‌లో మంగళవారం ఇండోనేషియాకు చెందిన ఫజర్ అల్ఫియాన్ మరియు ముహమ్మద్ రియాన్ ఆర్డియాంటోపై వరుస గేమ్‌ల విజయంతో భారతదేశపు స్టార్ పురుషుల ద్వయం సాత్విక్‌సాయిరాజ్ రంకిరెడ్డి మరియు చిరాగ్ శెట్టి బ్యాడ్మింటన్ డబుల్స్‌లో క్వార్టర్స్‌కు టిక్కెట్టును పంచుకున్నారు . మూడో ర్యాంక్‌లో ఉన్న భారత జోడీ గ్రూప్ సి లీడర్‌లుగా నాకౌట్‌కు చేరుకుంది. 40 నిమిషాల పాటు జరిగిన గేమ్‌లో సాత్విక్ మరియు చిరాగ్ ఆల్-ఇంగ్లండ్ విజేతలపై ఆధిపత్యం చెలాయించారు మరియు 21-13, 21-13 తేడాతో విజయం సాధించారు. సునాయాస విజయాన్ని నమోదు చేసేందుకు భారత జోడీ ఒక్కో పాయింట్ కోసం తీవ్రంగా శ్రమించింది. తొలి గేమ్‌లో భారత జోడీ 5-3తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది, అయితే ఇండోనేషియా జంట వరుసగా రెండు పాయింట్లు సాధించి స్కోర్‌లైన్‌ను 5-5తో సమం చేసింది. ఇది ముందుకు వెనుకకు వ్యవహారంగా మారింది, కానీ భారత ద్వయం వారి గేమ్‌ను పెంచింది మరియు చివరికి నాలుగు పాయింట్ల ఆధిక్యాన్ని సాధించింది, స్కోర్‌లైన్‌ను 15-11 చేసింది. వీరిద్దరూ వెనుదిరిగి చూడలేదు మరియు మొదటి గేమ్‌లో 21-13తో విజయం సాధించారు. ప్రతి పాయింట్‌కి రెండు జోడీలు నెక్-టు-నెక్‌గా వెళ్లడంతో రెండవ గేమ్ ఇదే కథ. 11-8 తర్వాత, భారత స్టార్ ద్వయం వరుసగా ఆరు పాయింట్లు సాధించి నాకౌట్ దశకు చేరుకుంది. వారు ఆటను ఛేదించడానికి షాట్‌ల వర్షం కురిపించడంతో కనికరంలేని, దూకుడు కొనసాగింది.

# ఒలింపిక్స్‌లో పతకం గెల్చిన స్విమ్మర్..

# ఉద్వేగానికి గురిచేసిన భార్య సర్‌ప్రైజ్




ఇంటర్నెట్‌డెస్క్: ఒలింపిక్స్‌లో పతకం గెలిచిన ఆనందంలో ఉన్న ఓ క్రీడాకారుడికి ఆయన సతీమణి ఇచ్చిన సర్‌ప్రైజ్ ఉద్వేగానికి గురిచేసింది. స్టాండ్స్‌లో నుంచి ఆమె ప్రదర్శించిన కార్డును చూసి అతడి పతకానందం రెట్టింపైంది. ఇంతకీ విషయం ఏంటంటే.. యూఎస్ స్విమ్మర్ ర్యాన్ మర్ఫీ 100 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్ విభాగంలో కాంస్య పతకాన్ని దక్కించుకున్నాడు. విజేతలకు మెడల్స్ అందిస్తోన్న తరుణంలో ర్యాన్.. స్టాండ్స్‌లో ఉన్న తన భార్య బ్రిడ్జెట్ వైపు చూశాడు. అప్పుడు ఆమె ఒక ప్లకార్డును చూపించింది. దాని మీద ఉన్న సందేశం చదివి అతడు ఉద్వేగానికి గురయ్యాడు. "ర్యాన్..మనకు అమ్మాయి పుట్టబోతోంది" అని దానిపై రాసి ఉంది. తన బేబీ జెండర్ గురించి ఆ స్విమ్మర్‌కు అప్పుడే తెలిసింది. తన భర్త పతకం గెలిచిన వేళ.. బ్రిడ్జెట్ అతడికి మరపురాని సర్‌ప్రైజ్ ఇచ్చింది. టీమ్ యూఎస్‌ఏ ఇన్‌స్టాగ్రాం ఖాతాలో ఈ దృశ్యాలను షేర్ చేశారు. దీనిపై నెటిజన్లు కామెంట్ల వర్షం కురిపించారు. వారిలో లెజెండ్ స్విమ్మర్ మైఖెల్ ఫెల్ప్స్ కూడా ఉన్నాడు. "ఏ పతకమైనా దీనిముందు తక్కువే. కంగ్రాట్స్ మర్ఫీ " అని మరో మాజీ స్విమ్మర్ పోస్టు చేశారు. 100 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్‌లో.. పారిస్‌తో కలిపి వరుసగా మూడోసారి పతకాన్ని సాధించాడు. రియోలో గోల్డ్, టోక్యోలో కాంస్యం దక్కించుకున్నాడు. ఇక ఈ విశ్వక్రీడల్లో అతడు 200 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్‌లో పోటీ పడనున్నాడు.ు

# ఒలింపిక్స్ లో రైతు బిడ్డ పతకం తెచ్చాడు

### షూటింగ్ అంటేనే ఖరీదైన క్రీడ.. కానీ తనది




వ్యవసాయ ఆధారిత కుటుంబం.. ప్రతి రోజు 35 కిలో మీటర్లు ప్రయాణించి షూటింగ్ రేంజ్‌కు వెళ్లాలి. బస్సులో వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు.. ఏదైనా సొంత వాహనంపై వెళ్లాలంటే అనుకూలించని ఆర్థిక పరిస్థితులు.. అయినా ఇవేమి ఆ యువ షూటర్ కలకు అడ్డుగా నిలవలేదు. ఇలాంటి కష్టాలను చూసి అతనేమి షూటింగ్ నుంచి పారిపోలేదు. ఎక్కడైతే నిరాశపడ్డాడో అక్కడే తనకంటూ ఓ గమ్యాన్ని సృష్టించుకున్నాడు.. ఎక్కడైతే పతకం కోల్పోయాడో.. అక్కడే తొలి ఒలింపిక్ మెడల్ గెలిచాడు. అతనే హర్యానాకు చెందిన 22 ఏండ్ల యంగ్ షూటర్ సరబ్‌జోత్ సింగ్.

### తండ్రి త్యాగం.. తాత

అండపారిస్‌లో మూడు రోజుల కిందట మెన్స్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఫైనల్ చేరడంలో సరబ్‌జోత్ విఫలమయ్యాడు. మను భాకర్ పతకం నెగ్గడంతో ఆమెతో కలిసి బరిలోకి దిగాలంటే నైపుణ్యాన్ని పెంచుకోవాలి. సరిగ్గా అదే దిశగా ఆలోచన చేసిన సరబ్ ఉన్న ఫలంగా ప్రాక్టీస్ పెంచాడు. మనుతో సమంగా గురి తప్పకుండా బుల్లెట్లు దింపాడు. దాని ఫలితమే ఒలింపిక్స్‌లో తొలి పతకాన్ని అందుకోవడంతో పాటు ఇండియాకు రెండో మెడల్ రావడంలో భాగమయ్యాడు. సరబ్‌ది అంబాలాలోని ధీన్ అనే చిన్న గ్రామం. వసతి, సౌకర్యాలు కూడా అంతంత మాత్రమే. అలాంటి గ్రామం నుంచి ఒలింపిక్ షూటర్ వస్తాడని ఎవరూ ఊహించి ఉండరు. 2016లో షూటింగ్ మొదలుపెట్టిన సరబ్‌కు ఆరంభంలో అన్నీ కష్టాలే. ప్రతి రోజు 35 కిలో మీటర్లు ప్రయాణించి అంబాలాలోని అభిషేక్ రాణా రేంజ్‌కు వెళ్లాల్సి వచ్చేది. ఎక్విప్‌మెంట్‌తో బస్సు ప్రయాణం తలకు మించిన భారంగా ఉండేది. దీనికి తోడు తండ్రి ఆదాయంతో కుటుంబ పోషణ మాత్రమే గడిచేది. కానీ ఖరీదైన షూటింగ్ పరికరాలు సమకూర్చుకోవడం కష్టమయ్యేది. కానీ అదే సమయంలో యూఎస్‌కు చెందిన తన తాత అండగా నిలిచాడు. రాజీ పడకుండా ఎప్పటికప్పుడు ఖరీదైన పరికరాలు అందించాడు. మూడేండ్ల తర్వాత చేతన్ అనే స్నేహితుడు తోడుగా నిలవడంతో సరబ్ వెనుదిరిగి చూసుకోవాల్సిన అవసరం రాలేదు. 2019 నుంచి ఖేలో ఇండియాలో భాగం కావడం కూడా సరబ్‌కు కలిసొచ్చింది. ప్రఖ్యాత కోచ్‌లతో కలిసి పని చేసే అవకాశం రావడంతో తన తప్పులను తెలుసుకుంటూ గురిపై పట్టు పెంచుకుని వరల్డ్ టోర్నీల్లో పతకాలు గెలిచాడు. అయితే మెగా గేమ్స్‌లో మెన్స్ కేటగిరీలో విఫలమైనప్పుడు మాత్రం తన పాత రోజులు గుర్తుకు వచ్చాయని సరబ్ చెప్పాడు. మొత్తానికి ఎనిమిదేండ్ల తర్వాత తన కల ఫలించినందుకు చాలా సంతోషంగా ఉందన్నాడు. ఫైనల్ తర్వాత.. మా నాన్న నా కోసం ఏం చేశాడు, మా తాత మద్దతు, నా కెరీర్‌లో మొదటి రెండేండ్లు బస్సులో ఒంటరి ప్రయాణం, స్నేహితుల అండ.. ఇప్పుడు ఒలింపిక్ పతకం ఇలా ప్రతి అంశం గుర్తుకు వచ్చింది. నా కోసం కష్టపడిన వీరందరికి నేను ఏమీ ఇవ్వగలను. నా తల్లిదండ్రుల జీవితాలు బాగుపడాలని మాత్రం ఆశిస్తున్నా.

# ఎదురులేని సాత్విక్-చిరాగ్ జోడీ




పారిస్: పురుషుల డబుల్స్ బ్యాడ్మింటన్ విభాగంలో భారత్‌కు చెందిన సాత్విక్ సాయిరాజ్‌చిరాగ్ శెట్టి మరో విజయం సాధించింది. మంగళవారం ఇండోనేషియాకు చెందిన మహ్మద్ రియాన్‌ఫజర్ అల్ఫియాన్ జంటతో జరిగిన పోరులో సాత్విక్ జంట జయభేరి మోగించింది. 40 నిమిషాల పాటు సాగిన పోరులో భారత జంట 2113, 2113 తేడాతో జయకేతనం ఎగుర వేసింది. ఆరంభం నుంచే భారత జోడీ పూర్తి ఆధిపత్యం చెలాయించింది. ప్రత్యర్థి జోడీకి ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా ముందుకు సాగింది. ఇదే క్రమంలో వరుసగా రెండు సెట్లు గెలిచి క్వార్టర్ ఫైనల్‌కు చేరుకుంది.

# ఒలింపిక్స్ హాకీ క్వార్టర్ ఫైనల్స్ లో భారత్!



ప్రపంచ, ఒలింపిక్స్ మాజీ చాంపియన్ భారత్ వరుసగా రెండోసారి ఒలింపిక్ గేమ్స్ క్వార్టర్ ఫైనల్స్ కు చేరుకొంది. గ్రూప్ లీగ్ లో రెండోవిజయంతో నాకౌట్ రౌండ్లో చోటు ఖాయం చేసుకొంది. పారిస్ ఒలింపిక్స్ ఐదోరోజు పోటీలలో భారత్ కు మిశ్రమ ఫలితాలు దక్కాయి. బ్యాడ్మింటన్, విలువిద్య వ్యక్తిగత విభాగాలతో పాటు..పురుషుల హాకీలో భారత్ మెరుగైన ఫలితాలు సాధించింది.

### ఐర్లాండ్ పై 2-0 గోల్స్ తో విజయం...

హర్మన్ ప్రీత్ సింగ్ నాయకత్వంలోని భారతజట్టు వరుసగా రెండో ఒలింపిక్స్ లో ఏదో ఒక పతకం సాధించాలన్న పట్టుదలతో పారిస్ ఒలింపిక్స్ బరిలో నిలిచింది. ఆస్ట్రేలియా, బెల్జియం, న్యూజిలాండ్, అర్జెంటీనా, ఐర్లాండ్ లాంటి హేమాహేమీజట్లతో కూడిన పూల్ -బీ లీగ్ మొదటి మూడురౌండ్ల మ్యాచ్ ల్లో భారత్ రెండు విజయాలతో అజేయంగా నిలిచింది. గ్రూప్ తొలిమ్యాచ్ లో న్యూజిలాండ్ పై గట్టిపోటీ ఎదుర్కొని విజయం సాధించిన భారత్..రెండోరౌండ్లో పవర్ ఫుల్ అర్జెంటీనాతో హోరాహోరీగా సాగిన పోరులో ఆఖరి నిముషం గోలుతో మ్యాచ్ ను 1-1తో డ్రాగా ముగించడం ద్వారా ఊపిరిపీల్చుకోగలిగింది.

### హర్మన్ ప్రీత్ డబుల్ ధమాకా...

ఐర్లాండ్ తో జరిగిన గ్రూపు మూడవ రౌండ్ పోటీలో సైతం భారత్ స్థాయికి తగ్గట్టుగా రాణించలేకపోయింది. మిగిలినజట్లతో పోల్చిచూస్తే అత్యంత బలహీనంగా ఉన్న ఐర్లాండ్ ను ఓడించడానికి భారత్ తుదివరకూ పోరాడాల్సి వచ్చింది. ఆట మొదటి భాగం 11, 19 నిముషాలలో కెప్టెన్ హర్మన్ ప్రీత్ సింగ్ అందించిన పెనాల్టీ కార్నర్ గోల్స్ తో 2-0తో పైచేయి సాధించినా ..రెండో భాగంలో ఒక్కగోలూ చేయలేకపోయింది. పైగా ..ప్రత్యర్థి ఐర్లాండ్ కు 10 పెనాల్టీకార్నర్ లు సమర్పించుకొని..పటిష్టమైన డిఫెన్స్ తో కాచుకోవాల్సి వచ్చింది. భారత దిగ్గజ గోల్ కీపర్ శ్రీజేష్ మరోసారి తన అనుభవాన్నంతా ఎదుర్కొని ప్రత్యర్థిజట్టుకు గోల్ కాకుండా నిలువరించగలిగాడు. దీంతో భారత్ 2-0 గోల్స్ తో రెండో విజయం సాధించడం ద్వారా తన పాయింట్ల సంఖ్యను 7కు పెంచుకొంది.

### నాలుగు గోల్స్ తో హర్మన్ అగ్రస్థానంలో

భారతజట్టు మొదటి మూడు గేమ్ ల్లో సాధించిన మొత్తం 6 గోల్స్ లో భారత కెప్టెన్ కమ్ పెనాల్టీకార్నర్ స్పెషలిస్ట్ హర్మన్ ప్రీత్ సింగ్ ఒక్కడే నాలుగు గోల్స్ చేయడం ద్వారా టాపర్ గా నిలిచాడు. ఆడిన మొదటి మూడురౌండ్ల మ్యాచ్ ల్లోనూ అజేయంగా నిలవడం ద్వారా భారత్ 7 పాయింట్లతో పూల్ -బీ నుంచి క్వార్టర్ ఫైనల్స్ నాకౌట్ రౌండ్లో చోటు సంపాదించగలిగింది. గ్రూప్ ఆఖరి రెండు రౌండ్ల పోటీలలో దిగ్గజ ఆస్ట్రేలియా, బెల్జియం జట్లతో భారత్ పోటీపడాల్సి ఉంది. ఒలింపిక్ విజేత బెల్జియం, రన్నరప్ ఆస్ట్రేలియాజట్ల నుంచి భారతజట్టుకు అసలు సిసలు పరీక్ష ఎదురుకానుంది.

### ప్రి-క్వార్టర్ ఫైనల్లో పీవీ సింధు...

బ్యాడ్మింటన్ మహిళల సింగిల్స్ ప్రీ-క్వార్టర్ ఫైనల్స్ కు రెండు ఒలింపిక్స్ పతకాల విజేత, తెలుగుతేజం పీవీ సింధు అలవోకగా చేరుకొంది. గ్రూపులీగ్ లో వరుసగా రెండో గెలుపుతో నాకౌట్ రౌండ్లో అడుగుపెట్టింది. తన గ్రూపు ప్రారంభమ్యాచ్ లో మాల్దీవ్స్ ప్లేయర్ ఫతిమాత్ ను 21-9, 21-6తో చిత్తు చేయడం ద్వారా పతకం వేట ప్రారంభించిన సింధు..రౌండో మ్యాచ్ లో ఎస్తోనియా ప్లేయర్ క్రిస్టిన్ కుబాను కేవలం 32 నిముషాలలోనే ఓడించింది. 21-5, 21-10 పాయింట్లతో సింధు వరుసగా రెండో విజయం సాధించింది. క్వార్టర్ ఫైనల్స్ లో చోటు కోసం జరిగే ప్రీ-క్వార్టర్ ఫైనల్స్ పోరులో చైనా యువచాంపియన్ బింగ్ జియావోతో సింధు తలపడనుంది. గత ఒలింపిక్స్ కాంస్య పతకం పోటీలో బింగ్ జియావోను 21-13, 21-15తో అధిగమించిన సింధు ప్రస్తుత పారిస్ ఒలింపిక్స్ లో మాత్రం ప్రీ-క్వార్టర్ ఫైనల్స్ దశలోనే అదే ప్రత్యర్థితో తలపడనుంది. 2016 రియో ఒలింపిక్స్ లో రజత, 2020 టోక్యో ఒలింపిక్స్ లో కాంస్య పతకం సాధించిన సింధు..వరుసగా మూడో ఒలింపిక్స్ లో ఏదో ఒక పతకం సాధించాలన్న పట్టుదలతో ఉంది.

### సత్తాచాటిన భారత యువఆర్చర్లు....

విలువిద్య టీమ్ విభాగాలలో విఫలమైన భారత ఆర్చర్లు వ్యక్తిగత విభాగం పోటీలలో మాత్రం రాణించారు. మహిళల రికర్వ్ విభాగంలో భజన్ కౌర్, పురుషుల రికర్వ్ విభాగంలో తెలుగుతేజం ధీరజ్ బొమ్మదేవర వరుస విజయాలతో ప్రీ-క్వార్టర్ ఫైనల్స్ రౌండ్ చేరుకోగలిగారు. తన జీవితంలో తొలిసారిగా ఒలింపిక్స్ లో పాల్గొంటున్న భజన్ కౌర్ తొలిరౌండ్లో పోలెండ్ ప్లేయర్ వియోలెటా మిస్ జోర్ ను 6-0తో చిత్తు చేసింది. రెండోరౌండ్లో ఇండోనేసియాకు చెందిన సిఫా కమల్ నూర్ పిఫాను 7-3తోను అధిగమించింది పురుషుల రికర్వ్ వ్యక్తిగత విభాగంలో ఆంధ్రప్రదేశ్ ఆర్చర్ ధీరజ్ బొమ్మదేవర వరుస విజయాలతో ఆఖరి 16 రౌండ్ కు చేరుకొన్నాడు.

### పతకాలపట్టిక 35వ స్థానంలో భారత్...

పారిస్ ఒలింపిక్స్ 5వరోజు పోటీలు ముగిసే సమయానికి భారత్ 2 కాంస్యాలతో పతకాల పట్టిక 35వ స్థానంలో కొనసాగుతోంది. చైనా 7 స్వర్ణాలతో సహా మొత్తం 15 పతకాలతో అగ్రస్థానంలో కొనసాగుతోంది. జపాన్ 7 స్వర్ణ, 2 రజత, 4 కాంస్యాలతో సహా 13 పతకాలతో రెండు, ఆతిథ్య ఫ్రాన్స్ 6 స్వర్ణ, 9 రజత, 4 కాంస్యాలతో సహా 19 పతకాలతో మూడు స్థానాలలో కొనసాగుతున్నాయి. ఆస్ట్రేలియా 6 స్వర్ణ, 4 రజత, 1 కాంస్యతో సహా 11 పతకాలతో నాలుగోస్థానంలో నిలిచింది. దక్షిణ కొరియా 5, అమెరికా 6 స్థానాలలో ఉన్నాయి. షూటింగ్ పిస్టల్ విభాగంలో భారత షూటర్ మను బాకర్ రెండు కాంస్య పతకాలు సాధించడంతో భారత్ పతకాల పట్టిక 35వ స్థానంలో నిలువగలిగింది.

# శ్రీలంకతో టీ-20 సిరీస్ లో భారత్ 'టాప్ గేర్'!

ప్రపంచ చాంపియన్ భారత్ శ్రీలంక గడ్డపై మరో టీ-20 సిరీస్ సాధించింది. కెప్టెన్ గా సూర్యకుమార్ తనజట్టును మరో సిరీస్ లో విజేతగా నిలిపాడు. ధూమ్ ధామ్ టీ-20 ఫార్మాట్లో నయాకోచ్ గౌతం గంభీర్, సరికొత్త కెప్టెన్ సూర్యకుమార్ ల నేతృత్వంలో తొలిసిరీస్ విజయంతో బోణీ కొట్టింది. శ్రీలంకతో జరుగుతున్న తీన్మార్ సిరీస్ మొదటి రెండుమ్యాచ్ ల్లోనే సిరీస్ విజయాన్ని ఖాయం చేసుకోగలిగింది.




### శ్రీలంకకు దెబ్బ మీద దెబ్బ....

టీ-20 ఫార్మాట్లో 8వ ర్యాంకర్ గా ఉన్న శ్రీలంక తొలి పోరులో గట్టి పోటీ ఇచ్చినా..మిడిలార్డర్ వైఫల్యంతో రెండో టీ-20లో తేలిపోయింది. సిరీస్ అవకాశాలను సజీవంగా నిలుపుకోవాలంటే నెగ్గితీరాల్సిన ఈ పోరును సైతం పల్లెకెలీ ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగానే నిర్వహించారు. టాస్ నెగ్గి ముందుగా బ్యాటింగ్ కు దిగిన శ్రీలంక ఒక దశలో 2 వికెట్లకు 130 పరుగుల స్కోరుతో పటిష్టమైన స్థితిలో కనిపించినా..మిడిలార్డర్ కుప్పకూలడంతో 20 ఓవర్లలో 9 వికెట్లకు 161 పరుగుల స్కోరుకే పరిమితమయ్యింది. కుశాల్ పెరెరా 34 బంతుల్లో 53 పరుగులు, పతుమ్ నిస్సంకా 24 బంతుల్లో 32, కమిందు మెండిస్ 23 బంతుల్లో 26 పరుగులు సాధించారు. భారత బౌలర్లలో లెగ్ స్పిన్నర్ రవి బిష్నోయ్ 26 పరుగులిచ్చి 3 వికెట్లు, హార్థిక్ పాండ్యా, అక్షర్ పటేల్ చెరో 2 వికెట్లు పడగొట్టారు.

### వానదెబ్బతో....

శ్రీలంక ఇన్నింగ్స్ ముగిసిన వెంటనే పడిన వర్షంతో చాలాసేపు ఆట నిలిచిపోయింది. దీంతో డక్ వర్త్ లూయిస్ విధానం పాటించడం ద్వారా భారతలక్ష్యాన్ని 8 ఓవర్లలో 78 పరుగులుగా నిర్ణయించారు. ఓపెనర్ యశస్వి జైశ్వాల్ 30, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ 12 బంతుల్లో 4 ఫోర్లు, ఓ సిక్సర్, హార్థిక్ పాండ్యా 9 బంతుల్లో 4 ఫోర్లు, ఓసిక్సర్ తో22 పరుగులు సాధించడంతో మరో 9 బంతులు మిగిలిఉండగానే భారత్ 7 వికెట్ల విజయంతో సిరీస్ ను 2-0తో ఖాయం చేసుకోగలిగింది. భారత్ విజయంలో ప్రధాన పాత్ర వహించిన లెగ్ స్పిన్నర్ రవి బిష్ణోయ్ కి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

### ఇదేజోరు కొనసాగిస్తాం- సూర్య...

టీ-20 ఫార్మాట్లో తమజట్టు ఇదే జోరు, దూకుడు కొనసాగిస్తుందని సిరీస్ విజయానంతరం భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ప్రకటించాడు. ప్రస్తుత సిరీస్ లోని తొలి టీ-20 ని 43 పరుగులతో గెలుచుకొన్న భారత్ రెండోమ్యాచ్ ను 7 వికెట్లతో సొంతం చేసుకోగలిగింది.

### యశస్వీ జైశ్వాల్ 1000 పరుగుల రికార్డు...

భారతయువ ఓపెనర్ యశస్వీ జైశ్వాల్ ప్రస్తుత సిరీస్ రెండోమ్యాచ్ లో 30 పరుగులు సాధించడం ద్వారా..ప్రస్తుత ఏడాదిలో వెయ్యి పరుగులు సాధించిన తొలి బ్యాటర్ గా రికార్డు నెలకొల్పాడు. క్రికెట్ మూడు ఫార్మాట్లలోనూ ఆడిన మ్యాచ్ ల ద్వారా 1000 పరుగుల మైలురాయిని చేరుకోగలిగాడు. కేవలం 13 అంతర్జాతీయ మ్యాచ్ ల్లోనే యశస్వీ ఈ అరుదైన రికార్డు నెలకొల్పగలిగాడు. యశస్వీ సాధించిన మొత్తం 1023 పరుగుల్లో 2 సెంచరీలు, 5 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 94.54 స్ట్రయిక్ రేటుతో 63.93 సగటుతో వెయ్యి పరుగుల మైలురాయిని చేరగలిగాడు. శ్రీలంక ఆటగాడు కుశల్ మెండిస్ 26 మ్యాచ్ ల్లో 888 పరుగులతో రెండు, అఫ్ఘన్ బ్యాటర్ ఇబ్రహీం జద్రాన్ 25 మ్యాచ్ ల్లో 844 పరుగులతో మూడు స్థానాలలో ఉన్నారు. ప్రస్తుత ఏడాదిలో 6 టెస్టులు, 11 ఇన్నింగ్స్ ఆడిన యశస్వి 74.00 సగటుతో740 పరుగులు సాధించాడు. ఇందులో రెండు ద్విశతకాలు,3 అర్ధశతకాలు ఉన్నాయి. అత్యధిక వ్యక్తిగత స్కోరు 214 నాటౌట్ కావడం విశేషం. 7 టీ-20 మ్యాచ్ ల్లో 175. 77 స్ట్రయిక్ రేటుతో 283 పరుగులు సాధించాడు. రెండు హాఫ్ సెంచరీలతో 47.16 సగటు నమోదు చేశాడు.

# భారత షూటర్ ను ఊరిస్తున్న అరుదైన రికార్డు..

పారిస్ ఒలింపిక్స్ లో భారత్ కు తొలి పతకం అందించిన యువషూటర్ మను బాకర్ మరో పతకంతో పాటు అరుదైన రికార్డుకు గురిపెట్టింది. ఫ్రెంచ్ రాజధాని పారిస్ నగరం వేదికగా ప్రారంభమైన 2024 ఒలింపిక్స్ క్రీడల తొలిరోజునే భారత్ కు పతకం అందించిన మహిళా షూటర్ మను బాకర్ టీమ్ విభాగంలో సైతం మరో పతకం అందించాలన్న పట్టుదలతో ఉంది.

### 12 ఏళ్ల తర్వాత షూటింగ్ లో మరో పతకం...

ఒలింపిక్స్ షూటింగ్ లో చివరిసారిగా 2012 గేమ్స్ లో పతకం నెగ్గిన భారత్ మరో పతకం కోసం 2024 పారిస్ ఒలింపిక్స్ వరకూ వేచిచూడాల్సి వచ్చింది. 10 మీటర్ల ఏర్ పిస్టల్ షూటింగ్ లో వివిధ దేశాలకు చెందిన ప్రపంచ మేటి తొమ్మిది మంది షూటర్లతో పోటీకి దిగిన 22 సంవత్సరాల మను బాకర్ మూడోస్థానంలో నిలవడం ద్వారా కాంస్య పతకం సాధించింది. హర్యానాలోని జజ్జర్ కు చెందిన మను బాకర్ గత ఒలింపిక్స్ లో..పిస్టల్ మొరాయించడంతో పతకం సాధించలేకపోయింది. అయితే..ప్రస్తుత పారిస్ ఒలింపిక్స్ లో మాత్రం 221.7 పాయింట్లతో కంచు మోత మోగించింది. కొరియన్ షూటర్ల జోడీ జిన్ ఏ వో 243.2 పాయింట్లతో స్వర్ణ, కిమ్ ఏజీ 241.3 పాయింట్లతో మొదటి రెండుస్థానాలలో నిలిచారు.

### భారత తొలి మహిళా షూటర్ గా రికార్డు...

12 దశాబ్దాల ఒలింపిక్స్ చరిత్రలో షూటింగ్ క్రీడలో పతకం సాధించిన భారత తొలి మహిళగా మను చరిత్ర సృష్టించింది. 2024 ఒలింపిక్స్ లో భారత్ కు తొలి పతకం అందించిన అథ్లెట్ గౌరవాన్ని సైతం మను దక్కించుకోగలిగింది. మిక్సిడ్ టీమ్ విభాగంలో సరబ్ జోత్ సింగ్ తో జంటగా పతకం వేటకు దిగుతోంది. ఆగస్టు 2న ప్రారంభం కానున్న 25 మీటర్ల వ్యక్తిగత, టీమ్ విభాగాలలో సైతం మను పోటీకి దిగనుంది. మిగిలిన మూడు విభాగాలలో ఒక్క పతకం సాధించినా...ఒకే ఒలింపిక్స్ లో



రెండుపతకాలు సాధించిన భారత తొలి అథ్లెట్ గా మను సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టగలుగుతుంది. 25 మీటర్ల విభాగంలో మను ఏదో ఒకపతకం సాధించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

### తొలిసారిగా మహిళల ఏర్ రైఫిల్ ఫైనల్లో రమిత..

మహిళల 10 మీటర్ల ఏర్ రైఫిల్ ఫైనల్స్ తొలిసారిగా చేరిన భారత యువషూటర్ రమిత జిందాల్ మెడల్ రౌండ్లో మాత్రం విఫలమయ్యింది. క్వాలిఫైయింగ్ రౌండ్లలో 5వ ర్యాంక్ సాధించడం ద్వారా రమిత ఫైనల్స్ చేరుకోగలిగింది. రమిత మొత్తం 631.5 పాయింట్లు సాధించింది. ఫైనల్లో రమిత అదేస్థాయి ప్రతిభ కనబరచలేకపోయింది.

### మూడో పతకం కోసం సింధువేట..

తన కెరియర్ లో చివరిసారిగా ఒలింపిక్స్ లో పాల్గొంటున్న తెలుగుతేజం పీవీ సింధు మూడో పతకం కోసం వేట ప్రారంభించనుంది. 2016 రియో ఒలింపిక్స్ లో రజత, 2020 టోక్యో ఒలింపిక్స్ లో కాంస్య పతకాలు సాధించిన సింధు ప్రస్తుత పారిస్ ఒలింపిక్స్ మహిళల సింగిల్స్ లో మాత్రమే పోటీకి దిగుతోంది. పురుషుల సింగిల్స్ లో లక్ష్యసేన్ వరుసగా రెండో విజయానికి తహతహలాడుతున్నాడు. తొలిరౌండ్లో గ్వాటెమాలా ఆటగాడిని చిత్తు చేసిన లక్ష్య రెండో రౌండ్లో బెల్జియం ఆటగాడితో తలపడనున్నాడు. పురుషుల హాకీ గ్రూప్ - బీ రెండోరౌండ్ పోరులో అర్జెంటీనాతో భారత్ అమీతుమీ తేల్చుకోనుంది.

### అగ్రస్థానంలో జపాన్..22వ స్థానంలో భారత్..

పారిస్ ఒలింపిక్స్ మొదటి రెండురోజుల పోటీలు ముగిసే నాటికి అత్యధిక పతకాలతో జపాన్, కొరియా, ఆస్ట్రేలియా, ఫ్రాన్స్, అమెరికా మొదటి ఐదుస్థానాలలో కొనసాగుతున్నాయి. జపాన్ 4 స్వర్ణ, 2 రజత 1 కాంస్యాలతో సహా మొత్తం 7 పతకాలు సాధించింది. కొరియా 4 స్వర్ణ, 2 రజత, 1 కాంస్యతో రెండు, ఆస్ట్రేలియా 4 స్వర్ణ, 2 రజత పతకాలతో మూడు స్థానాలలో నిలిచాయి. అమెరికా 3 స్వర్ణాలతో సహా 12 పతకాలు, ఆతిథ్య ఫ్రాన్స్ 3 స్వర్ణ, 3 రజత, 2 కాంస్యాలతో నాలుగు, ఐదుస్థానాలలో నిలిచాయి. భారత్ ఒకే ఒక్క కాంస్య పతకంతో పతకాల పట్టిక 22వ స్థానంలో ఉంది.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15,NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.).
Cell:9398156948,REG.RNI:APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com